
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

గురువారం 17 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



అబ్బురపడేలా పోలీస్ హెడ్‌క్వార్టర్స్

● ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు

మెయిన్‌లో..

నరసరావుపేటలో క్రీడల శిక్షణ కేంద్రం

- నేడు అకాడమీని ప్రారంభించనున్న డాక్టర్ కోడెల, కొల్లు రవీంద్ర
- తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో శిక్షణ
- 40 మంది క్రీడాకారులకు ప్రవేశం



15


చిన్నారి చిరునవ్వులు... జనం కేరింతలు

- బోరు బావి నుంచి సురక్షితంగా బయటపడిన బాలుడు
- తెల్లవారు జామున 2.40కు ఆపరేషన్ సక్సెస్
- 11 గంటల తరువాత చిరునవ్వులతో అమ్మఒడికి చిన్నారి
- అధికారులు, పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఉమ్మడి కృషి సఫలం
- ఎన్డీఆర్ఎఫ్ సహా అన్ని శాఖలను అప్రమత్తం చేసిన రూరల్ ఎస్పీ
- మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే జీవీ, కలెక్టర్ ప్రత్యేక చొరవ
- ఎప్పటికప్పుడు వివరాలు సేకరించిన సీఎం చంద్రబాబు



3

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

• గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

• పట్టేయండంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.



• తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

• ఎటైనా ధూంధామ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.

ఆధునిక ఆయుధాలతో ఆక్టోబస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

క్షణక్షణం.. ఉత్కంఠ

విజయవంతంగా రెస్క్యూ ఆపరేషన్

ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మెడికల్ సిబ్బంది పనితీరుపై ప్రశంసలు

వినుకొండ, ఆగస్టు 16: ఒక వైపు జోరువాన మరో వైపు ముమ్మరంగా పనులు అధికారులు, రాజకీయ నాయకుల చర్చలు.. క్షణంక్షణం ఉత్కంఠభరితం. వీరందరి లక్ష్యమొక్కటే. బోరుబావిలో పడిన రెండేళ్ల చిన్నారి చందూని సజీవంగా బయటకు తీసుకురావడం. సుమారు 12 గంటల పాటు అధికారుల ఉరుకులు, పరుగులతో, రాజకీయ నాయకుల పరామర్శలతో ఉమ్మడివరం గ్రామం నిద్రలేని రాత్రిని గడిపింది. అధికారులు, పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల రెస్క్యూ ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. బోరుబావిలో పడ్డ బాలుడిని సురక్షితంగా చిన్నపాటి గాయం కూడా లేకుండా అధికారులు బయటకు తీసుకురావడంతో గ్రామస్థులు, అధికారులు, సిబ్బందిలో హర్షాతిరేకం వ్యక్తమైంది. చిన్నారి వెలికితీతలో ఎప్పటికప్పుడు ఏమి జరిగింది అనే విషయంపై.. మినిట్ టూ మినిట్..

● సాయంత్రం 4గంటల సమయం పొలంలో ఆడుకుంటున్న చిన్నారి బోరుబావిలో పడిపోవడాన్ని గమనించిన తల్లి అనూష గ్రామస్థుల ద్వారా అధికారులకు చేరవేసింది.

● సాయంత్రం 4.15 గంటలకు సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు హుటాహుటిన ఉమ్మడివరం గ్రామానికి చేరుకున్నారు.

● 4.30 గంటలకు సమయంలో ఎస్ఐ శ్రీనివాసరావు మెడికల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ బోరుబావిని పరిశీలించి బాలుడు 15 అడుగల లోతులో ఉన్నట్లు గుర్తించారు. హుటాహుటిన బాలుడికి ఆక్సిజన్ అందేందుకు పైపును బోరుబావిలోకి పంపించారు.

● 4.45 గంటలకు ఎస్ఐ ప్రొక్లెయినర్ తెప్పించి ఆలస్యం చేయకుండా బోరుబావికి సమాంతరంగా గుంతను తవ్వడం ప్రారంభించారు.

● సాయంత్రం 5 గంటలకు ఫైర్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని బయటకు తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించారు.

● సాయంత్రం 5.30 గంటలకు బాలుడిని కదలికలను గమనించి ఎప్పటికప్పుడు బాలుడితో సంభాషిస్తూ బోరుబావికి సమాంతరంగా గుంతను తవ్వించే మరొక మూడు ప్రొక్లెయినర్లను ఎస్ఐ తెప్పించి పనులను వేగవంతం చేయించారు.

● సాయంత్రం 6గంటలకు ఆర్డీవో గంధం రవీంద్ర, డీఎస్పీ నాగేశ్వరరావు, తహసీల్దార్ శివ నాగిరెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

● సాయంత్రం 6.15 గంటలకు రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ రాయపాటి తనయుడు రాయపాటి రంగారావు సంఘటనాస్థలానికి చేరుకుని అధికారులను సమన్వయం చేస్తూ బాలుడిని ఏవిధంగా బయటకు తీసుకురావాలనే అంశంపై చర్చించారు.

● 6.30 గంటలకు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

● 7 గంటలకు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది రోబోటిక్ మిషనరీ సాయంతో బాలుడిని బయటకు తీసుకొచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే అవి సత్ఫలితాలు ఇవ్వలేదు. దీంతో బాలుడి స్థితిగతులను గమనించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ప్రత్యేక కెమేరాను బోరుబావిలోకి పంపించారు.

● 7.30 గంటలకు సీఎం చంద్రబాబునాయుడు సంఘటనాస్థలంలో ఉన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

● 8 గంటల కల్లా బోరుబావికి సమాంతరంగా 20 అడుగుల గుంతను తవ్వించారు. దీంతో మరొక 10 నిమిషాల్లో బాలుడు బయటకు వస్తాడని అందరూ భావించారు. అయితే బోరుబావికి సమాంతరంగా తీసిన గుంతల నుంచి బోరుబావికి డ్రిల్లింగ్ చేసేందుకు ప్రయత్నించగా సున్నపురాయి అడ్డుపడింది. అప్పటి నుంచి దాదాపు 2 గంటల సేపు ప్రత్యేక డ్రిల్లింగ్ మిషన్ల ద్వారా సున్నపురాయిని తొలగించేందుకు సమయం పట్టింది.

● 10 గంటల సమయంలో కలెక్టర్, రూరల్ సెల్ ఫోన్‌లో పాటలను పెట్టి బోరుబావిలోకి పంపారు.

● 10.30 గంటలకు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అధికారులతో, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించారు.

● 11 గంటల సమయంలో జోరుగా వర్షం కురవడంతో పనులకు అంతరాయం ఏర్పడింది.

● 12 గంటల సమయంలో వర్షం తగ్గుముఖం పట్టి ప్రత్యేక డ్రిల్లింగ్ మిషన్ ద్వారా 20 అడుగుల గుంతలో నుంచి బోరుబావికి హోల్ వేసే ప్రక్రియను చేపట్టారు.

● 12.10 గంటలకు ఒక్కసారిగా సంఘటనా స్థలమంతా నిశ్శబ్దం ఆవహించింది. బోరుబావికి డ్రిల్లింగ్ వేసే సమయంలో అలజడి ధాటికి బాలుడిపై చిన్నపాటి రాయి పడినట్లు కెమేరాలో కనిపించడం అప్పటి నుంచి బోరుబావిలో నుంచి ఎటువంటి కదలికలు లేకపోవడంతో సిబ్బంది మోహాల్లో ఒక రకమైనటువంటి బాధ టెన్షన్ ఆవహించింది.

● 12.30 గంటలకు వర్షం తగ్గుముఖం పట్టింది.

● 12.45 గంటలకు బోరుబావిలో నుంచి శబ్దాలు వినిపించకపోవడంతో మంత్రి, ఎమ్మెల్యే జీవీ, కలెక్టర్, రూరల్ చర్చించి త్వరితగతిన బాలుడిని వెలికితీయాలని ప్రయత్నించాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి సూచించారు.

● 1 గంటకు ఎన్‌టీఆర్‌ఎఫ్ సిబ్బంది ప్రత్యేక డ్రిల్ మిషన్లతో బోరుబావిలోకి 20 అడుగుల గుంతలో నుంచి రంధ్రం వేశారు. అయితే బాలుడు 13 అడుగుల లోతులో ఉండటంతో అధికారులు సమాంతరంగా ఉన్న గుంతలో నుంచి బోరుబావికి 18 అడుగుల లోతులో రంధ్రం వేశారు.

● 1.30 గంటలకు ఒక వైపు నుంచి బాలుడి నుంచి ఎటువంటి కదలికలు లేవు. అధికారులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఏం చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి. ఒక్కసారిగా స్థానికుల్లో, అధికారుల్లో టెన్షన్.

● 2 గంటలకు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది తమ ప్లాన్ ప్రకారం ఏదైతే బోరుబావిలోకి రంధ్రం వేశారో అక్కడ నుంచి ఒక ఐదు అడుగుల దూరంలో బాలుడు ఉన్నాడు. దీంతో పైకి డ్రిల్ చేసుకుంటూ వెళ్తే బాలుడు మరొక 100 అడుగుల లోతులోకి వెళ్లే ప్రమాదం ఉంది. దీన్ని పసిగట్టిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, రూరల్ ఎస్పీ 20 అడుగుల గుంతలో బాలుడు కిందికి జారినా బోరుబావిలోకి వెళ్లకుండా ఉండేందుకు పెద్దపెద్ద చెక్కలతో బోరుబావి గుంతను కప్పివేశారు. హుటాహుటిన పైకి డ్రిల్ చేసుకుంటూ వెళ్లారు.

● 2.30 గంటలకు బోరుబావికి సమాంతరంగా 20 అడుగుల గుంత, 20 అడుగుల గుంతలో నుంచి బోరుబావిలోకి సమాంతరంగా మరొక హోల్, అక్కడ నుంచి పైకి మరొక 5 అడుగుల పాటు మట్టిని తొలగించడం పూర్తయింది. అందరిలోనూ ఒకటే టెన్షన్. బాలుడిని బయటకు తీసుకురావడం పక్కా అని తేలిపోయింది. అది సజీవంగానా, నిర్జీవంగానా అనే అంశంపై అనుమానం వ్యక్తమైంది.

● 2.39 గంటలకు రూరల్ ఎస్పీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు బోరుబావిలో ఉన్న బాలుడిని బయటకు తీసేందుకు ఉపక్రమించారు. వెంటనే పైకి ఒక అడుగును కదిలించగానే ఉక్క ఉదుటన బాలుడు కిందపడ్డాడు. దీంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది బాలుడిని వడిసి పట్టుకున్నారు.

● 2.40 గంటలకు చిరునవ్వులు చిందిస్తూ బాలుడు బయటపడటంతో ఒక్కసారిగా అధికారులు, మంత్రి, ఎమ్మెల్యేలు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్థులందరూ బాలుడు సజీవంగా బయట పడటంతో ఒక్కసారిగా ఈలలు, కేకలతో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

● 2.50 గంటలకు బాలుడిని బయటకు తీసుకొచ్చిన సిబ్బంది 108లో ప్రాథమిక చికిత్సను అందించి ఫ్లూయిడ్స్‌ను అందించారు. అనంతరం బాలుడిని గుంటూరుకు తరలించారు.

మినీ లోకం



అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్ తీసి దూకేశాడు!

చిన్నారి చిరునవ్వులు... జనం కేరింతలు

- బోరు బావి నుంచి సురక్షితంగా బయటపడిన బాలుడు
- తెల్లవారు జామున 2.40కు ఆపరేషన్ సక్సెస్
- 11 గంటల తరువాత చిరునవ్వులతో అమ్మఒడికి చిన్నారి
- అధికారులు, పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఉమ్మడి కృషి సఫలం
- ముప్పావుగంటకే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు
- ఎన్డీఆర్‌ఎఫ్ సహా అన్ని శాఖలను అప్రమత్తం చేసిన రూరల్ ఎస్పీ
- తక్షణం స్పందించిన అంబులెన్స్, వైద్య బృందాలు
- మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే జీవీ, కలెక్టర్ శశిధర్ ప్రత్యేక చొరవ
- ఎప్పటికప్పుడు వివరాలు సేకరించిన సీఎం చంద్రబాబు

గుంటూరు/ వినుకొండ: ఆద్యంతం ఉత్కంఠ... ఎవరి ముఖం చూసినా ఒకటే ఆందోళన... ఎలాగైనా ఆ చిన్నారి ప్రాణాలతో బయట పడితే చాలనే భావోద్వేగం... తల్లి దండ్రుల రోదనలు... అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఎవరి ప్రయత్నాల్లో వారు... వెరసి 11 గంటలు జరిగిన రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. చిన్నారి చంద్రశేఖర్ మృత్యుంజయుడయ్యాడు. బోరు బావి నుంచి చిరు నవ్వుతో బయటపడిన అతడిని చూసి అధి కారులు, వివిధ శాఖ సిబ్బంది అప్పటివరకు పడిన శ్రమను మర్చి పోయారు. హర్షధ్వానాలు చేశారు.

వినుకొండ మండలం ఉమ్మడివరంలో మంగళవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో బోరు బావిలో పడిన అనమల మూడి చంద్రశేఖర్ (2) అనే బాలుడిని ప్రభుత్వ యంత్రాంగం యావత్తు శ్రమించి బుధవారం తెల్లవారు జామున 2.40 గంటలకు సురక్షితంగా తల్లిఒడికి చేర్చగలిగింది. బోరు బావిలో చిన్నారి పడి ప్రాణాలతో బయటపడిన తొలి కేసు కావడంతో జిల్లా ప్రజానీకం సంతోషానికి అవధులు లేవు. ఈ మొత్తం ఆపరేషన్ విజయవంతం వెనుక అనేక మంది కృషి, వ్యూహం, పట్టుదల, సహకారం ఉన్నాయి.

ఆడుకుంటూ... బోరుబావిలోకి...

వినుకొండకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉమ్మడివరం గ్రామానికి చెందిన అనమలమూడి మల్లికార్జునరావు, అనూష దంపతులకు తొలుత పుట్టిన చిన్నారి నెలల వ్యవధిలోనే మృతి చెందాడు. ఆ తరువాత జన్మించిన చంద్రశేఖర్‌కు ప్రస్తుతం రెండు సంవత్సరాలు. వీరిది వ్యవసాయ కుటుంబం. ఊరికి అత్యంత సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో మల్లికార్జునరావు గతంలో బోరు వేయగా నీరు పడకపోవడంతో మరో చోట బోరు వేశాడు. ముందుగా వేసిన బోరును పూడ్చలేదు. ఆ పొలంలో పశువుల మేత పెంచుతున్నారు. మంగళవారం పశువుల మేత కోసం తల్లి అనూష చిన్నారి చంద్రశేఖర్‌తో పొలం వెళ్ళింది. చిన్నారిని గట్టున కూర్చోబెట్టి పశువుల మేత కోస్తుండగా అతడు ఆడుకుంటూ వెళ్ళి సుమారు 3.30 గంటల సమయంలో బోరు బావిలోకి జారాడు. ఆ సమయంలో చంద్రశేఖర్ ఏడుపు విని తల్లి వెంటనే బోరుబావి వద్దకు వెళ్ళి చూడగా చిన్నారి లోనికి పడిపోయాడు. వెంటనే భర్తకు సమాచారం అందించింది. ఆయన గ్రామస్థులను తీసుకుని ఘటనా స్థలానికి వెళ్ళాడు. ఈలోపు వినుకొండ పోలీసులకు, 108కు సమాచారం ఇచ్చారు. ఆ వెంటనే వినుకొండ ఎస్‌ఐ శ్రీనివాసరావు రూరల్ ఎస్పీకి సమాచారమిచ్చి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు.

ముప్పావుగంటలో సహాయక చర్యలు..

చిన్నారి 3.30 గంటలకు బోరుబావిలో పడగా 4.15 గంటలకు వినుకొండ పోలీసులు, మరో వైపు 108 సిబ్బంది అంబులెన్స్‌లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బోరుబావిలోకి ఆక్సిజన్ పంపడం ప్రారంభించారు. మరోవైపు బోరు బావికి సమాంతరంగా గ్రామస్థులు ప్రొకెయిన్‌తో గొయ్యి తవ్వడం ప్రారంభించారు. 5.30 గంటలకు డీఎస్పీ నాగేశ్వరరావు ఘటనా స్థలానికి వచ్చారు. ఈలోపు రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఇతర ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేస్తూనే ఘటనా స్థలానికి బయల్దేరారు. 6.30 గంటలకు రూరల్ ఎస్పీ ఘటనా స్థలానికి వచ్చారు. గుంటూరులో తన కుమారుడు పెళ్ళి ఏర్పాట్లలో ఉన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు 6.40కు ఘటనా స్థలానికి వచ్చారు. 6.45కు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆతరువాత కొద్ది సేపటికి జిల్లా కలెక్టర్ అక్కడకు వచ్చారు. ఆ తరువాత మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కూడా అక్కడికి చేరుకున్నారు.

నీ నగుమోము... మా కనులారా...



బోరుబావిలో నుంచి సురక్షితంగా బయటకు వచ్చిన బాలుడిని హత్తుకున్న ఎమ్మెల్యే జీవీ, మంత్రి ప్రత్తిపాటి, రాయపాటి రంగారావు

ఫలించని రోబో హ్యాండ్స్ ప్రయత్నాలు

బోరుబావిలో పడిన బాలుడు 13 అడుగుల్లోనే ఉన్నాడని గుర్తించిన అధికారులు రోబో హ్యాండ్స్ ద్వారా బయటకు తీసుకురావాలని ప్రయత్నించారు. ఈ ప్రయత్నం ఫలిస్తే కొద్ది సమయంలోనే బాలుడు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే అది రాతి నేల కావడంతో రోబో హ్యాండ్స్ సులువుగా చొచ్చుకెళ్ళే అవకాశం ఉండదని, ఈ క్రమంలో ఏ చిన్న పొరపాటు జరిగినా బాలుడి ప్రాణానికే ముప్పు ఉంటుందని భావించి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

20 అడుగుల గొయ్యి తవ్వి...

బోరుబావికి సమాంతరంగా 20 అడుగుల గొయ్యి తవ్వారు. అక్కడ నుంచి కిందకు ఉన్న గుంతను చెక్కలతో పూడ్చివేశారు. పై నుంచి బాలుడు సరిగా ఎంత లోతులో ఉన్నాడనేది ప్రతి అరగంటకు ఒకసారి కొలత వేస్తూ అందుకు అణుగుణంగా తవ్విన గుంత లోతును కొలుస్తూ బాలుడు ఎక్కడుంటాడో అంచనా వేశారు. బాలుడు 13 అడుగుల్లో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో 15 అడుగుల వద్ద సమాంతరంగా తవ్విన గొయ్యి నుంచి బోరుబావికి కన్నం వేశారు. అక్కడినుంచి పైకి డ్రిల్లింగ్ వేశారు. దీంతో బాలుడు కింద ఉన్న చెక్క మీదకు జారడంతో వెంటనే ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఒడిసిపట్టుకున్నాయి.

రాత్రి 10.30 గంటలు.. సన్నగిల్లిన ఆశలు.

రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో రాత్రి 10.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న పరిణామాలతో బాలుడు సజీవంగా వస్తాడనే ఆశలు సన్నగిల్లాయి. ఒక వైపు వర్షం పడుతుండడం, మరో వైపు రాతి నేల కావడంతో సహాయక చర్యలు ఆలస్యం కావడం వంటివి ఒక ఎత్తైతే... అదే సమయంలో బోరుబావిలోకి ఓ చిన్న రాయి పడడం, కెమెరాకు బాలుడు కనిపించకపోవడం... బాలుడిలో చలనం లేకపోవడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఆ సమయంలో బాలుడు నిద్రలోకి జారుకోవడం, మరో వైపు జారిపడిన రాయి కెమెరాకు అడ్డుగా ఉండడంతో ఈ పరిస్థితి తలెత్తిందని తెలిసింది.

క్షణక్షణం వివరాలు సేకరించిన సీఎం

తిరుపతి, హైదరాబాద్‌లలో అధికారిక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్న సీఎం చంద్రబాబు రెస్క్యూ ఆపరేషన్ గురించి ఎప్పటికప్పుడు ఆరా తీశారు. మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే ఆంజనేయులు, కలెక్టర్ శశిధర్‌లతో మాట్లాడుతూ ఆపరేషన్ వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విజయవంతమయ్యేలా కృషి చేసి బాలుడి ప్రాణాలు కాపాడాలని సీఎం అధికార యంత్రాంగాన్ని పదే పదే ఆదేశించారు.

రూరల్ ఎస్పీ సమయస్ఫూర్తి

ఈ మొత్తం ఆపరేషన్‌లో ప్రతి అధికారికీ, ఉద్యోగికీ ప్రశంసలు వచ్చాయి. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి మన్ననలు అందుకున్నారు. రూరల్ ఎస్పీ సమయస్ఫూర్తితో వ్యవహరించి సెల్‌ఫోన్‌లో పాటలు పెట్టి దానిని బాలుడి వద్దకు పంపారు. పొక్లెయిన్‌తో హడావిడిగా తవ్వితే కింద ఉన్న పెద్ద బండ రాళ్ళు కదిలి బోరుబావిలో ఉన్న చిన్నారికి అపాయం సంభవించే ప్రమాదం ఉందని భావించి జాగ్రత్తగా సమాంతర గొయ్యిని తవ్వేలా ఆదేశించారు. డ్రిల్లింగ్ మిషన్లతో రాళ్ళు తొలగిస్తూ గొయ్యి తవ్వించారు.

బాలుడి ఆరోగ్యం భేష్

● జీజీహెచ్ డాక్టర్ల హెల్త్ బులెటిన్

గుంటూరు (మెడికల్): బోరుబావి నుంచి సురక్షితంగా బయటపడి గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి చంద్రశేఖర్ ఆరోగ్యంపై జీజీహెచ్ అధికారులు బుధవారం రాత్రి హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. చిన్నారి సుమారు 12 గంటల పాటు ఎటువంటి పానీయం తీసుకోకపోవడంతో కొంత డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. చికిత్స అనంతరం కోలుకుని సాధారణ స్థితికి చేరుకున్నాడు. ఎడమ కంటి కింద కొంత వాపు, ఎడమ కాలు కొంత వాపు, చిన్నపాటి దోకుడు గాయాలు ఉన్నాయి. ఎక్స్‌రే, రక్తపరీక్షలన్నీ సాధారణంగానే ఉన్నాయి. చిన్న పిల్లల విభాగంలో రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ యశోధర, సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు ఈ హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

ఆ ఆనందం మాటల్లో చెప్పలేం

- రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల సహకారంతో సాగిన ఈ రెస్క్యూ ఆపరేషన్ తెల్లవారు జామున 2.40 గంటల సమయంలో విజయవంతంగా ముగిసి బాలుడు ప్రాణాలతో బయటపడడం అనేది మాటల్లో చెప్పలేనిదని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు అన్నారు. సాధారణంగా ప్రాణాలు కాపాడే అవకాశం వైద్యులకే ఉంటుందనీ, అటువంటిది అన్ని శాఖల అధికారులకు ఈ అవకాశం లభించడం హర్షణీయమనీ అన్నారు. తనకు మొదటి సారిగా ఇటువంటి సంఘటన ఎదురైందని చెప్పారు. చిరునవ్వులతో చిన్నారి తన తల్లిఒడిని చేరడం ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.

డబుల్ జోష్ జీవీ..

వినుకొండ: ఒక వైపు తన ఒక్కగానొక్క కుమారుడి వివాహం. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతో ఇళ్లంతా కళకళ. ఎమ్మెల్యే జీవీ కూడా పెళ్లి పిలుపులతో ఎంతో బిజీ. పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని గుంటూరులో జరుగుతున్న పెళ్లికి వెళ్లాలని ప్రణాళిక. ఇంతలోనే ఒక పిడుగులాంటి వార్త. ఉమ్మడివరంలో రెండేళ్ల చిన్నారి బోరుబావిలో పడ్డాడని సమాచారం ఆయన చెవిలో పడింది. దీంతో ఆయన మనస్సు చలించింది. హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. బోరుబావి వద్దే తెల్లవారుజాము 3.30 గంటల వరకు ఉన్నారు. అధికారుల సమష్టి కృషితో బాలుడు చిరునవ్వుతో బోరుబావిలో నుంచి సజీవంగా బయటకు రావడంతో ఎమ్మెల్యే ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. ఆ చిన్నారిని ఎత్తుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించి ఆయన అక్కడనుంచి వెళ్లిపోయారు. సంఘటనను చూసేందుకు వచ్చిన ప్రజలందరూ ఎమ్మెల్యేపై ప్రశంసల జల్లు కురిపించారు.

శభాష్... ఎన్‌డీఆర్‌ఎఫ్!

● అభినందనలతో ముంచెత్తిన సీఎం

మంగళగిరి టౌన్/ఏఎన్‌యూ: బోరు బావిలో పడిన రెండేళ్ల చిన్నారిని బయటికి తీయడానికి మంగళగిరి ఎన్‌డీఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ఘటనలో తాము పడిన శ్రమను ఎన్‌డీఆర్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ మధుసూదనరెడ్డి విలేకర్లకు వివరించారు. బాలుడిని ప్రాణాలతో రక్షించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. రాష్ట్రంలో ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనే సత్తా ఉందని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది నిరూపించారని కొనియాడారు.

పర్యాటక కేంద్రంగా దైద బిలం

శాసనసభ్యుడు యరపతినేని

గురజాల: మండలంలోని దైద బిలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక శ్రీపాత పాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ గతేడాది ఇదే నెల 21న ముఖ్యమంత్రి చంద్రబాబు పుష్కరాల సందర్భంగా దైద బిలాన్ని సందర్శించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మరో వారంలో టూరిజం శాఖాధికారుల ద్వారా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. బిలం వద్ద 150 ఎకరాల అటవీ ప్రాంతాన్ని డీనోటిఫై చేయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. గురజాల పట్టణ సుందరీకరణ పనులు 20 రోజులుగా చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రూ. 21 కోట్లు మంజూరు చేశారని, మరో రూ. 11 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి ముందుగా ఆలయానికి వచ్చిన యరపతినేని ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ నలబోతుల రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు నవులూరి పుల్లయ్య, కమిటీ సభ్యులు, ఆలయ పూజారి సుబ్రహ్మణ్యశాస్త్రి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే యరపతినేని, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యరపతినేనిని దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

పాలక మండలికి ఎమ్మెల్యే అభినందన

శ్రీపాత పాటేశ్వరి అమ్మవారి దేవస్థాన నూతన కమిటీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నలబోతుల రామాంజనేయులు, నవులూరి పుల్లయ్య, కమిటీ సభ్యులు తవిటి రమేష్‌బాబు, దేవండ్ల వెంకటనారాయణ, మాదిరాజు శ్రీనివాసరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, అమ్మిరెడ్డి కోటిరెడ్డి, పొన్నూరి అన్నపూర్ణమ్మలను ఎమ్మెల్యే యరపతినేని శాలువాలు కప్పి అభినందించారు. ఎంపీపీ పులుకూరి మంజుల కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పోటు నాగేశ్వరరావు, పిడుగురాళ్ల మార్కెట్‌యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య, వైస్ చైర్మన్ కృష్ణ, డీసీ చైర్మన్ నర్రా పుల్లయ్య, దేవస్థాన కార్యనిర్వహణాధికారి అనిత, తహసీల్దారు వెంకటేశ్వర్లును కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాస్తి ప్రకాష్, మద్దినేని లక్ష్మీనారాయణ, పరమేశ్వరరావు, ఐనాల నాగయ్య, సీఐ ధర్మేంద్రబాబు, ఎంపీడీవో మేరి కమలమ్మ, పోతు వెంకటేశ్వర్లు, రావి రాధాకృష్ణమూర్తి, ఆకుల పిచ్చయ్యగుప్త, పంతంగి నాగేశ్వరరావు, చావా రామారావు, యాగంటి రామారావు, సుందరిగిరి నజీమూన్, వంకాయలపాటి వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బీడుపై
పెద్దల కన్ను
బినామీల పేరుతో దురాక్రమణ..?

(దుర్గి)

బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున ఉన్న ఎద్దులబీడు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతుంది. మాచర్ల పట్టణానికి చెందిన కొందరు బినామీలను రంగంలోకి దించి విలువైన ప్రభుత్వ భూమిని కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్వే నంబరు 453/17లో 131.57 ఎకరాలు ఉన్నాయి. నాలుగు రోజుల నుంచి విడతలు విడతలుగా మహిళలతో సహా సుమారు 50 మంది వరకు ఎద్దులబీడులో పాగా వేశారు. టేపుతో కొలతలు కొలిచి తలా రెండెకరాల వరకు హద్దులు కూడా వేసుకుంటున్నారు. వారం క్రితం కంభంపాడుకు చెందిన వ్యక్తి ఎద్దుల బీడులో కొంత భూమిని ఆక్రమించి ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తుండగా స్థానిక రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇది జరిగి వారం గడవక ముందే పెద్ద సంఖ్యలో స్థానికేతరులు ఇక్కడకు వచ్చి ప్రభుత్వ భూమిలో హద్దులు వేసుకుంటున్నారు. యేడాది క్రితం కూడా ఈ భూమి దురాక్రమణ జరగగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు.



ఈ భూమి మాది కాదు..

ఎద్దుల బీడు తమదంటే తమది కాదని మూడు ప్రభుత్వ శాఖల అధికారులు చెబుతూ ఆక్రమణలను అడ్డుకునే ప్రయత్నాన్ని వదిలేశారు.





ఆక్రమణలకు వేసుకున్న హద్దు గుర్తులు

రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్ శాఖలు ఎవరికి వారు ఈ భూమి తమ శాఖకు సంబంధించింది కాదని చేతులెత్తేస్తుండడంతో ఎద్దుల బీడుకు దిక్కూమొక్కూ లేకుండా పోయింది. దీనినే కబ్జాదారులు అలుసుగా తీసుకొని తరచూ దురాక్రమణకు పాల్పడటం నిత్యకృత్యంగా మారింది. ఇంతకీ ఈ భూమి ఏ శాఖ పరిధిలో ఉందో తేల్చాల్సిన ఆవశ్యకతను జిల్లా ఉన్నతాధికారులు గుర్తించాల్సిన అవసరముంది.

శ్రీకృష్ణుని మందిరానికి భూమిపూజ


శ్రీకృష్ణుని మందిర ప్రదేశంలో నిర్వహిస్తున్న గోపూజ

విజయపురిసౌత్: స్థానిక కృష్ణవేణి పుష్కరఘాట్ సమీపంలో బుధవారం శ్రీకృష్ణుని మందిరానికి అఖిల భారత యాదవ మహాసభ, శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. మార్కొండేయ స్వామీజీ, రామ్మోహనానంద స్వామిజీ, దేవదత్తగిరి స్వామీజీ, ప్రజ్ఞానంద స్వామీజీ ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారం పూజాధికాలు జరిపారు. ముందుగా గోపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసీల్దారు వెంకటేశ్వరరారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల నాగేశ్వరరావు యాదవ్, యాదవ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు ముళ్ల శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి భత్యం పెంపుపై యూటీఎఫ్ వినతి

మాచర్ల మున్సిపాలిటీకి 8కి.మీ. పరిధిలోని 19 గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు 14.5 శాతం ఇంటి భత్యం పెంచాలని కోరుతూ బుధవారం యూటీఎఫ్ నేతలు ఉప ఖజానా కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జి పద్మావతికి వినతిపత్రం అందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో షేక్ గాలీబు సాహెబ్, పట్టాభి రామారావు, నాసర్ రెడ్డి, ఏడుకొండలు, జేవీకేఎస్ ప్రసాద్, కెవి నాగార్జునరాజు తదితరులు ఉన్నారు.

(మాచర్లటౌన్)


వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేయాలి

వైసీపీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరాజ్యోత్ హనుమంతునాయక్

మాచర్ల: ఎస్సీ, ఎస్టీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వైసీపీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరాజ్యోత్ హనుమంతునాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు చదువుకోరు, శుభ్రంగా ఉండరు, అభివృద్ధికి వారే ఆటంకం వంటి వ్యాఖ్యలు మంత్రి చేయడం దురదృష్టకరమన్నారు. పదేళ్ల వరకు రిజర్వేషన్ ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొంటే 70యేళ్లుగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నా ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో మార్పు లేదనడంపై మండిపడ్డారు. దేశంలో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమలు జరగడం లేదని, దీనిపై మంత్రి ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వైసీపీ కందుకూరి రత్నరాజు, బూదాల మరియమ్మ, కంభంపాటి మోషే, ఇంజమూరి జాన్, అంధుగుల అన్నారావు, కర్రకొండ ఫ్రాన్సిస్, ఆదిరాల నాగమణి, ఆలేటి రత్నకుమారి, ఇంజమూరి మోషే, కంభంపాటి మరియమ్మ, మందా సామేలు, సంతోష్‌రావు, చంద్రయ్య తదితరులున్నారు.


మాట్లాడుతున్న హనుమంతునాయక్

ప్రభుత్వోన్నత పాఠశాలకు కంప్యూటర్ల అందజేత

విజయపురిసౌత్: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థిని కే పార్వతి చౌదరి బుధవారం ఆరు కంప్యూటర్లు, ఆరు టేబుల్స్, గదికి రంగులు, వైరింగ్ తదితర సుమారు రూ. 3 లక్షల విలువైన సామాగ్రిని అందజేశారు. ఆమె తండ్రి చావా రామచంద్రరావు జ్ఞాపకార్థం విశ్రాంత తెలుగు పండిట్ విఠల్ ప్రసాద్ ఆధ్వర్యంలో వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత పార్వతి చౌదరి మాట్లాడుతూ పాఠశాలకు మరో ఆరు కంప్యూటర్లను త్వరలోనే అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పందిరి వెంకటేశ్వర్లు దాత పార్వతిచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేర్‌రెడ్డి గోపిరెడ్డి, విజయపురిసౌత్ టౌన్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఎరుపల్లి వెంకటేశ్వర్లు, తోటకూర పరమేశ్వరరావు, ఆడెపు కోటయ్య, గొంతిన నాయుడు, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, అజయ్‌కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణం ప్రారంభం

మాచర్లటౌన్: పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా సమీపంలో కపలవాయి అనిల్‌కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ మెన్స్ వేర్ వస్త్ర దుకాణాన్ని బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కంభంపాటి అనిల్‌కుమార్, వేముల దుర్గ, నేరేటి వీరాస్వామి యాదవ్, రంగా సత్యం, చంటి, నందా తదితరులు పాల్గొన్నారు.


వస్త్ర దుకాణాన్ని ప్రారంభిస్తున్న చలామరెడ్డి

కాలిన గాయాలతో వివాహిత మృతి

దాచేపల్లి: కాలినగాయాలతో చికిత్స పొందుతు వివాహిత మృతి చెందిన సంఘటన బుధవారం తంగెడ గ్రామంలో జరిగింది. పోతుల అరుణకుమారి(32) ఇంటి వద్ద చెత్త తగలబెడుతుండగా, చీరెకు నిప్పంటుకుని గాయాలపాలైంది.గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు భర్త ఆంజనేయులు తెలిపాడు.

పాఠశాలలకు కేజీల చొప్పున బియ్యం పంపండి

పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి చిట్టిబాబు ఆదేశం ● గోదాములో తనిఖీ

మాచర్ల: పాఠశాలలకు కేజీల చొప్పున బియ్యం పంపాలని, బస్తాలలో పంపడానికి వీల్లేదని పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి చిట్టిబాబు ఆదేశించారు. పట్టణ శివారులోని ప్రభుత్వ పౌర సరఫరాల గోదాంను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఇటీవల తహసీల్దారుకు మండలంలోని ఉపాధ్యాయులు పాఠశాలకు బస్తాకు మూడు కేజీల బియ్యం తగ్గి వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చిట్టిబాబు ఎంఈవో వేముల నాగయ్యతో ఫోన్‌లో మాట్లాడారు. బస్తాల ప్రకారం బియ్యం పంపిణీ చేస్తున్నారని, ప్రతి బస్తాకు మూడు కేజీల దాకా బియ్యం వస్తున్నాయని ఎంఈవో ఆయనకు వివరించారు. దీంతో చిట్టిబాబు గోదాం డీటీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు విలేకరులతో మాట్లాడుతూ త్వరలో ఈపాస్ విధానం రానుందని, ఇక్కడి నుంచే వేలిముద్రలు వేసి బియ్యం తీసుకెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. నాలుగు టన్నులు ఉన్న కాటాను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా అధికారిణి మంజు భార్గవి ఉన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

సమయపాలన పాటించకుంటే చర్యలు

సీడీపీవో వెంకట రమణ



మాచర్ల: అంగన్‌వాడీలు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందుతుందో లేదో నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ప్రభుత్వం అందజేస్తున్న సరుకులు పక్కదారి పట్టిస్తే సహించేది లేదు. తప్పనిసరిగా మెనూ పాటించాల్సిందే. కేంద్రాల్లో ఏవైనా సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలి.

గ్రామసభల షెడ్యూల్

మాచర్ల రూరల్: మండల పరిధిలో నిర్వహించే రైతు సేవలో రెవెన్యూ గ్రామసభల షెడ్యూల్ ఇలా ఉంది. ఈనెల 17న ముత్యాలంపాడు, 18న రాయవరం, 19న అమ్మాని జమ్మలమడక, 22న కొత్తపల్లి, 23న కొప్పునూరు, 24న నాగులవరం, 26న పశువేముల, 29న తాళ్లపల్లి, 30న మాచర్లలో గ్రామసభలు జరుగుతాయి.

పాఠశాలకు ప్రహరీ కరువు

మాచర్ల రూరల్: పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల ఎంపీయూపీ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం జరగలేదు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. సెలవు దినాల్లో పశువులు పాఠశాలలోకి చేరుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా సీసీ రోడ్డు



మాచర్ల రూరల్: పట్టణంలోని 13వ వార్డులో సీసీ రోడ్డు అధ్వానంగా తయారైంది. రహదారి ఒక్క పక్క పూర్తిగా పగిలిపోయింది. దీనికితోడు అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లోనైతే ఈ దారిన ప్రయాణించాలంటే వాహనదారులు హడలిపోతున్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా

దివ్యాంగుల దీక్షకు ఎమ్మెల్యే పీఆర్కే మద్దతు

మాచర్ల రూరల్: సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దివ్యాంగులకు హామీనిచ్చారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం స్వశక్తి వికలాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం గతంలో శ్రీశైలం రోడ్డు సమీపంలో లేఅవుట్లు వేయగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పట్టాల పంపిణీ నిలిచిపోయిందని దివ్యాంగులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రస్తుత అధికారులు ప్రధానమంత్రి ఆవాస్ కింద దరఖాస్తు చేసుకోమంటున్నారని, ఆ పథకం కింద గృహాలు నిర్మించుకునే స్తోమత లేదని వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే టీడీపీ నేతలు బ్యంగా రమణ, షేక్ మదార్‌సాహెబ్, బీజేపీ నేత సామ్రాట్, బీఎస్పీ రాష్ట్ర నేత జెట్టిపాలెం వెంకటేష్, సీపీఐ నేత బత్తిన వెంకటేశ్వర్లు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. దీక్షలో పాల్గొన్న వారిలో సంఘ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, షేక్ మహ్మద్ రఫీ, హసీనాబేగం, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, చిన్న రాములు, వెంకటేశ్వర్లు, ప్రభుదాసు, నాగరాణి, సాంబయ్య తదితరులు ఉన్నారు.



దివ్యాంగుల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే పీఆర్కే

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

తహసీల్దారు వెంకటేశ్వరరావు

పట్లవీడు (వెల్దుర్తి): మండలంలో జరుగుతున్న రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు ముప్పా వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం మండలంలోని పట్లవీడులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి అర్జీలను స్వీకరించారు. తహసీల్దారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చుక్కల భూములు, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే గ్రామసభల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈనెల 17న ఉప్పలపాడు, 18న వెల్దుర్తి, 19, 22న శిరిగిరిపాడు, 23, 24న గొట్టిపాళ్ల, 26, 28న కండ్లకుంట, కేపీగూడెం, 29న గుండ్లపాడు, 30న మండాది, 31న రచ్చమలపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామసభలో వీఆర్వో ముత్తయ్య, వీఆర్‌ఏలున్నారు.

అడిగొప్పలలో..

అడిగొప్పల (దుర్గి): మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో బుధవారం రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. అడంగల్‌లో చేర్పులు, మార్పులు, భూమి కొలతలు, వెబ్‌ల్యాండ్ నమోదు తదితర సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి 14 అర్జీలు అందాయి. రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని తలపెట్టిందని తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు తులసీరాం, సర్వేయర్ ఖాసింఖాన్, ఆర్ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చందూను గాల్లోకి ఎత్తేశాను

- జీవితంలో మరిచిపోలేని సంఘటన ఇది
- టీం వర్కుతో ఏదైనా సాధించొచ్చని నిరూపించాం
- రెస్క్యూలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు
- బాలుడిని సజీవంగా చూడగానే ఆనందానికి అవధుల్లేవు
- ఆంధ్రజ్యోతితో కలెక్టర్ శశిధర్



రెస్క్యూ ఆపరేషన్‌లో కలెక్టర్ కోన శశిధర్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: 'బోరుబావి నుంచి చిన్నారి చంద్రశేఖర్‌ని సజీవంగా బయటకు తీయడం నా జీవితంలో మరిచిపోలేని సంఘటన... ఆ బాలుడిని చూడగానే నా ఆనందానికి అవధులు లేవు... చందూని గాలిలోకి ఎత్తేశాను. రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకభూమిక పోషించిన రూరల్ ఎస్పీ అప్పలనాయుడిని గట్టిగా హత్తుకొని ఆనందం పంచుకొన్నాను...' అని జిల్లా కలెక్టర్, బోరుబావి రెస్క్యూ ఆపరేషన్ సంధానకర్త కోన శశిధర్ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన రెస్క్యూ ఆపరేషన్ అనుభవాన్ని ఆంధ్రజ్యోతితో పంచుకొన్నారు. అది ఆయన మాటల్లోనే.

మంగళవారం సాయంత్రం స్వాతంత్ర్య దినోత్సవాలు ముగిసిన తర్వాత బంగ్లాకు వెళ్లి విశ్రాంతి తీసుకొంటున్న సమయంలో సాయంత్రం 5.30 గంటలకు ఫోన్‌కాల్ వచ్చింది. ఆ వెంటనే వినుకొండ తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడాను. తక్షణమే పని ప్రదేశానికి వెళ్లాలని ఆదేశించాం. ఫోన్‌లోనే డీఎంహెచ్‌వోతో మాట్లాడి అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆక్సిజన్ నిల్వ ఎంత ఉందనేది తెలుసుకొని సమీపంలో అందుబాటులో ఉన్న ఆక్సిజన్ సిలిండర్లన్నింటినీ బోరుబావి వద్దకు తరలించాలని ఆదేశించాను. ఒక వైద్యుడిని అక్కడికి పంపించమని చెప్పాను. ఆ వెంటనే రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో మాట్లాడి డిప్యూటీ కమాండెంట్ స్థాయి అధికారి నేతృత్వంలో బృందం పంపించాలని కోరాను. నరసరావుపేట ఆర్డీవో రవీందర్ చిలకలూరిపేటలో ఉంటే అక్కడి నుంచి బోరుబావి వద్దకు వెళ్లమన్నాను. వర్షం పడితే ఇబ్బంది లేకుండా టార్పాలిన్ పట్టాలను తీసుకొని వెళ్లమని ఆదేశించాను. అప్పటికే సాయంత్రం అవుతుండటంతో అక్కడ పగలు వలే వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈకి స్పష్టం చేశాను. ఆర్ అండ్ బీ ఎస్ఈ రాఘవేంద్రరావు, మైన్స్ ఏడీ జగన్నాథరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ, జాయింట్ కలెక్టర్-2 ఎం వెంకటేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడి 10 నిమిషాల్లో బయలుదేరమని ఆదేశాలు జారీ చేశాను. నేను కూడా వెంటనే సంఘటన స్థలానికి బయలుదేరి వెళ్లాను. అక్కడికి వెళ్లేసరికి నా ఆదేశాల ప్రకారం తవ్వకాలు ప్రారంభించారు. బోరుబావికి దూరంలో తవ్వమని చెప్పాను. బోరుబావిలోకి టార్చ్‌లైటు వేసి బాలుడి కదలికలను గుర్తించాం. సీసీ టీవీ కెమెరాని పంపించి నిర్ధారించుకొన్నాం. బాలుడికి ధైర్యం తీసుకొచ్చేందుకు రూరల్ ఎస్పీ ఒక సెల్‌ఫోన్‌లో మ్యూజిక్ ఆన్ చేసి కిందకు పంపించారు. నిరంతరాయంగా శ్వాస అందించే పనిని కొనసాగిస్తూ రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాం. రూరల్ ఎస్పీ తాను కిందకు వెళ్లి పర్యవేక్షిస్తాననడంతో సరే అన్నాను. నేను పైనుంచి పర్యవేక్షించాను. తెలంగాణలో ఇటీవల జరిగిన ఉదంతంలో చిన్నారిని కాపాడలేకపోయారు. ఈ నేపథ్యంలో ద్విముఖ వ్యూహాన్ని అవలంబించాలని నిర్ణయించుకొని ఎన్డీఆర్ఎఫ్ వాళ్లు రోబోటిక్ టెక్నాలజీని వినియోగించారు. మేము సమాంతర గొయ్యిని తవ్వి కింది నుంచి బాలుడిని తీసే పనిని చేపట్టాం. చాలా జాగ్రత్తగా ఆపరేషన్ కొనసాగించాం. ఈలోగా సీఎం చంద్రబాబు, మంత్రులు ఫోన్లు చేసి ఎలాంటి సపోర్టు కావాలన్నా ఇస్తామని ధైర్యం ఇచ్చారు. ఈలోగా వర్షం పడగానే పట్టాలు కప్పేశాం. సమాంతర గోతిలోకి నీరు చేరకుండా అప్పటికప్పుడు చుట్టూ బండ్ నిర్మించాం. బాలుడు బోరుబావిలోకి కిందకు జారినప్పుడు ఒక పెంకు కూడా వెళ్లడం వలన ఎన్ఆర్డీఆర్ఎఫ్ వాళ్లు పైనుంచి తీయడం వీలుకాలేదు. దాంతో వాళ్లు కూడా కిందకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గట్టిగా డ్రిల్లింగ్ చేస్తే మట్టిపెళ్లలు పడి లోపల బాలుడికి ప్రమాదం ఉంటుందని జాగ్రత్తగా మెల్లమెల్లగా టన్నెల్ తవ్వి కింది నుంచి బయటకు తీశాం. స్పాట్‌లో నేను, రూరల్ ఎస్పీ, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, తనయుడు వివాహం ఉన్నా అక్కడే ఉన్న వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఉండటం వలన రెస్క్యూ ఆపరేషన్ నిర్విఘ్నంగా కొనసాగింది. ఆదిలాబాద్, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి చాలామంది నాకు ఫోన్లు చేసి మాట్లాడారు. వారి సలహాలు, సూచనలు కూడా తీసుకొన్నాం. చివరికి అధికారులు, సిబ్బంది, గ్రామస్థుల సహకారంతో చంద్రశేఖర్‌ని సజీవంగా తీయగలిగాం. నేను ఎక్కడికి వెళ్లినా ఈ సంఘటన మరిచిపోను. చందూ నిండు నూరేళ్లు జీవించి పైకి రావాలని కోరుకొంటున్నాను. అతడి పేరుని చిరంజీవిగా మార్చాలన్నాను.

నేడు సీఎం వద్దకు చంద్రశేఖర్ కుటుంబసభ్యులు

చంద్రశేఖర్‌తో పాటు కుటుంబసభ్యులను తీసుకొని గురువారం సీఎం ఆఫీసుకు రావాల్సిందిగా సమాచారం అందింది. నేను, రూరల్ ఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, ఇతర ముఖ్యులం కలిసి సీఎం ఆఫీసుకు వెళ్లి ఆపరేషన్ జరిగిన తీరుని ముఖ్యమంత్రికి వివరిస్తాం.

ఆ ఎక్స్‌కవేటర్ తెప్పించడమే అదృష్టం...

- బోరుబావి ఉదంతంపై వేగంగా స్పందించిన మైనింగ్ అధికారులు
- రెస్క్యూ ఆపరేషన్ విజయవంతంపై అధికారుల ఆనందోత్సాహాలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వినుకొండ మండలం ఉమ్మడివరంలో రెండేళ్ల చిన్నారి చంద్రశేఖర్ బోరుబావిలో పడిపోయాడన్న ఉదంతం తెలియగానే గనులు, భూగర్భ దాచేపల్లి కార్యాలయం వేగంగా స్పందించింది. ఆ కార్యాలయం ఏడీ బండ్ల జగన్నాథరావు కేవలం 10 నిమిషాల వ్యవధిలో 300 బక్కెట్ ఎక్స్‌కవేటర్‌ని సమీపంలోని క్వారీ నుంచి తెప్పించి ఆపరేషన్ ప్రారంభించారు. దానికి తోడు జాక్ హ్యామర్, బూమర్, ట్యాంప్యాక్ యంత్ర పరికరాలను తెప్పించి శరవేగంగా సమాంతర గొయ్యిని తవ్వించారు. గుళ్లపల్లి, నకరికల్లు, వినుకొండ, సంతమాగులూరులలో క్వారీల నుంచి కార్మికులను రప్పించి రెస్క్యూ ఆపరేషన్‌ని ముమ్మరం చేశారు. ఆపరేషన్ విజయవంతమై బాలుడు సజీవంగా బోరుబావి నుంచి బయటకు రావడంతో మైనింగ్‌తో పాటు ఆపరేషన్‌లో పాల్గొన్న రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పోలీసు, పంచాయతీరాజ్, ఎన్డీఆర్ఎఫ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

సహజంగా 300 బకెట్ ఎక్స్‌కవేటర్‌లు పెద్ద క్వారీల్లో పని చేసే కాంట్రాక్టర్ల వద్ద మాత్రమే అందుబాటు ఉంటాయి. ఈ యంత్రానికి డిగ్గింగ్ సామర్థ్యం అధికంగా ఉంటుంది. 25 అడుగుల లోతుకు బకెట్ అవలీలగా వెళ్లి అక్కడ డిగ్గింగ్ చేసి మట్టిని పైకి తీసుకొచ్చి వదేయగల సత్తా దీని ప్రత్యేకత. అదృష్టవశాత్తు ఉమ్మడివరం గ్రామానికి సమీపంలో ఉన్న క్వారీలోనే ఈ యంత్రం మంగళవారం ఉండటంతో దానిని మైనింగ్ ఏడీ వెనువెంటనే తెప్పించి ఉన్నతాధికారులు ప్రమాదస్థలికి వచ్చేసరికే సమాంతర గుంతను తవ్వించారు. మరోవైపు ఆర్ అండ్ బీ ఎస్ఈ కేవీ రాఘవేంద్రరావు 200 ఎక్స్‌కవేటర్ కోసం ప్రయత్నించగా రెండు గంటల సమయం పట్టింది. యంత్రం దొరికినా దానిని ట్రాలీలో ఎక్కించుకొని ప్రమాదస్థలానికి చేరుకొనేసరికి ఆలస్యమౌతుందని, అలాంటిది 300 ఎక్స్‌కవేటర్ అక్కడ దొరకడం బాలుడి అదృష్టంగా అధికారులు పేర్కొంటొన్నారు.

సమాంతరంగా తవ్విన గుంత నుంచి టన్నెల్ తవ్వడం విషయంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ కీలకమైన సలహా ఇచ్చారు. ఏటవాలుగా సమాంతర గొయ్యి తవ్వడం వలన బోరుబావి వద్దకు ఎక్కువ దూరం టన్నెల్ వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ సందర్భంలో ఎస్ఈ రాఘవేంద్రరావు కొలతలను నిర్దేశించి బోరుబావికి మీటర్ దూరం వరకు తవ్వితేనే సులువవుతుందని సలహా ఇచ్చారు. దాంతో మళ్లీ ఎక్స్‌కవేటర్‌ని ఉపయోగించి డిగ్గింగ్ చేశారు. ఆ తర్వాత బూమర్, జాక్‌హ్యామర్‌ను ఉపయోగించి డ్రిల్లింగ్ చేసి బోరుబావి వద్దకు వెళ్లి బాలుడిని క్షేమంగా బయటకు తీయగలిగారు. బాలుడు క్షేమంగా బయటకు రావడం తమకు ఎంతో ఆత్మసంతృప్తిని కలిగిస్తోందని అధికారులు తెలిపారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో: ఒకరి మృతి

- ఎనిమిది మందికి గాయాలు



ఆటోలో షేక్ హుస్సేన్ మృతదేహం

గురజాల: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి పొలువాయి గేటు దగ్గర జరిగింది. మండలంలోని మిట్టగుడిపాడుకు చెందిన షేక్ హుస్సేన్(62) మాచర్ల నుంచి ఓ కార్యక్రమానికి ట్రక్కు ఆటోలో వెళ్లి తిరిగి వస్తున్నాడు. పొలువాయి గేటు దగ్గర ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఆటో ఢీకొంది. ఆటోలో ఇరుక్కుపోయి షేక్ హుస్సేన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలోని మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో గురజాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

కరెంటు తీగపడి గేదె, 4 గొర్రెల మృత్యువాత

బెల్లంకొండ: విద్యుదాఘాతంతో నాలుగు గొర్రెలు, ఒక గేదె మృతిచెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. పాపాయపాలెం గ్రామానికి చెందిన పిండి ఆంజనేయులుకు చెందిన ఒక గేదె, నాలుగు గొర్రెలు చనిపోయాయి. యజమాని ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... సాయంత్రం 4 గంటలకు గొర్రెలు, పశువులను ఇంటికి తోలుకొస్తున్న సమయంలో దారిలో మేత మేస్తుండగా విద్యుత్ వైరు తెగి వాటిపై పడింది. దీంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి. వాటి విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని ఆంజనేయులు పేర్కొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆటో: 11 మందికి గాయాలు

తెనాలి క్రైం: ఆగి ఉన్న లారీని ట్రక్కు ఆటో ఢీకొని 11 మంది గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటన బుధవారం తెల్లవారు జామున పెదరావూరులో చోటు చేసుకుంది. తాలూకా పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా దొనకొండ దళితవాడ నుంచి 19 మంది కూలీలు తెనాలికి ఆటోలో ప్రయాణమయ్యారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆటో డ్రైవర్ తెల్లవారు జామున మూడు గంటల సమయంలో నిద్రమత్తులో పెదరావూరు వద్ద రోడ్డు వెంబడి ఆగి ఉన్న సిమెంట్ లోడు లారీని ఢీకొట్టాడు. దీంతో ఆటోలోని సాగర్‌బాబు అనే యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. అతడిని జీజీహెచ్‌కు తరలించారు. గాయపడిన మరో 10 మంది తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి, బాలిక మృతి

అమరావతి: అమరావతి - గుంటూరు రోడ్డులోని నరుకుళ్లపాడు వాగు సమీపంలో చిన్న వాగు చప్టా కింద అనుమానాస్పద స్థితిలో ఓ యువతి, మరో బాలిక మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన తుడుం కృష్ణ చిన్న కుమార్తె మనక లక్ష్మి(22), బత్తుల సరోజిని కుమార్తె ఫణి(15) మృతదేహాలు చప్టాకింద నీటిలో తేలుతూ ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ మురళీకృష్ణ సిబ్బందితో అక్కడికి వెళ్లి మృతదేహాలను బయటకు తీయించారు. మృతులను ఎస్సీ, బీసీ కాలనీకి చెందిన వారుగా గుర్తించి వారి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. లక్ష్మి తండ్రి కృష్ణ, ఫణి తల్లి సరోజిని సంఘటనా స్థలానికి చేరుకుని కుమార్తెల మృతదేహాలను చూసి బోరున విలపించారు. సమాచారం తెలుసుకున్న తుళ్లూరు ఏఎస్పీ విక్రాంత్ పాటిల్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు మార్చురీకి తరలించారు. ఇద్దరి తలలపై తీవ్రగాయాలు ఉండటంతో ఎవరైనా హత్యచేసి నీటిలో పడవేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మంగళవారం సాయంత్రమే ఇద్దరినీ నీటిలో పడవేసి ఉంటారని మృతదేహాల తీరును బట్టి పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మనక లక్ష్మికి వివాహమైంది.



బత్తుల ఫణి, మనక లక్ష్మి మృతదేహాలు

మా కుమార్తెను చంపేశారు...

తన కుమార్తెను అమరావతికి చెందిన వారే చంపి పడవేసి ఉంటారనీ, వారిని కఠినంగా శిక్షించాలని లక్ష్మి తండ్రి తుడుం కృష్ణ పోలీసులను వేడుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం లక్ష్మి, ఫణి స్కూటీపై తిరుగుతూ కనిపించారని తెలిపాడు. రాత్రికి ఇంటికి రాలేదని ఫోన్ చేస్తే స్విచ్‌ఆఫ్ చేసినట్టు వచ్చిందని పేర్కొన్నాడు.

ఎంత చెప్పినా వినలేదు..

తన కుమార్తె ఫణిని ఇంటినుండి ఎటూ వెళ్లవద్దని ఎంత వారించినా వినలేదనీ, సోమవారం మధ్యాహ్నం లక్ష్మితో కలసి వెళ్లిందని తల్లి సరోజిని తెలిపింది. మంగళవారం సాయంత్రం మూడు గంటల సమయంలో లక్ష్మితో కలసి బండిపై వెళ్తుంటే ఎంత పిలిచినా పలకకుండా వెళ్లిందని తెలియజేసింది. తన భర్త ఇంటినుండి 20 సంవత్సరాలక్రితం వెళ్లిపోయాడని తనకు కుమార్తె, కుమారుడు ఉన్నారని ఇద్దరిని కష్టపడి పనిచేసి పెంచానని పేర్కొంది. తలపై తీవ్రగాయం ఉందనీ, కొట్టి చంపి ఉంటారనీ అనుమానం వ్యక్తం చేసింది.



పూజలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు





కార్యాలయాన్ని పరిశీలిస్తూ..



పోలీస్ హెడ్‌క్వార్టర్స్ c/o మంగళగిరి

మంగళగిరి: మంగళగిరి ప్రసిద్ధి పరంపరలో మరో ప్రత్యేకత వచ్చిచేరింది. ఇకనుంచి మంగళగిరి కేంద్రంగా పోలీస్ బాస్ కార్యాలయం పనిచేయనుంది. రాజధాని అమరావతి నగరానికి స్పష్టమైన రూపురేఖలు వచ్చేంతవరకు మంగళగిరే పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌గా రాజిల్లనుంది. ఇక్కడి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ప్రాంగణంలో రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటైన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాష్ట్ర విభజన ప్రకటనతోనే మంగళగిరి ఆరో బెటాలియన్ రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌గా ఆవిర్భవించగలదని భావించారు. అందుకు తగినట్టుగనే మూడేళ్ల ఆలస్యంగా ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు స్థానం కల్పించింది. ఈనాటి ఈ పరిణామానికి 1971లోనే పునాది పడినట్టుగా భావించాలి. అప్పట్లో రిజర్వుడ్ అటవీ ప్రాంతంగా వున్న ఈ కొండ తీరప్రాంతంలో సుమారు 147 ఎకరాల విస్తీర్ణంలో డీ ఫారెస్టు చేసి అందులో ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ముందుచూపును కనబరుస్తూ ఇంత పెద్ద విస్తీర్ణంలో పోలీసు బెటాలియన్‌ను ఏర్పాటు చేయబట్టే నేడు ఇక్కడ పోలీసుహెడ్ క్వార్టర్స్‌తో పాటు టెక్ టవర్, పోలీసు ఆయుధాగారం వంటి ప్రధాన విభాగాల ఏర్పాటుకు వీలు కుదిరింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏపీ పోలీస్ యంత్రాంగం మొత్తం ఇక్కడే కొలువుదీరింది. దేశంలో ఏ రాష్ట్రంలో, ఎక్కడాలేని విధంగా ప్రధాన పోలీసు విభాగాలన్నీ ఒకేచోట కొలువుదీరి వుండడం బహుశా ఇక్కడే కావొచ్చునేమో!

రాష్ట్ర విభజనానంతరం విజయవాడలోని ఓ భవనంలో డీజీపీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకుని సర్దుకుపోతున్న తరుణంలో, డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన నండూరి సాంబశివరావు మాత్రం ఏపీకి ప్రత్యేకంగా పోలీసు హెడ్‌క్వార్టర్స్ వుండి తీరాలని పట్టుబట్టారు. డీజీపీ నండూరి పట్టుదలకు కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. రాష్ట్రవిభజనతో ఏపీ పోలీసు విభాగానికి కొన్ని నిధులు రావడం... అందరికీ అనుకూలమైన ప్రాంతంగా మంగళగిరి పోలీసు బెటాలియన్‌లోని సువిశాలమైన ఖాళీస్థలం అందుబాటులో కనిపించడంతో ఆయన ఆలోచనలు వెంటనే కార్యరూపంలోకి వచ్చేశాయి.

కేవలం పది మాసాల వ్యవధిలో ఇంచుమించు రూ.40 కోట్ల ఖర్చుతో ప్రకృతి సోయగాల నడుమ కార్పొరేట్ కార్యాలయాన్ని తలదన్నే రీతిలో ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ఆవిర్భవించింది. జీ+4 భవన సముదాయంగా రూపుదిద్దుకున్న ఈ అధునాతన సాంకేతిక భవనంలో గ్రౌండ్‌ఫ్లోర్, ఒకటవ అంతస్తును సీఐడీకి, రెండో అంతస్తును పీ అండ్ ఎల్‌కు, మూడో అంతస్తును పోలీసు నియామక విభాగానికి, నాలుగో అంతస్తును శాంతిభద్రతల ఏడీజీ కార్యాలయానికి, అయిదవ అంతస్తును డీజీపీ కార్యాలయం నిమిత్తం కేటాయించారు.

పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవన సముదాయాన్ని రికార్డు సమయంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం వెనుక డీజీపీ నండూరి సాంబశివరావు పట్టుదల ప్రధానంగా వుంది. ఇంచుమించు ప్రతి రోజూ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆయన ఒత్తిడి మేరకు ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు కూడా రోజులో ఎక్కువ సమయాన్ని ఇక్కడే కేటాయించి నిర్మాణ పనులను అతివేగంగా జరిపించారు. నిర్మాణ పనుల్లో ఎంతయితే వేగాన్ని చూపించారో దాని నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్ల విషయంలో రాజీపడకుండా అంతేస్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. నిజానికి భవన ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భవనాన్ని తిలకించి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ప్రకృతి ఒడిలో పొదిగిన అద్దాల మహల్‌గా కనిపిస్తున్న ఈ భవనంలో అడుగడునా వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించి సీఎం ఫిదా అయిపోయారు. అమరావతిలో నిర్మించబోయే ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి ఈ భవనం ఆదర్శంగా వుండాలని సీఎం ఈ సందర్భంగా చెప్పడం విశేషం!. మొత్తంగా మంగళగిరి ప్రసిద్ధి పరంపర వరుసలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కూడా వచ్చి చేరింది. మంగళగిరి ఓ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం...పెద్ద చేనేత కేంద్రం...అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వబోతున్న క్రీడానగరం...ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రికి స్థానమిచ్చిన పట్టణం.... మరికొద్ది రోజుల్లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసుకోనున్న ప్రసిద్ధ పట్టణంగా ప్రపంచ మ్యాపులో ప్రత్యేకతను చాటుకోనుంది.





సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు, పాల్గొన్న పోలీసులు

కార్యాలయాన్ని పరిశీలిస్తూ..





కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



అధికారులకు జ్ఞాపికను అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

విజ్ఞాన ఖని

● యర్రబాలెంలో హెల్త్‌సిటీకి భూమిపూజ
● విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో సీఎం ప్రారంభోత్సవం



భూమిపూజ చేస్తున్న డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా తదితరులు

మంగళగిరి రూరల్: రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం కానున్న కింగ్స్ కాలేజీ, హాస్పటల్, ఇండోయూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీకి నవులూరు రెవెన్యూ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఆ సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్‌రాజన్ గుప్తా, పలువురు ప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు విజయవాడలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు చేతులమీదుగా రిమోట్ కంట్రోల్ ద్వారా ఆవిష్కరించనున్న శిలాఫలక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. భూమిపూజ స్థలం వద్ద ఏర్పాటు చేసిన సభకు సీఆర్‌డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు అధ్యక్షోపన్యాసం చేశారు. రాజధాని అమరావతి విజ్ఞానఖనిలా మారనుందని చెప్పారు. ఈ ప్రాంతానికి పలు విద్యాసంస్థలు తరలిరావడంతో మేధోసంపత్తి అభివృద్ధితోపాటు, ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయన్నారు. కింగ్స్ కాలేజి హాస్పటల్ వారికి మొదటి దశలో 50ఎకరాలు ఇచ్చామని, రూ. 5 కోట్లు విలువైన భవన నిర్మాణాలను పూర్తిచేయాల్సి వుందని తెలిపారు. 2018నాటికి మొదటి దశ పనులు పూర్తి చేస్తారని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి: జయసత్య

మంగళగిరి జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలూ కష్టపడుతున్నారని, నూతన రాజధానిని సర్వాంగ సుందరంగా ప్రపంచస్థాయికి తగ్గట్టుగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థానిక నాయకుడు వెలిమిచెర్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పలు సంస్థలు రాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు జ్యోతిప్రజ్వలన చేసి రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించగా యర్రబాలెంలో భూమిపూజ వేదిక వద్ద జడ్పీటీసీ జయసత్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రబాలెం సీఆర్‌డీఏ డీసీ లలిత, టీడీపీ నాయకుడు ఆకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రాకపోవడంతో వెలవెల

యర్రబాలెంలో ఏర్పాటు చేసిన భూమిపూజ కార్యక్రమానికి ఈప్రాంత ప్రజాప్రతినిధులు, రైతులు రాక పోవడంతో కార్యక్రమం వెలవెలబోయిందని ఆ ప్రాంతవాసులు, గ్రామస్థులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వర్షం కురవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు బురదమయమైంది. దీంతో వాహనాలను ట్రంక్ రోడ్డుపై పార్కు చేసుకొని 1.5కి.మీ బురదరోడ్డుపైనే నడుచుకుంటూ కొందరు వేదిక వద్దకు చేరుకున్నారు. ప్రోటోకాల్ పాటించలేదని, ప్రజాప్రతినిధుల పేర్లు ఎక్కడా కానవరావడం లేదని సీఆర్‌డీఏ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా, ఇది ప్రైవేటు కార్యక్రమమని చెప్పినట్లు జడ్పీటీసీ సభ్యురాలు జయసత్య తెలిపారు.



సభా వేదికపై ప్రసంగిస్తున్న చెన్నకేశ్వరరావు, పక్కన జడ్పీటీసీ జయసత్య

ఇండిగో.. వస్తోంది..!

● మూడు ఏటీఆర్ విమానాల కొనుగోలు
● సెప్టెంబర్ నాటికి ఇండిగో చేతికి ఎయిర్‌క్రాఫ్ట్స్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): దేశీయ దిగ్గజ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో .. నవ్యాంధ్రప్రదేశ్ అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో అడుగిడడటానికి సన్నాహాలు చేసుకుంటోంది. అంతర్గతంగా ఇండిగో విమానయాన సంస్థ సన్నాహక కార్యక్రమాలు చేపడుతోంది. ఇండిగో విమానయాన సంస్థ విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించి వెళ్లిన తర్వాత తన ఆపరేషన్స్‌కు సంబంధించి సమాచారాన్ని తెలుపుతుందని విజయవాడ విమానాశ్రయ అధికారులు భావించారు. ఇండిగో నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాకున్నా ఆ సంస్థ తెరవెనుక సమాయత్తమవుతున్న తీరుచూస్తే భారీ స్థాయిలో ఇక్కడి నుంచి ఆపరేషన్స్ నడపటానికి శ్రీకారం చుడుతున్నట్టు తెలుస్తోంది. విజయవాడ విమానాశ్రయానికి వచ్చి పరిశీలించిన తర్వాత ఇండిగో సంస్థ ప్రత్యేకంగా ఏటీఆర్ విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వటం గమనార్హం! విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటికీ ఈ ఏటీఆర్ విమానాలు నడపాలని ఇండిగో సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. నూతన ఏటీఆర్ విమానాలు సెప్టెంబర్‌లో అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఈ ఏటీఆర్ విమానాలు వచ్చాక షెడ్యూల్స్‌ను ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇండిగో సంస్థ ఇటీవల నగరంలో భారీగా రిక్రూట్‌మెంట్ చేపట్టింది. దేశ వ్యాప్తంగా విమానాలు నడపటానికి పైలట్లు, ఎయిర్‌హోస్టెస్, సాంకేతిక సిబ్బందిని భర్తీ చేసుకుంది. అయితే విజయవాడను దృష్టిలో ఉంచుకుని కూడా నియామకాలు చేపట్టినట్టు సమాచారం. ఇటీవల ఇండిగో సంస్థ జరిపిన రిక్రూట్‌మెంట్‌లో ఓ సంస్థ సిబ్బందిని కూడా తీసుకున్నారు. వీరికి ప్రస్తుతం హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చారు. వీరందరికీ త్వరలో విజయవాడ నుంచి ఆపరేషన్స్ ప్రారంభిస్తామని, అక్కడ ప్రారంభించిన తర్వాత విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతో ఇండిగో రాక ఖాయమని తెలుస్తోంది. ఇండిగో అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ తన రాకకు సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవటంతో అధికారులు మధన పడుతున్నారు. వాస్తవానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకున్న తర్వాతనే సమాచారం ఇవ్వాలని ఆ సంస్థ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇండిగో విమానయాన సంస్థ ప్రతినిధులకు విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ గిరి మధుసూదనరావు పలు దఫాలు ఫోన్లు చేసినా వారు స్పందించటం లేదని తెలిసింది.



జెట్ ఎయిర్‌వేస్ కోసం ఎదురుచూపులు :

జెట్ ఎయిర్‌వేస్ సంస్థ విజయవాడ నుంచి కార్యకలాపాలు ప్రారంభించటానికి మరికొద్ది రోజుల సమయం తప్పటం లేదు. జెట్ ఎయిర్‌వేస్ సంస్థ ఇటీవలే నూతన ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఇంకా ఆ సంస్థకు నూతన ఎయిర్‌క్రాఫ్ట్ సమకూరకపోవటంతో ఆపరేషన్స్ జాప్యమౌతున్నాయి.

ముంబయికి ఎయిర్ ఇండియా :

ఎయిర్ ఇండియా సంస్థ ముంబయికి విమాన సర్వీసును నడపాలని భావిస్తోంది. అయితే దీనికి సంబంధించి డీజీసీఏ నుంచి ఆ సంస్థ అనుమతులు కూడా తీసుకున్నట్టు సమాచారం. ఈ నూతన సర్వీసుకు సంబంధించి ఇంకా ఇక్కడి అధికారులకు సమాచారం అందించలేదు.

రేపటి నుంచి

జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సు

● జింకానా ఆడిటోరియంలో నిర్వహణ

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా(ఏఎస్‌ఐ) ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్ సదస్సు ఈ నెల 18,19,20 తేదీల్లో జింకానా ఆడిటోరియంలో జరుగుతుందని సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, ప్రభుత్వాస్పత్రి సర్జరీ విభాగాధిపతి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ హాజరౌతారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి 800 మంది 1000 మంది వైద్యులు హాజరౌతారన్నారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన పలువురు సర్జన్లు నూతన శస్త్ర చికిత్స పద్ధతులను వివరిస్తారని తెలిపారు. 20న లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. ఎపాసికాన్ -2017 పేరిట నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ 6 సీఎంఈ క్రెడిట్ అవర్స్ కేటాయించినట్లు తెలిపారు. కౌన్సిల్ తరపున పరిశీలకులుగా డాక్టర్ పట్టాభిరామ్ హాజరౌతారని తెలిపారు. సదస్సు సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ ధూళిపాళ్ల మురళీ మాట్లాడుతూ పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్లలో నిర్వహించే శస్త్రచికిత్సలను జింకానా ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. 15 నుంచి 20 రకాల ఆపరేషన్లు ఈ లైవ్ వర్క్‌షాప్‌లో చేస్తామని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రసిద్ధులైన 55 మంది వైద్యనిపుణులు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. 40 సైంటిఫిక్ పేపర్లతో పాటు 85 పోస్టర్ ప్రజెంటేషన్లు ఉంటాయన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జనరల్ సర్జన్ల రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ టీ వాసుకిషోర్, డాక్టర్ అత్తోట సతీష్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ వివేక్, డాక్టర్ నరేష్‌కుమార్, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.



సదస్సు వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, ఇతర వైద్యనిపుణులు

29, 30 తేదీల్లో సీఆర్డీఏ ప్రజా వేదికలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా అందులోని ప్రాధాన్య మౌలిక వసతుల కల్పనకు రుణం అందజేయనున్న ప్రపంచబ్యాంకు నిబంధనల మేరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికలను సీఆర్డీయే వెబ్‌సైట్‌లో ప్రజా పరిశీలనార్థం ఉంచినట్లు సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. అమరావతిలోని 10 ప్రాధాన్య రహదారులు, వరద నియంత్రణ పనులకు చెందిన పర్యావరణ, సామాజిక నిర్వహణ, పునరావాస విధాన నియమాలతో కూడిన ఈ నివేదికలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో 'అమరావతి క్యాపిటల్ సిటీ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్' సెక్షన్ కింద ప్రజలు చూసేందుకు వీలుగా ఉంచినట్లు వివరించారు. పునరావాస కార్యాచరణ ప్రణాళిక, పర్యావరణ మదింపు, పర్యావరణ నిర్వహణ వంటి సబ్ ప్రాజెక్టుల నిబంధనలతో కూడిన నివేదికలను సైతం అదే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రజలతో చర్చించేందుకు ఈ నెల 29న తుళ్లూరు, నీరుకొండల్లో, 30న అనంతవరం, వెంకటపాలెంలలో ప్రజావేదికలను నిర్వహించనున్నట్లు శ్రీధర్ తెలిపారు. పెద్దసంఖ్యలో రైతులు, ఇతర వర్గాల ప్రజలు పాల్గొని తమ సలహాలు, సూచనలను అందించాలని సీఆర్‌డీఏ కమిషనర్ కోరారు.

నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌ల రుణాలపై సమీక్ష

గుంటూరు (విద్య): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లు మంజూరు చేసే రుణాలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.బాలాజీనాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11.30 గంటలకు ఎస్సీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జరిగే సమావేశానికి స్పెషల్ ఆఫీసర్లు, బ్యాంకు కంట్రోలర్స్, కోఆర్డినేటర్స్, ఏడీఎం, జడ్పీ సీఈవో తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఆయా శాఖల మండల కోఆర్డినేటర్లు విధిగా హాజరుకావాలని సూచించారు.

నేడు ఫ్యాప్టో ఆధ్వర్యంలో డీఎంఏ వద్ద ధర్నా

గుంటూరు (విద్య): మున్సిపల్ స్కూల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఇన్నర్‌రింగు రోడ్డులోని డీఎంఏ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నట్లు సంఘం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయుల్ని విభజించే పద్ధతిలో అనుసరిస్తున్న చర్యలపై తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. ఆంగ్లమాధ్యమంతోపాటు తెలుగు కొనసాగించాలని, సర్వీస్ రూల్స్ అమలు తదితర 20 డిమాండ్లపై ఆందోళన చేస్తున్నట్లు సంఘం నాయకులు ఎం.హనుమంతరావు, రామచంద్రయ్య, రావెల బుర్రియ్య, చాంద్‌బాషా పేర్కొన్నారు.


పంచాయతీల్లో సర్వే వేగవంతం చేయాలి

● డీపీవో డాక్టర్ అరుణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో వారం రోజుల నుంచి హౌస్ హోల్డ్ సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని రెండు వారాల్లో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) డాక్టర్ అరుణ ఆదేశించారు. గుంటూరు మండలం లాల్‌పురంలో బుధవారం సర్వేను పరిశీలించారు. సర్వే అధికారులు, ఉద్యోగులకు తగిన సూచనలు ఇచ్చారు. లాల్‌పురంలో 1,182 ఇళ్లు ఉండగా ఇప్పటి వరకు 148 ఇళ్ల వివరాలను సేకరించినట్లు సర్వే సిబ్బంది తెలిపారు. లోపాలను సవరించి సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రాయలు, డీపీఎం రవీంద్ర, ఏడీపీఎం సాంబశివరావు, టెక్నికల్ కోఆర్డినేటర్ అనూష ఇప్పటి వరకు జరిగిన సర్వే తీరును వివరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్ణయించిన గడువు లోపు సర్వేను పూర్తి చేయాలని డీపీవో అరుణ ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు ఎంపీపీ తోట లక్ష్మీ కుమారి, సర్పంచ్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న డీపీవో డాక్టర్ అరుణ తదితరులు



ఉద్యోగావకాశాలు

➻ **గుంటూరులోని బార్ & వైన్స్‌ల** నందు పనిచేయుటకు వెయిటర్‌లు, లిక్కర్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లు, క్లీనర్స్ కావలెను. వసతి + భోజనం సదుపాయం కలదు. సంప్రః 7032784260.
AJG-400278

➻ **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్రః 9492057627, 9705258014.
AJG-400662

➻ **WANTED SPORTSMEN** CYCLISTS FOR PART TIME JOB AT CYCLING CLUB SMART LIFE SHOW ROOM, 13TH LANE, 2ND CROSS ROAD, ARUNDALPET, GUNTUR. 9849250250.
AA-110

➻ **WANTED GYM** TRAINER FOR SMART LIFE GYM SALARY UPTO 15000/-, MAIN ROAD, BRUNDAVAN GARDENS, GUNTUR. Cont :9849250250.
AA-109

➻ **ఆఫీసు నందు పనిచేయుటకు** బాయ్స్, హెల్పర్స్ కావలెను. స్మార్ట్‌లైఫ్ జిమ్ బృందావన్ గార్డెన్స్, గుంటూరు. సంప్రః 9502666637.
AA-108

➻ **ప్రముఖ వస్త్ర దుకాణం** నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అశోక్‌నగర్ 4వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9885513844
AJG-400488

➻ **తెనాలి చెంచుపేట** శ్రీవెంకటేశ్వర HP GAS ఏజెన్సీ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ స్టాఫ్ వెంటనే కావలెను. సెల్ : 9849381114
AJG-400404

➻ **రైతు బిడ్డలకు శుభవార్త !** తమ ఊరిలోనే ఉంటూ W.H.O సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్ బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243
AJG-400654

➻ **ఐడియాగ్నోస్టిక్స్ నందు** పని చేయుటకు రిసెప్షనిస్ట్-2, టైపిస్ట్-1 & ఆయాలు-4 కావలెను. యడవల్లివారివీధి, డాక్టర్స్ ప్లాజా ప్రక్కన, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863-2244510, 9441084859
KC-924

➻ **RK పచ్చళ్ళు నందు** తయారుచేయుటకు మరియు మార్కెటింగ్ చేయుటకు, అనుభవం కలిగిన యువతీ/యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9440271577
AJG-387984

➻ **ప్రఖ్యాత డెంటల్** హాస్పిటల్‌లో పని చేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రః 9963294807, 9966108455
AJG-387612

➻ **HYD, మాదాపూర్ లో ఉన్న** FGEC కంపెనీ నందు డిగ్రీ, బిటెక్, బి.ఫార్మసి పూర్తిచేసిన వారికి లైఫ్‌టైం అవకాశాలు కలవు. సెల్: 9700521522, 7396140281
AJG-400478

➻ **కావూరు మరియు** లింగంగుంట్లలో పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్లు కావలెను. 8 గంటలు డ్యూటీ, సబ్సిడీ భోజనం+వసతి. జీతం : 6000-7000/-. అర్హత : 10th-డిగ్రీ. ఫోన్ : 7396347376
AJG-400657

➻ **పెట్టుబడి లేకుండా** గుంటూరు వాస్తవ్యులకు గొప్ప వ్యాపార అవకాశం. ఫ్రీ డెమో వర్క్‌షాప్. తేది : 16-08-2017, సమయం : మధ్యాహ్నం 2 గంటలకు. ఫోన్ : 8074319994
AJG-400653

➻ **గుంటూరు అతిథి** గృహఫుడ్స్‌లో పిండి వంటలు, కూరగాయలు కటింగ్ మరియు క్లీనింగ్ చేయుటకు మహిళలు కావలెను. జీతం : రూ.6,000/-, ఆటోచార్జి రూ.20/-, 4 శెలవులు, Time : 10.00AM to 8.00PM. Ph : 9848910000, 9618725496
KC-923

➻ **ప్రముఖ Govt. Reg.** గల APEX కంపెనీ నందు బ్రాంచి మేనేజర్‌గా పర్మినెంట్‌గా పనిచేయుటకు 10th- డిగ్రీ P/F అయిన యువకులకు ఉచిత శిక్షణ. శిక్షణాకాలంలో 6500 స్టైఫండ్ + రూంఫ్రీ, తర్వాత మా సంస్థలోనే పర్మినెంట్ చేసి 18000 జీతం, సంప్ర: 9121379515
AJC-397145

➻ **స్పాట్ జాయినింగ్** వెల్‌నెస్ సొల్యూషన్స్ సంస్థ నందు B.Tech, M.B.A, డిగ్రీ వాళ్ళకి మీ అర్హతకి తగిన విధంగా P/T, F/Tఅవకాశాలు సెల్ : 9652246265.
MA-1119

➻ **October లో జరిగే** Army CRPF, CISF, BSF, SSB, Railway Police Selection Job Coaching ఇవ్వబడును. Ground Test Fail అయితే Fee Return. Qual : 10th Pass, Age : 17 1/2 Yrs. Soldier Defence Academy, Kazipet, Wgl. Cell : 9000271451
AJW-5943

టెలికాలర్స్ కావలెను

➻ **ప్రముఖ కాల్‌సెంటర్** నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ (P/T, F/T) కావలెను. మరియు డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రః 9963626541, 9885704584
AJG-400651

రియల్ ఎస్టేట్

➻ **చేబ్రోలు, మంచాల,** వెల్లలూరు, మునిపల్లె పరిసర ప్రాంతాలలో పొలాలు అమ్మదలచిన, కొనదలచినవారు సంప్రః 7382743807, 9010627529
AJG-400487

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➻ **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577
RK-953

PLOTS FOR SALE

➻ **గుంటూరు పొన్నూరు** రోడ్, పాత గుంటూరు, బుడంపాడు బైపాస్ పెట్రోలు బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలిస్తే సం.ప్రః 9866962215.
AJG-387985

➻ **నరసరావుపేటలో కుమ్మరి** బజారు నందు 2 సెంట్ల స్థలం గల రేకుల గూడెం అమ్మకానికి కలదు. సంప్రదించండి. ఫోన్ : 7799633013
AJG-387613

➻ **డూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్** CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సిస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. రాజేశ్వర్ 77949 91455
AJB-1742

➻ **గుంటూరు కార్పోరేషన్** పరిధిలో గోరంట్ల అమరావతి మెయిన్‌రోడ్ దగ్గరగా 800చ॥గ॥ స్థలం అమ్మకం గాని / డెవలప్‌మెంట్ గాని ఇవ్వబడును మరియు 400చ॥గ॥ స్థలం అమ్మబడును. ఫోన్ : 8142355107
AJG-400465

అద్దెకు

➻ **గుంటూరు అమరావతి** మెయిన్‌రోడ్డు జంపని టవర్స్ ప్రక్కన 2 షాపులు (100sft) నందు మరియు 250sft గలవి ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9885937778
RK-947

కమర్షియల్

➻ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9848357471, 9948918952
AJG-400701

➻ **గుంటూరు ఏటుకూరురోడ్డు,** వెంకటేశ్వర వేబ్రిడ్జి ప్రక్కన నవత ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఉత్తర ఫేస్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9885512395, 9885596171
AJG-387957

గోల్డ్ ఫైనాన్స్

➻ **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392172

➻ **బంగారం బ్యాంకులలో** ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. ఫోన్ : 7093920022
AJG-387995

➻ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385949

లోన్స్

➻ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 7087000606
AJH-281

ఎడ్యుకేషన్

➻ **Inter / Degree** One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603
AJN-75

స్పోకెన్ ఇంగ్లీష్

➻ **ఇంగ్లీషు 50 రోజులలో** 50 గళ్ళతో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 BOXES OF SPOKEN ENGLISH. 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 9440539029.
RK-951

సర్వీసెస్

కాళీమాత నృత్య ప్రదర్శన

➻ **వినాయక చవితి** & దసరా ఉత్సవ ఊరేగింపులకు తీన్‌మార్, డప్పులు, బృందం నెమలి డ్యాన్స్, నాగ దేవతలు, భీతళ సెట్టు ప్రోగ్రామ్స్ కొరకు సంప్రః ఎమ్. విశ్వనాథ్‌బాబు & పార్టీ. ఫోన్ : 7780189140, 9849039247
RK-954

మీ సర్టిఫికెట్స్ పోయినవా

➻ **మీరు పోగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616,
AJG-387992

మ్యారేజ్ సర్వీసెస్

➻ **ఫోన్ కొట్టు-సంబంధం** పెట్టు-పెళ్ళి పెట్టు. 24 గం॥లలో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయబడును. లక్ష్మీ మ్యారేజ్ కన్సల్టెంట్స్, ఫోన్ : 9542154249, 7013437922, 9347331649
AJG-360878

ఆరోగ్యం

➻ **దీర్ఘ కాలంగా మీరు** మొలలు, ఫిస్టులా, ఫిసర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారా అయితే ఆపరేషన్ లేకుండా 100% గ్యారంటీ చికిత్స ఇవ్వబడును. డా॥ M. సదన్, H.I.M (I.SM). సెల్: 73964 88009, 91005 17341, పొన్నూరు.
AJO-372448

నేనున్నాను

➻ **విద్యార్థుల సమస్యలు,** నత్తి, గుండెదడ, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, వ్యసనాలు, ప్రేమ, సెక్స్, ఎయిడ్స్, ఫోబియా సమస్యల పరిష్కారానికి సంప్రః డా॥పులి శ్రీనివాసులు, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, శ్రీ మైండ్‌కేర్, గుంటూరు. 9440853277.
AJG-400459

జ్యోతిష్యం

➻ **ఆగస్తియ నాడీ జ్యోతిష్యాలయం** తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంథ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913
AJG-387795

➻ **శ్రీ చక్రశిద్ధి జ్యోతిష్యాలయం...** మీ జాతకంలో దోషం ఉన్నదా? మీరు ఏపని చేసిన కలసిరావడంలేదా? ఎటువంటి మొండి సమస్యలకైన శ్రీ గాయత్రి పూజ హోమం ద్వారా 5 రోజులలో శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్రః పండిట్ S.V. శంకర్‌రావు శాస్త్రి, అమరావతిరోడ్, పాత SBI బ్యాంక్ ఎదురువీధి, (సుందరయ్య బిల్డింగ్) P.S.నగర్, 1వలైన్, గుంటూరు సెల్: 98662 82252
AJO-395269

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

కంటిపాపలను.. కాపాడుకుందాం


పొంచి ఉన్న ప్రమాదాలు

పిల్లలపై నిర్లక్ష్యంతోనే అనేక ఘటనలు

గుంటూరు(నల్లచెరువు): ఒకప్పుడు ఒక్కో కుటుంబంలో గంపెడు పిల్లలు ఉండే వారు. ఆ కాలంలో అనారోగ్యంతోనో మరో కారణంతోనో ఒకరిద్దరు పిల్లలు కాలం చేసినా తల్లిదండ్రులు మిగిలిన వారిని చూసుకుంటూ ఎలాగోలా ఆ బాధను దిగమింగే వారు. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారింది. ఇద్దరు హద్దు.. ఒకరు ముద్దు అన్న దగ్గరి నుంచి ఒకరే ముద్దు... ఇద్దరు వద్దు... అనేంత వరకు పరిస్థితులు చేరాయి. ఈ పరిస్థితుల్లో పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ మాత్రం ఏమారపాటు వల్లనో, అజాగ్రత్త వల్లనో.. ఏదైనా జరగరానిది జరిగితే.. ఆ ఊహే అత్యంత భయానకంగా ఉంటుంది. అయితే ఇంత సున్నిత విషయాల్లోనో కొందరు తల్లిదండ్రులు పిల్లల విషయంలో ఏమరపాటుగా, అప్రమత్తతో ఉంటున్నారని ఇటీవల చోటు చేసుకుంటున్న పలు సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. పిల్లల కోసం తల్లిదండ్రుల త్యాగాలు ఎన్నో చేస్తున్నారు. ఒకరు సొంత ఊరును వదిలి వారి చదువుల నిమిత్తం వలస వస్తుండగా.. మరొకరు ఉద్యోగాన్ని సైతం వదులుకుంటున్నారు. వైవాహిక జీవితం తరువాత ఒకరి కోసం ఒకరుగా బతికే భార్యా భర్తలు అమ్మానాన్నలు అయ్యాక మాత్రం వారి జీవితం పిల్లలకే అంకితం అనుకుంటారు. వారి జీవితం బాగుండాలని బంగారు కలలు కంటుంటారు. ఆ కలలు సాకారం చేసేందుకు కష్ట పడతారు. అయితే అలాంటి పిల్లలపై తల్లి దండ్రుల నిర్లక్ష్యం పెరుగుతుందా..? అంటే అవునని చెప్పే సంఘటనలు నేడు కనిపిస్తున్నాయి.

జాగ్రత్తలు చెబుతున్న ఘటనలివే..

గుంటూరు డీఎస్‌నగర్‌లో నివాసం ఉండే రాజు కుమారుడు స్కూల్‌కు వెళ్లే క్రమంలో బైక్ కింద పడి ప్రమాదానికి గురయ్యాడు. నల్లచెరువుకు చెందిన సుస్మిత ఆడుకుంటూ ఇంట్లో ఉన్న వేడి నీళ్ల మీద పడేసుకుని తీవ్రంగా గాయపడింది. విహార యాత్రకు సూర్యలంక వెళ్లిన రమేష్ కూతురు వారి కళ్ల ముందే నీళ్లలో మునిగి మృతి చెందింది. సంగడిగుంటకు చెందిన ఓ విద్యార్థి పాఠశాలకు వెళ్తూ లారీ కింద పడి మృతి చెందాడు. విను



కొండ మండలం ఉమ్మడివరంలో ఓ బాలుడు బోరు గుంతలో పడి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

పిల్లల ప్రమాదాలకు కారణాలు పరిశీలిస్తే

- ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం, న్యూక్లియర్ కుటుంబాలు ఎక్కువ కావడం.
- పిల్లలకు పెద్దలు అందుబాటులో లేక పోవడంతో వారిలో మరింత అభద్రతా భావం పెరుగుతోంది.
- తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తూ ఉండటంతో పిల్లలు ఒంటరిగా ఉంటున్నారు. ఇలాంటి పిల్లలు భవిష్యత్‌లో సంక్లిష్టంగా తయారవుతున్నారు.
- కుటుంబ నియంత్రణ పేరుతో ఒక్కరికే పిల్లలను పరిమితం చేయడంతో సింగిల్ చైల్డ్ సిండ్రోమ్ పిల్లల సంఖ్య పెరుగుతోంది.
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడం, ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులు బిడ్డల నుంచి మానసికంగా దూరం అవుతున్నారు.
- పిల్లలు పక్కనే ఉన్నా పని ఒత్తిడి, మరో కారణాలతో వారిని పట్టించుకోవడం లేదు.
- స్మార్ట్ ఫోన్ అంతర్జాలం పిల్లలు, తల్లిదండ్రుల మధ్య దూరాన్ని పెంచుతోంది.
- నగర జీవనంలో సంపాదన, సరదాలు పెరుగుతుండటం పిల్లలు, పెద్దల మధ్య దూరానికి కారణం అవుతోంది.
- దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని వారు మద్యం వంటి వ్యసనాలకు లోను కావడం పిల్లల్లో అభద్రతకు కారణం అవుతోంది.

తల్లిదండ్రులు ఏం చేయాలంటే..

- నగరంలో పెరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలి.
- వీలైనంత వరకు ఉమ్మడి కుటుంబాల్లో నివాసానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- అమ్మానాన్న, అత్తామామ ఎవరో ఒకరు ఇంట్లో ఉండేలా చూసుకోవాలి.
- తల్లిదండ్రులు వారి తల్లిదండ్రుల పట్ల, పిల్లల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.
- ముఖ్యంగా చంటి పిల్లలు ఉన్న వారు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి.
- బిడ్డలు ఆరు బయట ఆడుకునే సమయంలో పక్కనే ఉండాలి. సైక్లింగ్‌కు ఒక్కరినే పంపకూడదు.
- వంట గదిలో గీజర్లు, టబ్‌లు ఉన్న చోటుకు వారిని వెళ్లనీయకూడదు.
- ముఖ్యంగా వేడి వస్తువులు, ప్రమాదకర వస్తువులు ఉన్న చోటుకు వారిని చేరనీయరాదు.
- బీచ్‌లకు, ఎగ్జిబిషన్స్‌కు, సినిమాలకు తీసుకువెళ్లిన సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి.
- కేర్‌టేకర్, పనిమనుషులపై పూర్తిగా చిన్నారుల బాధ్యతను పెట్టకూడదు.

డాబాలపై ఆటలు వద్దే వద్దు...

పిల్లలు డాబాలపైకి చేరి ఆటలు ఆడే సమయాల్లో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డాబాపై భాగంలో పిట్టగోడలు లేకుంటే అలాంటి వాటిపైకి పిల్లలను పంపకూడదు. ఆటల సమయంలో పిల్లలు ఆదమరిచి వాటిపై నుండి కిందపడే అవకాశం ఉంది. ఇలాంటి వాటిపైకి పిల్లలను పంపకపోవడం ఎంతైనా ఉత్తమం. ఇక ఎత్తైన మేడల పక్కన కరెంటు తీగలు ఉన్నట్లైతే తల్లిదండ్రులు మరింత జాగరూకతతో ఉండాలి. హఠాత్తుగా పెనుగాలులు వీచే సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు అధికంగా జరిగే ఆస్కారం ఉంటుంది. మిద్దెల సమీపంలో హైఓల్టేజ్ కరెంటు లైన్స్ ఉంటే పెద్దలు సైతం అప్రమత్తంగా ఉండాలి. డాబాల పై భాగంలో ఏదో ఒక మూలు ఒక ఐరన్ త్రెడ్ ఒకటి నిటారుగా ఉండేలా చూసుకోవాలి. లేకుంటే పిడుగులు పడే సమయంలో విద్యుత్ తరంగాలు డాబాలపై ఉండే వారిని తాకే అవకాశం అధికంగా ఉంటుంది.



మ్యాన్ హోల్స్‌తో జాగ్రత్త

వానా కాలంలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. అనుకోకుండా వర్షం పడే అవకాశం ఉంటుంది. వర్షం వచ్చిందంటే చాలు నగరంలో అనేక రోడ్లు మురుగు కాల్వలను తలపిస్తాయి. ఇలాంటి సమయంలో పిల్లలను బయటకు రానివ్వకుండా ఉండటం ఎంతైనా శ్రేయస్కరం. రెండేళ్ల క్రితం పాత గుంటూరులో ఓ స్కూల్ విద్యార్థి మురుగు కాల్వలో కొట్టుకు పోయాడు. శారదాకాలనీలో మరో చిన్నారి ఇలానే మృత్యువాత పడ్డాడు. కనుక వర్షాకాలంలో పిల్లలను రోడ్లపైకి రానివ్వకూడదు. ఒక వేళ స్కూల్ నుంచి వచ్చే సమయం అయితే పెద్దలు వెళ్లి తీసుకు రావడమో లేక రోడ్లపై నీరు పూర్తిగా తొలగిన తరువాత ఇంటికి వచ్చేలా చూడటమో చేయాలి. ఈ విషయంలో పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి సారించాలి.



వాహనం అసలు ఇవ్వవద్దు


పిల్లల విషయంలో మారాం చేశారనో, గారాం చేశారనో తల్లిదండ్రులు వారికి వాహనం ఇవ్వడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారింది. దురదృష్టకర విషయం ఏమిటంటే ఇలా వాహనాలు తీసుకుని వెళ్లి ప్రమాదాల భారిన పడి మరణిస్తున్న వారు ఇటీవల అధికమవుతున్నారు. గత ఏడాది కాలంలో ఇలా ప్రమాదాల కారణంగా ఒక్క నల్లచెరువులోనే పది మంది పిల్లలు మృత్యువాత పడ్డారు. వీరిలో ముగ్గురు ఇళ్ల సమీపంలోనే మృతి చెందడం మరింత దురదృష్టకర విషయం. కనుక పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలోనూ తల్లిదండ్రులు ఒకింత జాగరూకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది.




పట్టణాలు, నగరాల్లో వర్షాలు పడిన సమయాల్లో మ్యాన్ హోల్స్ పిల్లలను బలి తీసుకుంటుండగా.. పల్లెలో బోరుబావులు, చెరువులు, కాల్వలు ప్రాణాలు హరిస్తున్నాయి. ప్రధానంగా పాఠశాలలకు సెలవుల సమయంలో ఈతకు వెళ్లి పిల్లలు బలవుతున్నారు. పట్టణాల్లో మేడలపై ఆటలు ఆడుకుంటూ విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. పిల్లలు ఒంటరిగా ఆటలు ఆడుకునే సమయంలో పెద్దలు అజాగ్రత్తగా ఉంటున్నందునే ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. టీవీ యావలోనో.. పని ఒత్తిడితోనే.. స్మార్ట్‌ఫోన్ చూసుకుంటూనో పిల్లలు గురించి పట్టించుకోవడంలేదు. ఇక పల్లెల్లో పెద్దలు మద్యానికి, పేకాట తదితర వ్యసనాల్లోనే లేదంటే పొలం, ఇంటి పనుల్లో ఉంటూ పిల్లలను వదిలేస్తున్నారు. దీంతో వారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వినుకొండ మండలం ఉమ్మడివరంలో రెండేళ్ల బాలుడు బోరుబావిలో చిక్కుకున్న ఘటన నేపథ్యంలో తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

(ఆంధ్రజ్యోతి - న్యూస్ నెట్‌వర్క్)

- తల్లిదండ్రులూ.. పిల్లల విషయంలో జర భద్రం
- పిల్లల ప్రాణాలను హరిస్తున్న బోరుబావులు, మ్యాన్‌హోల్స్
- చిన్నారుల జీవితాలను బలి తీసుకుంటున్న ఏమరుపాటు
- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు





కారంపూడి మండలం చింతపల్లిలో తవ్వి వదిలేసిన నేలబావి

బోరుమంటున్న భద్రత

ప్రాణాల మీదకు తెస్తున్న నిర్లక్ష్యం

నీళ్లకోసం వేయిస్తున్న బోర్లు మృత్యుకుహరాలవుతున్నాయి. వందలాది అడుగులు తవ్వి వదిలేయటంతో ప్రాణాలమీదకు తెస్తున్నాయి. నెలకోసారి ఎక్కడోచోట తవ్వి వదిలేస్తున్న బోర్లు పసిపిల్లలను హరిస్తున్నాయి. తీరా ప్రమాదం జరిగిన తరువాత అహర్నిశలు శ్రమించినా ఫలితం మాత్రం దక్కటంలేదు. తెలియకచేస్తున్నారో తెలియటం లేదు కానీ చిన్న తప్పిదం ఘోరనష్టానికి కారణమవుతుంది. పల్నాడులో బోర్లు వేయించే సంస్కృతి ఎక్కువగా ఉంది. కారంపూడి మండలం చింతపల్లిలో ఈమధ్య చాలా బోర్లు వేయించారు. ఒక్కొక్కచోట 1200 నుండి 1600 అడుగుల వరకు కూడా బోర్లు దించారు. ఎంత శ్రమ పడ్డా చుక్కనీరు పైకిరాకపోవటంతో వాటిని వదిలేసి మరో చోట కొత్తబోర్లు వేయించుకున్నారు. తీయించిన బోర్లకు మూతలు ఏర్పాటు చేస్తే ఏ విధమైన ఇబ్బంది ఉండదు. చాలా చోట్ల ఆ ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం ప్రాణాలమీదకు తెస్తుంది. ప్రతి గ్రామంలోనూ పొలాల్లో వందకు తగ్గకుండా బోర్లు వేయించినట్లు చెప్తున్నారు. కొంత మంది మాత్రమే వాటికి మూతలు పెట్టి రక్షణ చర్యలు చేపట్టారు. మరికొందరు అంతే వదిలేసినట్లుగా తెలుస్తుంది. ఇకనైనా అన్నదాతలు ఈ విషయంపై దృష్టిసారిస్తే అయ్యోపాపం అనుకునే దుస్థితి నుండి గట్టెక్కవచ్చు. పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందాన ప్రమాదాలు జరిగినప్పుడు చర్యలు తీసుకునే బదులు ముందుగానే స్పందించాల్సి అవసరం ఉంది. దుర్గి మండలంలో గ్రామానికి డజనుకు పైగా ఈ బోరు గుంతలు దర్శనమిస్తున్నాయి. దుర్గిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న మిర్చియార్డు కోసం బోరు వేసేందుకు గుంత తవ్వించిన అధికారులు దాన్ని పూడ్చకుండా వదిలేయడం శోచనీయం. వినుకొండ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తమ పొలాల్లో వేసిన బోరుబావులు నీళ్ళు పడకపోవడంతో పూడ్చివేయకుండా అలాగే వదిలేస్తున్నారు. గత 5, 6 ఏళ్ళ నుంచి వర్షాభావ కారణంగా కరువు తాండవించింది. దీంతో రైతులు తమ పొలాల్లో విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నారు. నీళ్ళు పడని బోర్ల గుంతలను రైతులు పూడ్చివేయడంలేదు. అవి ప్రమాదానికి పొంచియున్నాయి మహిళా కూలీలు పొలం పనుల సమయంలో తమ చిన్నారులను తమ వెంట తీసుకువెళ్ళి ఆదమరచి చిన్నారులను వదిలివేయడంతో చిన్నారులు బోరుగుంటల్లో పడి మృతిచెందుతున్నారు. మండలంలో 2350 వ్యవసాయ బోరుబావులు ఉండగా ముఖ్యంగా నీలగంగవరం, కొప్పుకొండ, చౌటుపాలెం గ్రామాల్లోని రైతులు బోరుబావులను వినియోగిస్తున్నారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల, గుమ్మనంపాడు, అయ్యన్నపాలెం, మేళ్లవాగు, గరికపాడు, రావులాపురం తదితర గ్రామాల్లో బోర్లు అధికంగా ఉన్నాయి. మండలంలో మొత్తం సుమారు 450బోర్లు ఉన్నట్లు అధికారులు చెబుతుండగా కొన్ని చోట్ల చోట్ల పూడ్చకుండా వదిలేసిన బోర్లు ఉన్నాయి. ఒక్కో రైతు 7, 8 బోర్లు వేస్తున్నారు. ముందు వేసిన వాటిలో నీళ్ళు పడకపోవడంతో రైతులు రూ.లక్షలు వెచ్చించి బోర్లు వేస్తున్నారు. నీళ్ళు పడిన బోర్లలో మోటర్లు ఏర్పాటు చేసి నీళ్ళు పడనివాటిని అలాగే ఉంచుతున్నారు. ఒక్కోక్క బోరు 500నుంచి 600అడుగులు వేసినప్పటికి నీళ్ళు పడటంలేదు. ఈపూరు మండలంలో సుమారు 1370 బోరుబావులు ఉండగా అన్నింటికి మోటార్లు బిగించే ఉన్నాయి. ఓపెన్‌గా ఉన్న వాటిని గతంలో రెవెన్యూ వారు దగ్గరుండి పూడ్చివేయించడం జరిగింది.




బొల్లాపల్లి మండలం మాలపాడు పొలాల్లో నీళ్లు పడకపోవడంతో వదిలేసిన బోరుబావి



వెల్దుర్తి మండలం రచ్చమలపాడులో ఎటువంటి రక్షణ లేని బోరు గుంత



బొల్లాపల్లి మండలం పమిడిపాడులో చెట్టు మొద్దు పెట్టి వదిలేసిన బోరుబావి



బొల్లాపల్లి మండలం మేళ్లవాగులో రాయి పెట్టి వదిలేసిన బోరుబావి



మాచర్ల మండలం కొత్తపల్లిలో రాళ్లు కప్పివున్న బోరు గుంత

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సాం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోదీ బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జలపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్హాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) రుబి

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్ టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ


15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్‌ఎస్ మిత్ర బి) ఐఎన్‌ఎస్ మౌర్య
సి) ఐఎన్‌ఎస్ శౌర్య డి) ఐఎన్‌ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌పౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్‌ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి
		19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

నరసరావుపేటలో క్రీడల శిక్షణ కేంద్రం

- నేడు అకాడమీని ప్రారంభించనున్న స్పీకర్ కోడెల, మంత్రి రవీంద్ర
- తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో శిక్షణ
- 40 మందికి ప్రవేశం

నరసరావుపేట: నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడాప్రాంగణం క్రీడలకు శిక్షణ కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది. ఈ ప్రాంగణంలో స్పోర్ట్స్ అకాడమీని శాప్ ఏర్పాటుచేస్తున్నది. ఈ శిక్షణ కేంద్రాన్ని గురువారం శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, క్రీడలశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి శాప్ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాపోటీల నిర్వహణకు ఇప్పటికే ఈ స్టేడియం వేదికగా నిలిచింది. క్రీడా శిక్షణ కేంద్రాన్ని కూడా శాప్ ఏర్పాటు చేస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉత్తమ క్రీడాకారులు తయారవ్వటానికి స్టేడియం దోహద పడనుంది. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విశేష కృషితో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటవుతోంది.



స్టేడియంలోని ఇండోర్ తైక్వాండో కోర్టు

స్టేడియంలో ప్రారంభం కానున్న స్పోర్ట్స్ అకాడమీలో రెండు క్రీడలకు శిక్షణ ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆరు స్పోర్ట్స్ అకాడమీలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. దీనిలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రాన్ని శాప్ రెండు క్రీడలను కేటాయించింది. తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో స్టేడియంలో శిక్షణఇస్తారు. ఒక్కొక్క విభాగంలో 20మంది క్రీడాకారులకు ప్రవేశం కల్పిస్తారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఆయా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపికచేసి ఈ అకాడమీలో శిక్షణ ఇస్తారు. అకాడమీకి ఎంపికయ్యే క్రీడాకారులకు భోజనం, వసతి కల్పిస్తారు. 15 నుంచి 18 ఏళ్ళ లోపు బాలురను శిక్షణ కేంద్రానికి ఎంపిక చేస్తారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్‌లో అకాడమీకి క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

అకాడమీలో సదరు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానాన్ని అమలుచేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఏజెన్సీకి అకాడమీల్లో క్రీడాకారుల శిక్షణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగిస్తున్నది. ఈ ఏజెన్సీ ఒక్కొక్క క్రీడకు సంబంధించి ఇద్దరు కోచ్‌లను నియమిస్తుంది. ప్రతి రోజూ శిక్షణ ఇస్తారు. సదరు విద్యార్థులకు స్థానిక స్కూల్స్, కళాశాలల్లో విద్యనభ్యసించే అవకాశాన్ని కూడా ఏజెన్సీ కల్పిస్తుంది. ఇక్కడ శిక్షణపొందే క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. స్టేడియంలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభ మవుతుండటంతో క్రీడాభిమానులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నరసరావుపేట క్రీడలకు కూడా కేంద్రంగా నిలువనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, శాప్ ఎండీ బంగార్రాజు, క్రీడల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం హాజర వుతున్నట్టు స్టేడియం కమిటీ కన్వీనర్ మందాడి రవికుమార్ తెలిపారు. క్రీడాభిమానులు, క్రీడాకారులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ అప్పలరాజు

తెనాలి క్రైం : స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని రైల్వే ఉద్యోగులు, సిబ్బంది అందిపుచ్చుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎస్.అప్పల రాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సు జరిగింది. ఆగస్టు నెల 16 నుంచి 31 వరకు వివిధ రూపాల్లో రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ పేర్కొన్నారు. స్టేషన్ పరిశుభ్రత, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, రైళ్ల క్లీనింగ్, ప్లాస్టిక్ వస్తువుల వాడక నిరోధంపై అవగాహన, రైల్వే కాలనీలు, ఇనిస్టిట్యూట్, హాస్పటల్ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ తదితర ప్రచార కార్యక్రమాలపై షెడ్యూల్‌లో తెలిపిన విధంగా ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో ఆచరిద్దామన్నారు. .

అవగాహన రోజే అపశృతి

స్వచ్ఛ భారత్‌పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన తొలిరోజే సదస్సు ప్రాంగణంలో వాటర్ కుళాయిల వద్ద మద్యంతో కూడిన గ్లాసు దర్శనమిచ్చింది. అక్కడ ఉన్న రైల్వే ఉన్నతాధికారులకు గాని, సిబ్బందికి గాని ఇది కనిపించకపోవడం శోచనీయం.

పాఠ్యాంశాల నోట్‌ను తయారు చేసుకోవాలి

ఆర్జేడీ శ్రీనివాసులరెడ్డి ● పొందుగుల, గామాలపాడు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో తెలుగు పాఠాలను చదివిస్తున్న ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి

దాచేపల్లి: విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరక్టర్ ఫర్ స్కూల్స్ శ్రీనివాసులురెడ్డి బుధవారం దాచేపల్లి మండలంలోని పొందుగుల, గామాలపాడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పొందుగుల గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు చేరుకొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. గామాలపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులచే పాఠ్య పుస్తకాలలోని తెలుగును చదివించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మరుసటి రోజు తరగతి గదులలో విద్యార్థులకు బోధించాల్సిన పాఠాలపై ఒక నోట్‌ను తయారు చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల శ్రద్ధ చూపాలని, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పొందుగుల పాఠశాలలోని తరగతి గదిని పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవడం వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని ఆర్జేడీకి వివరించారు. అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చెయ్యాలని, విద్యార్థుల సంఖ్య పెరగడంతో చాలీచాలని తరగతి గదులతో ఇబ్బందిగా ఉందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్‌జేడీ తెలిపారు.

పాఠశాలలకు దేచవరం మోడల్ స్కూల్ ఆదర్శం కావాలి



సభలో మాట్లాడుతున్న సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నకరికల్లు: దేచవరం మోడల్ స్కూల్ అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శం కావాలని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆకాంక్షించారు. బుధవారం ఆయన మండలంలోని దేచవరం మోడల్ స్కూల్ అనుబంధ బాలికల హాస్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వందమంది బాలికలు ఇక్కడ ఉండి చదువుకునే అవకాశం ఓ వరమని డాక్టర్ కోడెల పేర్కొన్నారు. దేచవరం మోడల్ స్కూల్, హాస్టల్ నిర్మాణానికి రూ.5 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. పాఠశాలలో కోటి రూపాయల నిధులతో నీతిఆయోగ్ ద్వారా టింకరింగ్ ప్రయోగశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాలికల హాస్టల్ కోసం రూ.1.43కోట్లు ఖర్చు చేశారన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డాక్టర్ కోడెల కోరారు. తాను సత్తెనపల్లికి కేంద్రీయ విద్యాలయం రావటానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులు నేర్పించడం మంచి పరిణామమని అన్నారు. పాఠశాలలో కళావేదిక నిర్మించేందుకు సహకరిస్తానని చెప్పిన గ్రామానికి చెందిన గంగవరపు కోటేశ్వరరావును కోడెల అభినందించారు. మోడల్ స్కూల్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ దొండేటి రేవతిని ఈ సందర్భంగా కోడెల అభినందించారు.

గ్రామాభివృద్ధికి కృషి

గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి డాక్టర్ కోడెల అనుమతి మంజూరు చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద మరో రూ.10 లక్షలను రోడ్ల నిర్మాణానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలలో మెరక సరి చేసేందుకు ఉపాధి నిధులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆర్వోఆర్ వాటర్ ప్లాంట్, అంగన్‌వాడీ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు.

మహిళల అభివృద్ధికి ప్రోత్సాహం

స్వయంసహాయక సంఘాల ద్వారా పొందిన రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోడెల కోరారు. స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్, డిప్యూటీ డీఈవో ఆర్‌ఎంఎస్‌ఏ ఎంసీ అంతయ్య, ఎంఈవో మన్నెం రామారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఈడబ్ల్యుఐడీసీ డీఈఈ చక్రపాణిరావు, పెమ్మసాని వెంకట్రావు, కంకణంపాటి వీర య్య, కందుల చిన వేమారెడ్డి, ముప్పాళ్ల కామేశ్వరరావు, గంగవరపు లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

ఉన్నతంగా ఎదిగేందుకు విద్య దోహదం

యడ్లపాడు : జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్య దోహదపడుతుందని ఎన్ఆర్ఐ జన్మభూమి కో-ఆర్డినేటర్ ఆలోకం శ్రీరామ్ పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు సంపాదించి ఇవ్వనవసరం లేదని, అత్యుత్తమ విద్యను అందిస్తే చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్ఆర్ఐ ప్రతినిధి కోమటి జయరామ్ స్ఫూర్తితో పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శ్మశానవాటికల అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. మండలంలోని ఉన్నవ హైస్కూల్‌కు ఎన్ఆర్ఐ సంస్థ ఉన్నవ.కామ్, లింగారావుపాలెం అభివృద్ధి ట్రస్ట్ వారు గ్రామంలోని రెండు పాఠశాలలకు, నల్లపనేని చలపతిరావు యడ్లపాడు పాఠశాలకు డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటుకు సహకారాన్ని అందించగా, తాను మరో 8 పాఠశాలలకు డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటుకు సహకారం అందించానన్నారు. తిమ్మాపురం, కొండవీడు, సొల స, యడ్లపాడులలోని మరో నాలుగు పాఠశాలలకు త్వరలో డిజిటల్ తరగతులు ఏర్పాటుకు సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి, పౌష్టికాహారం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌ను ఎంఈవో డేవిడ్‌రత్నం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్‌రూం పనితీరును ఉపాధ్యాయులతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు హజరయ్య, శ్రీనివాసరావు, వీరాస్వామి, శివపార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీరామ్‌ను సత్కరిస్తున్న ఎంఈవో డేవిడ్‌రత్నం, ప్రధానోపాధ్యాయులు

ఆంధ్రజ్యోతి
పిడుగురాళ్ల
16
గుంటూరు ● గురువారం 17, ఆగస్టు 2017
పిడుగురాళ్ల । మాచవరం । కారంపూడి । రాజుపాలెం । బెల్లంకొండ

నేటి నుంచి పట్టణంలో నగరదీపిక సభ్యుల పర్యటన

కమిషనర్ శివరామిరెడ్డి

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘ పరిధిలోని 30 వార్డుల్లో సమస్యలు తెలుసుకునేందుకు పదిమంది సిబ్బందిని ఇన్‌చార్జులుగా నియమించినట్లు కమిషనర్ శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం కార్యాలయంలో నగర దీపికకు కేటాయించిన సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ నెల 25వ తేదీలోపు సిబ్బంది వార్డుల్లో పర్యటించి మురుగు, చెత్తాచెదారం, విద్యుత్‌తోపాటు క్షేత్రస్థాయిలో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రతిరోజూ నివేదిక ఇవ్వాలని శివరామిరెడ్డి ఆదేశించారు. ఒక్కొక్క సిబ్బందికి మూడు వార్డులు చొప్పున కేటాయించినట్లు తెలిపారు.

పత్తిలో తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి

- వివిధ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'
- రైతులకు ఏవోల సూచన



గణపవరంలో ఎద పద్ధతిలో వరి సాగుచేసిన రైతులకు జీవ శిలీంద్రనాశిని(సూడోమొనస్)ని అందజేస్తున్న ఏవో శ్రీధర్‌రెడి

రాజుపాలెం: పత్తిలో రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ నివారణకు మోనోక్రోటేఫాస్‌ను వాడాలని ఏవో శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని నెమలిపురి, దేవరంపాడు, గణపవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి, ప్రత్తి పొలాలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో చంద్రశేఖర్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: పత్తి పంటలో గులాబీ రంగు పురుగు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఏవో రాజవరపు వెంకటేశ్వర్లు సూచించారు. లింగాకర్షణ బుట్టలు ఉపయోగించవచ్చునన్నారు. బుధవారం మండలంలోని కేసానుపల్లిలో పర్యటించారు.

మాచవరం: పత్తిపంటలో గుడ్ల నివారణకు వేపనూనె పిచికారి చేసుకోవాలని ఏవో కృష్ణయ్య సూచించారు. మండలంలోని గంగిరెడ్డిపాలెం, గాంధీనగరం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి, పత్తి, మిర్చి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవోలు మణికంఠ, యాకోబు, అరుణ, ఎంపీఈవోలు హనుమంతురావు, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠ



చెటపాపాయపాలెం పునరావాస కేంద్రంలో ఊరేగుతున్న అభయాంజనేయ, ముత్యాలమ్మ, అంకమ్మ, వేణుగోపాల విగ్రహాలు

రాజుపాలెం: మండలంలోని చౌటపాపాయపాలెం పులిచింతల పునరావాస కేంద్రంలో దేవతా విగ్రహాల ప్రతిష్ఠను బుధవారం నిర్వహించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ధనధాన్యాలతో తులతూగాలని ఈ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వారు శ్రీ అభయాంజనేయ, ముత్యాలమ్మ, అంకమ్మ, శ్రీవేణుగోపాలుడి విగ్రహాలను ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మద్దినాలమ్మకు బోనాలు: మండలంలోని అనుపాలెంలో ముత్యాలమ్మ కొలుపుల్లో భాగంగా బుధవారం ఉదయం గం.9లకు బోడుమీద ఉన్న మద్దినాలమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ముత్యాలమ్మ కొలుపుల విజయవంతానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు, సర్పంచ్ కోటినాగిరెడ్డి, అంచుల హనుమంతరావు, నల్లగొర్ల ఆవులయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి, జిల్లా గురవయ్య, వి.చెన్నయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. బోనాల సమర్పణ తదుపరి కులమతాలకతీతంగా వన భోజనాలు చేశారు.

సమన్వయంతో పనిచేయాలి : కమిషనర్

పిడుగురాళ్లటౌన్: చిన్నారులకు ప్రాథమిక విద్యందించే అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని కమిషనర్ శివరామిరెడ్డి సూచించారు. బుధవారం లెనిన్‌నగర్ సెంటర్‌లో అంగన్‌వాడీ కార్యకర్త బి.శ్రీదేవి ఉత్తమ కార్యకర్తగా మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ఆగస్టు 15న ప్రశంసా పత్రాన్ని అందుకోవడం హర్షణీయమన్నారు. వైస్ చైర్మన్ అద్దంకి రత్నాకరరావు మాట్లాడుతూ, ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ అనురాధ, కౌన్సిలరు వేముల సాంబయ్య, ఖాదర్‌వలి, చిలకాచిన్న, బత్తుల శ్రీను, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఆదిలక్ష్మీ, నాగమణి, శ్రీదేవి, వెంకటలక్ష్మమ్మ, అలివేలు మంగమ్మ, రత్నకుమారి, వరలక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డును అందుకున్న శ్రీదేవిని అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్ శివరామిరెడ్డి



రోడ్డుప్రమాదాల నివారణపై దృశ్యాలతో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రమేష్

మద్యం తాగి వాహనం నడపరాదు : ఎస్‌ఐ

రాజుపాలెం : రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఆదేశాల మేరకు మండలంలోని కొండమోడు జంక్షన్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దృశ్యాలతో సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపించడమే కాకుండా, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్‌ఐ రమేష్ వివరించారు. వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపవద్దని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడినవారి కుటుంబాల పరిస్థితి ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు. కుటుంబంలో అందరూ సుఖసంతోషాలతో ఉంటేనే పిల్లలు ఓ స్థాయిలో ఉంటారన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర రావు, రైటర్ కొండలరావు, కానిస్టేబుల్స్ హేమలానాయక్, కిరణ్, శ్రీనివాసరావు ఉన్నారు.

నేటి కార్యక్రమాలు

రాజుపాలెం: సత్తెనపల్లి మార్కెట్‌యార్డులో మధ్యాహ్నం గం.3లకు సత్తెనపల్లి మార్కెట్‌యార్డులో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసినట్లు మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ బాబురావు తెలిపారు. అనుభవం కలిగిన శాస్త్రవేత్తలు హాజరై, సూచనలు, సలహాలు ఇస్తారని చెప్పారు.

పిడుగురాళ్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6.

అవార్డులు ప్రోత్సాహకాలుగా పనిచేస్తాయి : ఆర్అండ్‌బీ డీఈ

దాచేపల్లి: కష్టపడి పనిచేసేవారికి అవార్డులు ఇవ్వడం వారికి ప్రోత్సాహకంగా ఉంటాయిని ఆర్‌అండ్‌బీ డీఈ సాంబయ్య అన్నారు. బుధవారం దాచేపల్లి ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో స్థానిక ఏఈ మిట్టపల్లి దుష్యంత్ సుబ్బారావు, రాష్ట్ర మంత్రి చింతకాయల ఆయన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ శశిధర్‌ల నుంచి అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్న ఏఈ సుబ్బారావును డీఈ సాంబయ్యతో పాటు, కాంట్రాక్టర్స్ వేముల వినోద్‌రెడ్డి, కె.వి. కిరణ్‌కుమార్ శాలువా కప్పి, సన్మానించారు. అవార్డు గ్రహీత సుబ్బారావు మాట్లాడుతూ, ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది సహకారంతో పనులు వేగవంతంగా చేయగలిగానని అన్నారు.



మల్లవోలులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు ఫణీంద్రబాబు తదితరులు

మల్లవోలు, దాచేపల్లిలో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'

మాచవరం, దాచేపల్లి: మాచవరం మండలంలోని మల్లవోలు, దాచేపల్లిలో బుధవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం జరిగింది. మాచవరంలో 21అర్జీలు, దాచేపల్లిలో సవరణలు, సర్వే నెంబర్లలో మార్పులు, చేరికలు, అవకతవకలపై అర్జీలు అందినట్టు తహసీల్దార్లు ఫణీంద్రబాబు, కూచిపూడి నెహ్రూబాబు తెలిపారు. రైతులు భూసమస్యలకు సంబంధించిన అర్జీలను రాత పూర్వకంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు రమేష్, మహాలక్ష్మమ్మ, వీఆర్వోలు మాల్యాద్రి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రల పంపిణీ

దాచేపల్లి: దాతల సహకారంతో నడికూడి పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా వంట సామన్లు పంపిణీ చేశారు. బుధవారం సర్పంచ్ బుర్రి విజయకుమార్, ఎంఈటీసీ గోళ్ల ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో గ్రామంలోని 16 కేంద్రాలకు రూ.80 వేల విలువచేసే వంట సామాన్లు అందజేశారు. ముఖ్య అతిథులుగా వైద్యులు కనుమూరి క్రాంతికుమార్, విక్రాంత్, గీతారాణి హాజరయ్యారు. పదహారు మంది దాతలు రూ.ఐదు వేలు చొప్పున వేసుకుని ఈ వస్తువులు అందజేశారు. తనంతరం ఎంపీటీసీ గోళ్ల ప్రసన్న లక్ష్మి, మిత్రా దంపతులను శాలువాతో సత్కరించారు.



వంట పాత్రలు అందజేస్తున్న సర్పంచ్ విజయకుమార్, వైద్యులు విక్రాంత్, గీతారాణి తదితరులు



హజ్ యాత్రికులకు సన్మానం

పవిత్ర హజ్ యాత్రకు బయిలుదేరుతున్న ముస్లింలకు దాచేపల్లి మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు బెల్లంకొండ భారతిబద్రీ సన్మానం చేశారు. బుధవారం ఆయన స్వగృహంలో దాచేపల్లి నుంచి బయిలుదేరుతున్న ఎనిమిది మంది యాత్రికులకు దుస్తులు, విందు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, సర్పంచ్ ఛాంద్‌బీ, మాజీ ఎంపీటీసీ వలి, యార్డు మాజీ చైర్మన్ వినోద్‌రెడ్డి, ఆర్.అచ్చారావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **(దాచేపల్లి)**



జానపాడులో రహదారి పక్కనే వేసిన చెత్తాచెదారం

నెరవేరని లక్ష్యం

- ప్రారంభం కాని డంపింగ్ యార్డుల నిర్మాణం
- స్థల సేకరణే సమస్య అంటున్న అధికారులు
- మురికి కూపాలుగా రహదారులు

పిడుగురాళ్లటౌన్: ప్రతి గ్రామ పంచాయతీలోనూ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలనే లక్ష్యం కలగానే మిగిలిపోతోంది. ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, తడిపొడి వ్యర్థాలు వేరు చేసి, కంపోస్టు ఎరువులను తయారుచేస్తాం అనే అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి.

పిడుగురాళ్ల మండలంలో 14 గ్రామ పంచాయతీల్లో ఏ ఒక్కచోటా డంపింగ్‌యార్డు నిర్మాణమే జరగలేదు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా తొలుత జానపాడు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సుమారు 50సెంట్ల స్థలంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి, గ్రామంలో నుంచి సేకరించిన వ్యర్థ పదార్థాలను వేరుచేసి, కంపోస్టు ఎరువును తయారు చేసేందుకు ఒక్కొక్క గ్రామానికి రూ.5లక్షలకు పైగా నిధులను ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరుచేశారు. రెండో విడతగా అన్ని పంచాయతీలు ఎంపిక య్యాయి. అయితే, ఇదంతా జరిగి ఏడాది కావస్తోంది. పెదఅగ్రహారం, జానపాడు, గుత్తికొండ గ్రామాల్లో స్థలం దొరక్క అధికారులు, పాలకులు చేతులెత్తేశారు. కొద్ది రోజుల క్రితం చెన్నాయపాలెం, చిన్నఅగ్రహారం, పందిటివారిపాలెం గ్రామాల్లోనే డంపింగ్ యార్డుకు పనులు ప్రారంభించారు.

ప్రారంభించని గ్రామాలు

కోనంకి, పాతగణేశునిపాడు, బ్రాహ్మణపల్లి, కామేపల్లి, వీరాపురం, తుమ్మలచెరువు, కరాలపాడు, పెదఅగ్రహారం, జూలకల్లు గ్రామాల్లో పంచాయతీలకు చెందిన స్థలం లేకపోవడం, దాతలెవరూ స్థలాలు ఇవ్వకపోవడంతో నిధులు మంజూరైనా డంపింగ్ యార్డుల నిర్మాణం ఇంకా ప్రారంభించ లేదు.

స్థలాన్ని బట్టి నగదు

2వేలలోపు జనాభా ఉంటే రూ.3.50లక్షలు, 5వేల జనాభా ఉంటే రూ.5.50లక్షలు, 5వేల జనాభా దాటితే రూ.6లక్షలు మంజూరవుతున్నాయి. గ్రామ జనాభాను బట్టి 15సెంట్ల నుంచి 50 సెంట్లలో డంపింగ్ యార్డ్ నిర్మాణం జరుగుతుంది.

రైతుకు ఉపయోగం

గ్రామ పంచాయితీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు తక్కువ ధరకే కంపోస్ట్ ఎరువు అందుతుంది. ఈ ఎరువు వాడడం వల్ల పంటలపై చీడపీడలు ఆశించే అవకాశం ఉండదు.

ఊరికి ఉపకారం



ప్రతి గ్రామంలో డం పింగ్ యార్డు ఉండడం వల్ల ఊరు శుభ్రంగా ఉంటుంది. అంటురోగాలు ప్రబల కుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. కరాలపాడులో డంపింగ్ యార్డు నిర్మాణం త్వరగా ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

- కంపా వెంకటేశ్వర్లు



ఉపాధి దొరుకుతుంది



డంపింగ్ యార్డు నిర్మిస్తే ఉపాధి దొరుకుతుంది. కంపోస్టు ఎరువు తయారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. అధికారులు త్వరితగతిన అన్ని గ్రామాల్లో డంపింగ్‌యార్డు, కంపోస్టు ఎరువు తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయించాలి.

- బొమ్మిరెడ్డి బ్రహ్మానందం



ఉత్తమ పురస్కారం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరులోని పోలీసు పేరెడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ఉత్తమ అధికారిగా స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి షేక్ ఆరీఫ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. **(కారంపూడి)**

అవార్డు గ్రహీత వెంకటేశ్వరరెడ్డికి సన్మానం

నడికూడి మార్కెట్ యార్డు (దాచేపల్లి) : ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి మూలగుండ్ల వెంకటేశ్వరరెడ్డికి బుధవారం నడికూడి మార్కెట్ యార్డులో చైర్మన్ మునగా నిమ్మయ్య అధ్యక్షతన సన్మానం జరిగింది. అవార్డు గ్రహీత మాట్లాడుతూ, అవార్డు అందుకోవడంతో బరువుబాధ్యతలు మరింత పెరిగాయన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చైర్మన్ నిమ్మయ్య, వైస్ చైర్మన్ కృష్ణమూర్తి సహకారంతో యార్డులో మిర్చి వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. వ్యాపారులు, యార్డు సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ పుల్లయ్య, కోగంటి శివన్నారాయణ, యార్డు డైరక్టర్ వి.అమర్, సూపర్‌వైజర్లు బాలశౌరి, బోసుబాబు తదితరులు ఉన్నారు.



వెంకటేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్ నిమ్మయ్య, వైస్ చైర్మన్ కృష్ణమూర్తి తదితరులు

ఆధ్యాత్మిక చింతనలోనే ప్రశాంతత : పీఆర్కే

- చింతపల్లిలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ
- పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి, టీడీపీ నేతలు

చింతపల్లి(కారంపూడి): ఆధ్యాత్మిక చింతనలోనే ప్రశాంతత కలుగుతుందని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చింతపల్లిలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఆయన పాల్గొని, మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఫ్యాక్షనిజం రూపుమాసిపోయిందని, దానికి కారణం ప్రతి గ్రామంలో ప్రజలు ఆధ్యాత్మిక చింతన వైపు మరలడమేనని అన్నారు. అనంతరం పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొన్నారు. అనంతరం పీఆర్కే ఇటీవల రూ.5కోట్లతో నిర్మించిన జనార్థనస్వామి దేవాలయాన్ని సందర్శించి, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పంగులూరి రామకృష్ణయ్య, బొమ్మిన అల్లయ్య, షేక్ అక్బర్, బుర్రి రామగురవయ్య, కాచవరం అంకిరెడ్డి, మందాల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వర రెడ్డి,





గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అంజయ్య, తదితర నేతలు

చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తొలుత తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, నేత సొసైటీ అధ్యక్షుడు నేలపాటి రామారావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఉన్నం శంకర్ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ, గ్రామస్థుల సహకారంతో యాదవ సామాజిక వర్గంవారు ఈ దేవాలయాన్ని నిర్మించారని తెలిపారు. కార్యక్రమంలో నేతలు నేలపాటి శివయ్య, పంగులూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పంగులూరి సుందరావు, ఎంపీటీసీ లంకా నిర్మల, ఉన్నం నాగేశ్వరరావు, తదితర నేతలు పాల్గొన్నారు.

ఉన్నం హాస్పిటల్‌లో 'ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య'కు అనుమతి

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని ఉన్నం హాస్పటల్‌లో ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య పథకం కింద వైద్యసేవలందించేం దుకు అనుమతి లభించింది. పల్నాటి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న పిడుగురాళ్ల ఉన్నం హాస్పటల్‌లో అన్ని రకాల వ్యాధులకు చికిత్స, వ్యాధి నిర్థారణ చేయబడుతుందని డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు తెలిపారు. బుధవారం హాస్పటల్‌లో ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య పథకాన్ని ఉన్నం నరసింహారావు ప్రారంభించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి, వర్కింగ్ జర్నలిస్టులకు, ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ పథకాలకు ఇక్కడ చికిత్స చేస్తామని నాగమల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉన్నం దీపిక, యక్కల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. 30మంది చిన్నారులను పరీక్షించి, మందులు పంపిణీ చేసినట్టు ఆయుర్వేద వైద్యుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీజనల్‌వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

పిచ్చికుక్క స్వైర విహారం.. 8మందికి గాయాలు

బెల్లంకొండ: మండలంలోని మాచాయపాలెం గ్రామంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి, 8మందిని గాయపరిచింది. అందులో గ్రామానికి చెందిన ఏడుగురు, కొత్తపాలెం గ్రామానికి చెందిన ఒకరు ఉన్నారు. రెండు రోజుల నుంచి మాచాయపాలెం ఊరి చివర పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తున్నది. ఉదయాన్నే కొన్ని కుక్కలతో కలసి మాచాయపాలెం గ్రామంలోకి చేరి కనపడిన వారిని కరవడం ప్రారంభించింది. గమనించిన గ్రామస్థులు కుక్కలను ఊరి నుంచి తరిమివేశారు. గాయాలైనవారిని చంద్రాజుపాలెం పీహెచ్‌సీకి తరలించారు. వైద్యుడు ప్రసాద్ వ్యాక్సిన్ వేశారు.

తుమ్మలచెరువులో అగ్నిప్రమాదం



తుమ్మలచెరువు గ్రామంలో మంగళవారం అర్థరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. షేక్ మహ్మద్ వలి ఇల్లు పూర్తిగా దగ్ధమయింది. వలి పెళ్లిళ్లకు సంబంధించి స్టేజీ అలంకరణ చేసేందుకు వేరే ఊరు వెళ్లగా ఈ ప్రమాదం జరిగింది. సుమారు రూ.2లక్షలు విలువైన విద్యుత్, అలంకరణ సామగ్రి కాలిపోయాయి. వీఆర్వోలు హేమా, కాశయ్య ఘటనా స్థలాన్ని సందర్శించారు. **(పిడుగురాళ్లరూరల్)**

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘ కాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : *ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)*
- **విశాఖపట్నం** : *ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)*
- **బెంగళూరు** : *ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)*
- **ఢిల్లీ** : *ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)*
- **చెన్నై** : *ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)*
- **తిరుపతి** : *ఉదయం 7:55 (బుధవారం మినహా)*

18 మండలాల్లో 6.8 మి.మీ.వర్షపాతం

● **బొల్లాపల్లి మండలంలో అధికం**

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో బుధవారం ఉదయం 8 గంటల వరకు 18 మండలాల్లో 6.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. బొల్లాపల్లి మండలంలో అధికంగా 57 మి.మీ., తక్కువగా ఫిరంగిపురం మండలంలో 2 మిల్లీమీటర్ వంతున వర్షం కురిసింది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 16 తేదీ ఉదయం 8 గంటల వరకు 83 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 96.9 మి.మీ. కురిసి 17 శాతం ఎక్కువగా ఉంది. నూజెండ్ల, కారంపూడి, మాచవరం, భట్టిప్రోలు, దుగ్గిరాల, దుర్గి, గుంటూరు, కాకుమాను, ప్రత్తిపాడు, తాడికొండ, తాడేపల్లి, తుళ్లూరు, వట్టిచెరుకూరు మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురం మండలంలో 135 శాతం వర్షపాతం నమోదైంది.

యోగా కోర్సు నిర్వహణకు అవగాహన ఒప్పందం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఎమ్మెస్సీ యోగా కోర్సుకు సంబంధించి కోయంబత్తూరు వరల్డ్ కమ్యూనిటీ సెంటర్‌తో అవగాహన ఒప్పందాన్ని వర్సిటీ కుదుర్చుకుంది. వైస్‌చాన్సలర్ కార్యాలయంలో బుధవారం ఒప్పంద పత్రాలను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, వరల్డ్ కమ్యూనిటి సెంటర్ డైరెక్టర్ వి.రామ్మూర్తి పరస్పరం మార్చుకున్నారు. రెండేళ్ల వ్యవధిలో కోర్సులో 30 సీట్లు ఉన్నాయని, కోర్సులో ప్రవేశం, పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ల జారీ వంటి ప్రక్రియను ఏఎన్‌యూ, స్టడీ మెటీరియల్, బోధన, వేతనాలను కోయంబత్తూరు వరల్డ్ కమ్యూనిటీ సెంటర్ చెల్లించనుంది. ఈ మేరకు వర్సిటీ వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావుల సమక్షంలో అవగాహన ఒప్పందం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగ డీన్ ఆచార్య వై.కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ పాల్‌కుమార్, యోగా కోర్సు కో ఆర్డినేటర్ డి.సూర్యనారాయణ, కన్వీనర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూర విద్య పీజీ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మేలో జరిగిన ఎమ్మెస్సీ బోటనీ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ప్రతి పేపరుకు రూ.960 వంతున ఈనెల 29 లోగా చెల్లించాలన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ

మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వర్సిటీలో బుధవారం ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి వర్సిటీ ముఖద్వారం ఎదుట ఆచార్య నాగార్జునుడి విగ్రహం వద్దకు చేరి మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్‌కుమార్, డాక్టర్ జాన్సన్, ఇంజనీర్ సుబ్బారావులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, చెన్నకేశవులు, జయకర్, సురేష్, రాజన్న, మధు, లక్ష్మీనాయక్, మల్లికార్జున, శాంసన్, విద్యార్థులు రోషన్‌బాబు, సన్నిబాబు, బాల మద్దయ్య, ఆదిశేఖర్, పవన్, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములుకు పీహెచ్‌డీ ప్రదానం

వర్సిటీ జర్నలిజం విభాగంలో పరిశోధన గ్రంథం సమర్పించిన మద్దినేని శ్రీరాములుకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరిశోధన విభాగపు కోఆర్డినేటర్ ఆచార్య రత్నషీలామణి తెలిపారు. పరిశోధన పర్యవేక్షకులుగా జర్నలిజం విభాగ కో ఆర్డినేటర్ జి.అనిత వ్యవహరించారన్నారు.

ఐసీఎస్ ఫెలోషిప్‌కు సునీల్‌కుమార్ ఎంపిక

వర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఫొటోగ్రాఫర్ జి.సునీల్‌కుమార్‌కు మరో అరుదైన గుర్తింపు లభించింది. యూఎస్‌ఏకు చెందిన ఇమేజ్ కాలాజ్ సొసైటీ ఇంటర్నేషనల్ సంస్థ అత్యుత్తమ ఫెలోషిప్‌ను ప్రకటించింది. గ్రామీణ, గిరిజన జీవన విధానాన్ని ప్రతిబింబించేలా తన ఫొటోలను ఐసీఎస్‌కు సునీల్‌కుమార్ అందజేయగా ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా వర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు సునీల్‌కుమార్‌ను అభినందించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	82.00,89.00,99.00
చికెన్ విత్ స్కిన్	158.00
చికెన్ స్కిన్‌లెస్	168.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	78.00
రిటైల్ లైవ్	92.00
విత్‌స్కిన్	129.00
స్కిన్‌లెస్	152.00



జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 33 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 25 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 31-24, తెనాలి 33-25, మాచర్ల 31-24, బాపట్ల 33-26, నరసరావుపేట 33-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి గురువారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 28, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 20, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 24, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 23, రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 31 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.40 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం బుధవారం నాటికి 500.40 అడుగులు ఉంది. ఇది 115.94 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 450 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 641 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 641 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 779.10 అడుగులు ఉంది. ఇది 20.04 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీ ఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామని పేర్కొన్నారు.

పులిచింతలలో 3.54 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 3.54 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. ఎగువ నుంచి 1686 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు. .

పశ్చిమ డెల్టాకు 4,014 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల :కృష్ణా పశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి బుధవారం 4014 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 10.7 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవల్ చానల్‌కు 160 క్యూసెక్కులు, తూర్పు కాల్వకు 353 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 133 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 352 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 749 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 1350 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

56,912 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం 57,020 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 56,912 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 22,900 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో బుధవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్టంగా రూ. 1,500, గరిష్టంగా రూ. 8,000, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,800, రూ. 11,000, తెల్లకాయలు రూ. 800, రూ. 4,600, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,200, రూ. 8,100, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 4,000, రూ. 12,000, ఏసీ తెల్లకాయలు రూ. 1,300, రూ. 3,500 ధర లభించినట్లు తెలిపారు.

252 బస్తాల పసుపు కొనుగోలు

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్‌లో బుధవారం ఈనాం ద్వారా 252 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాకు కనిష్ట ధర రూ.3900, గరిష్ట ధర రూ.6500, మోడల్ ధర రూ.6500 పలికాయి. కాయ క్వింటాకు కనిష్ట ధర రూ.5300, గరిష్ట ధర రూ.6500, మోడల్ ధర రూ.6400 పలికాయి.

పదోన్నతుల రగడ

- ఎయిడెడ్ స్కూల్స్‌లో నిబంధనలకు తిలోదకాలు
- భారీగా చేతులు మారుతున్న నగదు
- రోస్టర్, సీనియార్టీ జాబితా నిల్... పోస్టులు బ్లాక్
- ఎస్ఆర్‌లు తనిఖీ పేరుతో విద్యాశాఖలోనూ వసూళ్లు?

గుంటూరు (విద్య): జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతుల వ్యవహారం తీవ్రస్థాయిలో విమర్శలకు దారి తీస్తోంది. ఇష్టారాజ్యంగా పదోన్నతులు కల్పించడం, సీనియార్టీ జాబితా విడుదల చేయకపోవడం, పోస్టులు బ్లాక్ చేయడం వంటి ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రభుత్వం రాష్ట్రంలోని ఎయిడెడ్ స్కూల్స్‌లో పదోన్నతుల కోసం ఇప్పటికే జీవో జారీచేసింది. దీని ప్రకారం జిల్లాలోని దాదాపు 70పైగా ఉన్న ఎయిడెడ్ స్కూల్స్ ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్స్‌గా, స్కూల్ అసిస్టెంట్స్‌కు అసిస్టెంట్ హెచ్ఎం, హెచ్ఎంలుగా పదోన్నతులు రానున్నాయి. ఒక్కో స్కూల్‌లో సగటున 15 మంది ఉంటే వారిలో కనీసం అయిదుగురు పదోన్నతుల జాబితాలో ఉంటున్నారు. దాదాపు 300 మందికి పదోన్నతులు వస్తాయని అంచ నా. సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాల్సి ఉంది. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శక సూత్రాలను ఎయిడెడ్ యాజమాన్యం తుంగలో తొక్కుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పదోన్నతుల విషయంలో కనీస నిబంధన లు పాటించడం లేదని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ముందుగా రోస్టర్ ప్రకారం సీనియార్టీ జాబితా విడుదల చేయాలి. తరువాత అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వా లి. ఈ నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరు నగరంలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని ఇప్పటికే ఆర్జేడీ కేవీ శ్రీనివాసులురెడ్డికి ఫిర్యాదులు అందాయి. నగరంలోని ఓ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని గుండె ఆపరేషన్ జరిగినా పట్టించుకోకుండా మారు మూల ప్రాంతంలోని స్కూల్స్‌కు పదోన్నతి ఇచ్చి పంపారు. దీంతోపాటు కొన్ని పోస్టులు బ్లాక్‌చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా పోస్టులను భారీమొత్తంలో విక్రయించుకోవాలని ఎయిడెడ్ యాజమాన్యం చూస్తోందని వాదనలు ఉన్నా యి. దీంతో ఆర్జేడీ అన్ని స్కూల్స్‌కు సంబంధించిన సీనియార్టీ జాబితాను రోస్టర్ ప్రకారం తయారుచేయించి తరువాత పదోన్నతులు కల్పించాలని ఆదేశాలు జారీచేశారు. ఎక్కడైనా ఫిర్యాదులు ఉంటే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే పదోన్నతులు ఇచ్చిన స్కూల్స్ వివరాలు సేకరించి అందజేయాలని డీఈవో, డీవైఈవోలకు ఆదేశాలు జారీచేశారు.

పదోన్నతుల్లో మామూళ్ల పర్వం

పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు యాజమాన్యానికి భారీమొత్తంలో మామూళ్లు ముట్టచెబుతున్నారు. ఎంతోకాలంగా పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు ఇది మంచి అవకాశం కావడంతో వారు కూడా యాజమాన్యం చెప్పినంత ఇచ్చుకోవాల్సి వస్తోంది. పదోన్నతి వస్తే జీతం స్కేల్ పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తోం ది. స్కూల్ డెవలప్‌మెంట్ అనే పేరుతో కొన్ని యాజమాన్యాలు ఈ మామూళ్లకు తెరతీశాయి.

ఎస్ఆర్ తనిఖీలకు డబ్బులు ఇవ్వాల్సిందే....

ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేసే ఉపాధ్యాయులు ఎస్ఆర్ (సర్వీస్ రిజిస్టర్) తనిఖీలకు విద్యాశాఖలోని కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కో ఎస్ఆర్‌కు రూ.7వేల నుంచి రూ. 10 వేలకు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో విద్యాశాఖలో ఓ కీలక ఉద్యోగి మధ్యవర్తిగా ఉంటూ వసూలు చేస్తున్నారు. ఎవరైనా ఇవ్వనని మొండికేస్తే వారికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు సమాచారం. 'మీకు జీతాలు బిల్లులు, ఇతర బిల్లు లు మంజూరు చేసేది ప్రభుత్వమే అవన్నీ రేపు మా వద్దకు వస్తాయి. అప్పుడు ఏదైనా తేడా వస్తే భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది' అని బెదిరిస్తున్నట్లు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.



రిసెప్షన్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జేసీ శుక్ల

ఎమ్మెల్యే జీవీ తనయుని వివాహ రిసెప్షన్‌కు భారీ ఏర్పాట్లు

- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించిన జేసీ శుక్ల

వినుకొండ : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుని వివాహం గుంటూరులో బుధవారం అంగరంగవైభవంగా జరిగింది. వివాహం అనంతరం శుక్రవారం వినుకొండ పట్టణంలోని లయోలా హైస్కూల్ గ్రౌండ్‌లో వివాహ రిసెప్షన్‌కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం వచ్చినా ఇబ్బంది కలగకుండా ఉండేందుకు భారీ షెడ్‌లను ఇప్పటికే నిర్మించారు. వివాహం అనంతరం బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పట్టణంలోని లయోలా హైస్కూల్ పాఠశాలకు విచ్చేసి రిసెప్షన్ ప్రాంగణంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి సుజనాచౌదరి, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు హాజరుకానున్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి హాజరుకానుండటంతో జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల బుధవారం లయోలా హైస్కూల్ ప్రాంగణంలోని హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రిసెప్షన్ వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ పెద్దసంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా కోరారు.

పల్నాడు ప్రాంతాభివృద్ధికి పాత్రికేయులు కృషి చేయాలి

శాసనసభ్యుడు రామకృష్ణారెడ్డి

మాచర్ల రూరల్: పల్నాడు ప్రాంతాభివృద్ధికి పాత్రికేయులు కృషి చేయాలని శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని బీఎస్సార్ కల్యా ణ మండపంలో జరిగిన ఏపీయూడబ్ల్యూజె 60వ వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పల్నాడు ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడిందని, ప్రజాప్రతినిధులతో పాటు పాత్రికేయులు కూడా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నిదిన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలు ఉన్నప్పటికీ ఒక్క టిగా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలోని పాత్రికేయులకు స్థలం మంజూరు చేయడంతోపాటు గృహ నిర్మాణానికి రుణా లు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజె నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే





వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే నరేంద్ర దంపతులు, స్పీకర్ కోడెల శివప్రసాదరావు, విజ్ఞాన్ రత్తయ్య



సినీ నటుడు సుమన్, కేసన

అంగరంగ వైభవంగా ఆంజనేయులు తనయుడి వివాహం

హాజరైన స్పీకర్ కోడెల, లోకేష్, పలువురు మంత్రులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ బాబు వివాహం నగరానికి చెందిన వ్యాపారవేత్త సూర్యదేవర మధుసూదనరావు కుమార్తె దేవిమౌనికతో అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం స్థానిక రింగురోడ్డులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో నూతన వధూవరులు మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు నారా లోకేష్, దేవినేని ఉమామహేశ్వరరావు, అచ్చన్నాయుడు, కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, పితాని సత్యన్నారాయణ, పరిటాల సునీత, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు, కేఎస్ జవహర్, ఎంపీలు కేశినేని నాని, కొనకళ్ల నారాయణ, రాయపాటి సాంబశివరావు, ఎమ్మెల్సీలు కరణం బలరాం, టీడీ జనార్ధన్, ఏఎస్ రామకృష్ణ, అన్నం సతీష్ ప్రభాకర్, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామ్మోహన్, పీతల సుజాత, రావెల కిశోర్‌బాబు, తెనాలి శ్రావణ్ కుమార్, అనగాని సత్యప్రసాద్, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ సాయిబాబు, వర్ల రామయ్య, మహిళ కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఫుడ్ కమిషన్ చైర్మన్ జే ఆర్ పుష్పరాజ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కలెక్టర్ కోన శశిధర్, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.





వధూవరులతో మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యే అనగాని, ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్



ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



భాష్యం రామకృష్ణ..



హోంమంత్రి చినరాజప్ప



దర్శకుడు క్రిష్



మంత్రులు అచ్చెన్నాయుడు, దేవినేని ఉమ



శివశక్తి గ్రూప్ కంపెనీస్ ఎండీ నందిగం శ్రీనివాసరావు



కార్మికులతో కలిసి లోపలికి వస్తున్న ఎమ్మెల్యే మోదుగుల, కేఎస్ లక్ష్మణరావు

జూట్‌మిల్.. పునఃప్రారంభం

● అరవై మందితో తొలి షిఫ్ట్ ప్రారంభం

గుంటూరు (పాతగుంటూరు): కోస్తా జిల్లాలోనే అతిపెద్ద జూట్ రంగ పరిశ్రమ గుంటూరులోని బజరంగ్ జూట్‌మిల్ రెండేళ్ల ముప్పై రోజుల తర్వాత బుధవారం అరవై మందితో తొలి షిఫ్ట్ ప్రారంభమైంది. దశలవారీగా షిఫ్ట్‌లు పెరగనున్నాయని అధికారులు తెలిపారు. విధుల్లో చేరిన కార్మికులు నార తడిపి మండి కడుతున్నారు. మిగతా వారిని దశల వారీగా తీసుకుంటామన్నారు. ముందుగా పాత కార్మికులకు ప్రాధాన్యం ఇస్తామని, అవసరాన్ని బట్టి కొత్తవారిని తీసుకుంటామన్నారు. ఉదయం ఆరుగంటలకు కార్మికులు అధికారులతో పాటు పశ్చిమ శాసనసభ్యులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ లక్ష్మణరావు, జూట్‌మిల్ పరిరక్షణ కమిటీ సభ్యులు జూట్‌మిల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మోదుగుల మాట్లాడుతూ రెండేళ్ల నిరీక్షణ తర్వాత మిల్లుగేట్లు తెరుచుకున్నాయన్నారు. కార్మికులు పరిరక్షణ కమిటీ వారు చేసిన కృషి ఫలించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కార్మికులకు నష్టం జరగదన్నారు. కార్మికులు ఆనందోత్సాహంతో జూట్‌మిల్ గేట్ వెలుపల టపాసులు కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, సీపీఎం నాయకులు భావన్నారాయణ, పాండురంగ, యాజమాన్యం దావు గోపాల్, బ్రిజ్‌గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో క్రీడల శిక్షణ కేంద్రం


- నేడు అకాడమీని ప్రారంభించనున్న డాక్టర్ కోడెల, కొల్లు రవీంద్ర
- తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో శిక్షణ
- 40 మంది క్రీడాకారులకు ప్రవేశం



15

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు

గురువారం 17 ఆగస్టు 2017 | 20 | ★★★★

పోలీస్.. భేష్

- పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కేరాఫ్ మంగళగిరి
- అత్యాధునికంగా.. అద్భుతంగా నిర్మాణం
- డీజీపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

7



డీజీపీ కార్యాలయంలో చంద్రబాబు

మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో అత్యంత ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ భవన సముదాయాన్ని సీఎం చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ నవ్యాంధ్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను అద్భుతంగా, చూడ ముచ్చటైన రీతిలో నిర్మించారని, రాజధాని అమరావతిలో ఏర్పాటుకానున్న మిగతా ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కూడా ఇదే రీతిలో నిర్మించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవం సందర్భంగా పోలీసుశాఖ చేపట్టిన పలు విన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. మరో వైపు రాజధాని ప్రాంతంలోని యర్రబాలెం గ్రామంలో ఇండో-యూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌సిటీకి భూమి పూజ కార్యక్రమాన్ని సీఎం విజయ వాడ నుంచి రిమోట్ కంట్రోలు ద్వారా నిర్వహించారు.

యర్రబాలెంలో.. హెల్త్‌సిటీ

8



- విజయవాడ నుంచి రిమోట్ కంట్రోల్‌తో శిలాఫలకం ప్రారంభం

చిన్నారి చిరునవ్వులు.. జనం కేరింతలు





గుంటూరు జీజీహెచ్‌లో బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

- బోరు బావి నుంచి సురక్షితంగా బయటపడిన బాలుడు
- తెల్లవారు జామున 2.40కు ఆపరేషన్ సక్సెస్
- 11 గంటల తరువాత చిరునవ్వులతో అమ్మఒడికి చిన్నారి
- అధికారులు, పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఉమ్మడి కృషి సఫలం
- ఎప్పటికప్పుడు వివరాలు సేకరించిన సీఎం చంద్రబాబు

3

ఆద్యంతం ఉత్కంఠ... ఎవరి ముఖం చూసినా ఒకటే ఆందోళన... ఎలాగైనా ఆ చిన్నారి ప్రాణాలతో బయట పడితేచాలనే భావోద్వేగం... తల్లి దండ్రుల రోదనలు... అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఎవరి ప్రయత్నా ల్లో వారు... వెరసి 11 గంటలు జరిగిన రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. చిన్నారి చంద్రశేఖర్ మృత్యుంజయుడయ్యాడు. బోరు బావి నుంచి చిరునవ్వుతో బయటపడిన అతడిని చూసి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది అప్పటివరకు పడిన శ్రమను మరిచి హర్షధ్వానాలు చేశారు.



చిన్నారి చందూను గాల్లోకి ఎత్తేశాను..

- జీవితంలో మరిచిపోలేని సంఘటన ఇది
- ఆంధ్రజ్యోతితో కలెక్టర్ శశిధర్

6



పదోన్నతుల రగడ

- ఎయిడెడ్ స్కూల్స్‌లో నిబంధనలకు తిలోదకాలు
- చేతులు మారుతున్న నగదు
- రోస్టర్, సీనియార్టీ జాబితా నిల్... పోస్టులు బ్లాక్
- ఎస్ఆర్‌లు తనిఖీ పేరుతో విద్యాశాఖలోనూ వసూళ్లు?

19

జూట్‌మిల్.. పునఃప్రారంభం

- అరవై మందితో తొలి షిఫ్ట్ ప్రారంభం
- ఆనందోత్సాహాల్లో కార్మికులు

20

2 స్టాంకు మాత్రమ

ఆంధ్రజ్యోతి | చిలకలూరిపేట | 16 | గుంటూరు । గురువారం 17 ఆగస్టు 2017
చిలకలూరిపేట I యడ్లపాడు I నాదెండ్ల

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామగ్రి పంపిణీ

తిమ్మాపురం(యడ్లపాడు) : మండలంలోని తిమ్మాపురంలో 5 అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వంటసామగ్రిని సర్పంచి ఎలికా రాఘవులు బుధవా రం అందజేశారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేల విలువైన సామగ్రిని కొనుగోలు చేసి అందించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ రూ.30 వేల పంచాయతీ నిధులను వెచ్చించి గ్రామంలోని 5 అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని పంపిణీచేసినట్లు తెలిపారు. పంచాయతీవారు అందజేసిన సామగ్రిని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి షేక్ జాకీర్‌హుస్సేన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలకు చెక్

ఆన్‌లైన్‌లో తల్లి, బిడ్డ వివరాల నమోదు

చిలకలూరిపేట టౌన్ : మాతా, శివువులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో అందజేస్తున్న ఆరోగ్యకార్డులు వారి సంరక్షణకి ఎంతగానో దోహదపడుతున్నాయి. బాలింతలు, గర్భిణులు, నవజాత శిశువులకు ఆన్‌లైన్ సమాచారం ద్వారా రాష్ట్రంలోని ఏ వైద్యశాల నుంచైనా వైద్యసాయం అందేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ పథకం గ్రామాల్లో మహిళలకు ఎంతో ఉపయోగపడనుంది. గర్భిణులు వైద్యానికి ఇతర ప్రాంతాలకు వెళ్లినా సేవలు పొందేందుంకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. దీనిలో భాగంగా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వం ట్యాబులు అందజేసింది. ఈ సిబ్బంది క్షేత్రస్థాయిలో గర్భిణులకు సంబంధించిన సమాచారం సేకరించి మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేస్తారు. ఈ వివరాలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తమవుతాయి. ప్రతి గర్భిణి, బాలింత, శిశువు వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు కావలసి ఉంది. ఈ నేపథ్యంలో నూరుశాతం ఆన్‌లైన్ నమోదును పూర్తి చేయాలని వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు.



అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు

ఆరోగ్య సమాచారం ఇలా..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప కేంద్రాల్లో ఉండే ఆరోగ్య కార్యకర్తలు మూడు నెలలు నిండిన గర్భిణుల వివరాలు నమోదు చేస్తారు. వారికి నాలుగు దశలుగా ఆరోగ్య పరీక్షల తేదీలను ముందుగానే ఇస్తారు. ఆ ప్రకారం వారి రక్తం గ్రూపు, దీర్ఘకాలిక వ్యాధులు, రక్తప్రసరణ వంటి ఇతర ఆరోగ్య సమస్యల వివరాలు సేకరించి ఉంచుతారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం త్వాత బిడ్డకు ఐదేళ్ల వయసు వచ్చే వరకు ఇవ్వవలసిన టీకాలు ఏఏ తేదీల్లో ఇవ్వాలో ఆన్‌లైన్ కార్డు ద్వారా ట్యాబులో నమోదు చేస్తారు. మాతా, శిశువుకు ఒక సంఖ్య కేటాయిస్తారు. ఇంటర్నెట్ ద్వారా సమాచారం రాష్ట్ర వైద్యశాఖ కమిషనర్‌కు అనుసంధానమవుతుంది.

సేవలు ఇలా..

గర్భిణులకు వైద్య పరీక్షలు అందించే సమయంలో వైద్య నిపుణులతో మాట్లాడి వారి సూచనలు, సలహాలు తీసుకునే అవకాశం ఉంది. ఆరోగ్య సంక్షేమ పథకాల నుంచి వచ్చే నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తే లబ్ధిదారులకు పథకాలు నేరుగా చేరతాయి. జియో ట్యాగింగ్ చేసిన ట్యాబుల ద్వారా టెలి మెడిసిన్ విధానం ఉంటుంది. కైజలా యాప్ నుంచి క్షేత్రస్థాయిలో వైద్యాధికారులకు సమాచారం ఇవ్వడానికి, మాట్లాడటానికి వీలుంటుంది. మాతా శిశు సంరక్షణ కార్డుతో జననీ సురక్ష నిధుల స్వాహాకు అవకాశం లేకుండా ఉంటుంది. వారికి వచ్చే వివిధ పథకాలు దారి మళ్లకుండా ఉంటాయి.

ఏ ప్రాంతం నుంచైనా చికిత్స

నూతన సాంకేతిక విధానం వల్ల రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆస్పత్రి నుంచైనా చికిత్స పొందవచ్చు. ఇతర రాష్ట్రాల్లో బంధువులు ఉంటే అక్కడకు వెళితే అన్ని రకాల చికిత్సలు చేయించుకోవచ్చు. వారికి ఇచ్చే ఐడీ కార్డు నెంబరు ట్యాబ్‌లో క్లిక్ చేస్తే వివరాలు వస్తాయి. ఈ విధానం వల్ల చాలా వరకు మాతా శిశు మరణాలను నివారించవచ్చు.

- గోపినాయక్,ప్రాథమిక వైద్యాధికారి

రెవెన్యూ గ్రామసభలు ప్రారంభం

తిమ్మాపురం (యడ్లపాడు) : రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం మండలంలోని తిమ్మాపురంలో బుధవారం ప్రారంభమయ్యాయి. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో తహసీల్దార్ రాగి రామాంజనేయులు పాల్గొని రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం గురించి వివరించారు. ప్రతి సర్వే నెంబరు వారీగా ఆర్ఎస్ఆర్ విస్తీర్ణంతో వెబ్‌ల్యాండ్‌లో సరిచేయడం, హక్కుదారుల పేర్లను నమోదు చేయడం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. చుక్కల భూములకు సంబంధించి ఫారం-3లో దరఖాస్తు అందించాలన్నారు. ఈ - పట్టాదార్ పాసుపుస్తకం, టైటిల్ డీడ్‌లను మీసేవ ద్వారా ఎలా పొందాలి, ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్నవారు అర్జీలను ఎలా ధాఖలు చేయాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు, ఎరువులు పొందేందుకు ప్రతి రైతు వెబ్‌ల్యాండ్‌నందు ఆధార్, ఫోన్ నెంబర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సల్మాన్, వీఆర్వో ఏసోబు, సర్పంచి రాఘవులు, రైతులు పాల్గొన్నారు.



రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామాంజనేయులు

నేడు మానుకొండవారిపాలెంలో సదస్సు

చిలకలూరిపేట టౌన్: రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మానుకొండవారిపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద జరగనున్న ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

చిలకలూరిపేటలో చోరీ

● 6 సవర్ల బంగారు ఆభరణాల అపహరణ

చిలకలూరిపేట టౌన్ : చిలకలూరిపేట పట్టణం మద్దినగర్‌లోని ఓ ఇంట్లో చోరీ జరిగిన విషయం బుధవారం రాత్రి వెలుగు చూసింది. అర్బన్ సీఐ బి.సురేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం మద్దినగర్ చాణక్య పబ్లిక్‌స్కూల్ ఎదురు వీధికి చెందిన గోనుగుంట్ల సత్యన్నారాయణ కంటి శస్త్ర చికిత్స నిమిత్తం తన కుటుంబ సభ్యులతో కలసి వారంరోజుల క్రితం గుంటూరు వెళ్లాడు. బుధవారం రాత్రి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండడం గమనించాడు. ఆందోళనతో ఇంటిలోపలికి వెళ్లి చూడగా బీరువా తాళాలు తెరిచి ఉండడం కనిపించింది. బీరువాలో దాచి ఉంచిన సుమారు 6సవర్ల బంగారు ఆభరణాలు చోరీ కి గురైనట్లు గుర్తించాడు. ఈ మేరకు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ బి సురేష్‌బాబు సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తిమ్మాపురం ఎంపీటీసీ దిబ్బయ్య మృతి

యడ్లపాడు : మండలంలోని తిమ్మాపురం-2 ఎంపీటీసీ పుల్లగూర దిబ్బయ్య (27) అనారోగ్యంతో మృతి చెందాడు. 20 రోజుల క్రితం దిబ్బయ్య తల నొప్పితో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అవివాహితుడైన దిబ్బయ్య చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దిబ్బయ్యకు తండ్రి కనకరాజు తల్లి జోస్పేలమ్మ, ఐదుగురు అక్కలు ఉన్నారు. దిబ్బయ్య మృతదేహాన్ని పలువురు టీడీ పీ నాయకులు, అధికారులు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, కార్యదర్శి సునీల్, తిమ్మాపురం గ్రామాభ్యుదయకమిటీ అధ్యక్షుడు పావులూరి శ్రీనివాసరావు, సర్పంచి ఎలికా రాఘవులు, పలువురు ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తహసీల్దార్ రాగి రామాంజనేయులు, ఆర్ఐ సల్మాన్ ఉన్నారు.



ఎంపీటీసీ మృతదేహాన్ని సందర్శించిన తహసీల్దార్ రామాంజనేయులు, వృత్తంలో పుల్లగూర దిబ్బయ్య (ఫైల్‌ఫోటో)

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

చిలకలూరిపేట అర్బన్ : మున్సిపల్ టీచర్ల సమస్యలు, పాఠశాలల సమస్యలు పరిష్కారం కోరుతూ గురువారం మున్సిపల్ పరిపాలనాధికారి కార్యాలయం (డీఎంఏ) ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు పి.శ్రీనివాసరావు కోరారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలను కొనసాగించాలని ప్రధానమైన డిమాండ్‌తో ఈ ధర్నా చేపడుతున్నట్టు చెప్పారు. పాఠశాలలలో అప్‌గ్రేడ్ అయిన పండిట్, పీఈటీ పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కె అనిల్‌కుమార్, వి అక్కయ్య, ఎం కోటేశ్వరరావు, ఐ అంకమ్మరావు, బాలునాయక్, శ్రీనివాసరావు, సాగర్‌బాబు, ఏడుకొండలు, వెంకటస్వామి, శివరామకృష్ణ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి.శ్రీనివాసరావు తదితరులు

కళాకారులను, పెద్దలను గౌరవించాలి

యడ్లపాడు : కళాకారులను, వృద్దులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వైసీపీ మండల అధ్యక్షుడు కల్లూరి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కారుచోలరోడ్డులోని ఎస్సీకాలనీలో మంగళవారం రాత్రి న్యూబ్రిడ్జి ఫౌండేషన్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో కళాకారులకు సత్కారం, వృద్ధులకు, విద్యార్థులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయ్‌కుమార్ మాట్లాడుతూ తోటివారికి స్ఫూర్తినిచ్చేలా ప్రతి ఏటా ఆగష్టు 15న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు సుభాని తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	:	9849904026
ఎంపీడీవో	:	9849903371
మండల వ్యవసాయాధికారి	:	8886614172
మండల విద్యాధికారి	:	9440240602
యడ్లపాడు ఎస్ఐ	:	9440796256
పోలీస్‌స్టేషన్	:	08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	:	9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	:	9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	:	9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	:	9441479789

చిలకలూరి పేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.54, వంకాయ- రూ.32, బెండకాయలు- రూ.20, పచ్చిమిర్చి- రూ.30, కాకరకాయలు - రూ.32, బీరకాయలు - రూ.16, దొండకాయలు - రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.28, పెద్దచిక్కుళ్లు -రూ.40, దోసకాయలు -రూ.24, పొట్లకాయ- 1రూ.10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.8, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.70, క్యాబేజి- రూ.20, క్యాలీఫ్లవర్- రూ.38, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.36, ఉల్లిపాయలు - రూ.33

సీఐ శోభన్‌బాబుకు అభినందనలు

చిలకలూరిపేట : మంత్రి అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ల నుంచి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న రూరల్ సీఐ యు శోభన్‌బాబును బుధవారం పలువురు ప్రముఖులు అభినందించారు. అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు, అర్బన్, రూరల్ ఎస్‌ఐలు, మున్సిపల్ చైర్‌పర్సన్ చెంచుకుమారి, మద్ది వెంకట అప్పారావు, జవ్వాజి మదన్, ముద్దన నాగేశ్వరరావు, పూసపాటి బాలాజి సీఐని అభినందించిన వారిలో ఉన్నారు.


సీఐ శోభన్‌బాబును అభినందిస్తున్న మద్ది వెంకట అప్పారావు

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- 17వవార్డులో మున్సిపల్ డిస్పెన్సరీ ప్రారంభం


డిస్పెన్సరీని ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట టౌన్ : పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని 17వ వార్డులో రూ.30 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించిన గంజి చెంచుకుమారి మున్సిపల్ డిస్పెన్సరీ భవనాన్ని మంత్రి పుల్లారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండేది కాదన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి పారదర్శకంగా సేవలు అందిస్తున్నామన్నారు. తల్లీ, బిడ్డల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పిల్లలకు, గర్భిణులకు ప్రత్యేక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇక పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. 17వ వార్డులోని మున్సిపల్ డిస్పెన్సరీ గతంలో ఎంతో మందికి వైద్యసేవలు అందించిందన్నారు. కాలక్రమం లో ఈ డిస్పెన్సరీలో వైద్యులు లేకపోవడంతో చుట్టు ప్రక్కల 5 వార్డులకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో డిస్పెన్సరీకి పూర్వవైభవం తెచ్చేందుకు భవనం నిర్మించి సీనియర్ వైద్యుణ్ణి నియమించి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చామన్నారు. డిస్పెన్సరీ సేవలను సద్వినియోగించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి మాట్లాడుతూ ఐదు వార్డుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంత్రి ప్రత్తిపాటి డిస్పెన్సరీ భవనం ఏర్పాటుకు కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, మున్సిపల్ డీఈ శ్రీనివాసరెడ్డి, మేనేజర్ అమర్‌నాథ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహమాన్, పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహమాన్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, అవ్వారు బసవయ్య, 17వ వార్డు కౌన్సిలర్ నాయుడువాసు, మేకపోతుల కోటేశ్వరమ్మ, మేకపోతుల ధనమ్మ, కోఆప్షన్ సభ్యులు బూరుగపల్లి రామకృష్ణ, కౌన్సిలర్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ స్కౌట్ మాస్టర్‌గా దావూద్


ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి అవార్డు అందుకుంటున్న షేక్ దావూద్

చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ దావూద్ ఉత్తమ స్కౌట్ మాస్టర్‌గా అవార్డును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ శశిధర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. 2005 నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్న దావూద్‌కు ఈ అవార్డు రావడంపై పాఠశాల హెచ్‌ఎం డి.దనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సాతులూరు (నాదెండ్ల) : మండలంలోని సాతులూరులో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాయలంలో బుధవారం మహిళలు సామూహిక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమిలో భాగంగా మూడో రోజున కూడా 108 మంది మహిళలు పూజల్లో పాల్గొని 108 రకాల ప్రసాదాలను దేవతామూర్తులకు నివేదించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఐనవోలు రాధ, కుటుంబసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నీతి కథల పోటీల్లో విజేతలకు బహుమతులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం ఉప్పలపాటి

చిలకలూరిపేట అర్బన్ : పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం ఆర్వీఎస్‌సీవీఎస్ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన నీతి కథల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలు పి.పూజ, ఎస్‌ఎన్ మస్తాన్, షేక్ గౌషాలకు ఈ బహుమతులను హెచ్‌ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి పోటీలను విద్యాశాఖ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి నీతి కథలను చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర హరిప్రసాద్, రామచంద్రమౌళి పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూశాఖ

చిలకలూరిపేట టౌన్ : రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చిన్నవెంకయ్య తెలిపారు. బుధవారం మండలంలోని వేలూరు, కుక్కపల్లివారిపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సును న్విహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అడంగళ్‌లో మార్పులు, చేర్పులు, చుక్కల భూముల వివరాలు, సర్వే అర్జీలు, సెక్షన్ 22ఏ క్రింద పొందుపరచిన ప్రభుత్వ భూముల వివరాల మార్పులకోసం, మీకోసం మీభూమి, మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను ఈ కార్యక్రమంలో పరిష్కరిస్తామన్నారు. రైతుల రుణ అర్హత కార్డులను పంపిణీ చేయడంతోపాటు రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులను కూడా స్వీకరిస్తామన్నారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. వేలూరులో 6, కుక్కపల్లివారిపాలెంలో 2 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్, వీఆర్వో కె.జగన్ పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు

నాదెండ్ల : మండలంలోని గణపవరం - లింగంగుంట్ల రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. గత ఏడాది భారీ వర్షాలు కురిసిన సమయంలో కుప్పగంజి వాగు వరద నీటితోపాటు పొలాల నుంచి వచ్చిన వర్షపు నీటితో ఆ రహదారి పలు ప్రాంతాల్లో కోతకు గురయ్యింది. అధికారులు ఈ రహదారికి కొన్ని ప్రాంతాల్లో మట్టిపోసి తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. అయితే కల్వర్టులు ఉన్న ప్రాంతాల్లో ఏర్పడిన గొయ్యిలను మాత్రం పూడ్చలేదు. దీనితో ఆ రహదారిలో ప్రయాణించే రైతులు ప్రమాదం జరగకుండా ముళ్ల కంచెను గొయ్యిపై వేశారు. రాత్రి వేళల్లో వాహనదారులు ఆదమరచి ప్రయాణిస్తే మాత్రం ప్రమాదానికి గురి కావలసిందేనని గణపవరం గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.


గణపవరం-లింగంగుంట్ల రోడ్డులో కల్వర్టు వద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉన్న చిత్రం

డిస్పెన్సరీ సేవలను సద్వినియోగించుకోవాలి


ప్రత్తిపాటి వెంకటకుమారిని సత్కరిస్తున్న 17వవార్డు ప్రజలు

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని 17వవార్డులో ఏర్పాటు చేసిన మున్సిపల్ డిస్పెన్సరీ సేవలను సద్వినియోగించుకోవాలని మంత్రి ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి తెలిపారు. బుధవారం సాయంత్రం వెంకటకుమారి డిస్పెన్సరీని పరిశీలించారు. డిస్పెన్సరీ భవన నిర్మాణానికి సహకరించిన వెంకట కుమారిని స్థానికులు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, కమిషనర్ నామా కనకారావు, ఎం.రాజేష్‌నాయుడు, విష్ణునాయక్ తదితరులు ఉన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు


సాతులూరులో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ మేడూరి శిరీష

నాదెండ్ల : రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మేడూరి శిరీష పేర్కొన్నారు. మండలంలోని సాతులూరులో బుధవారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అడంగల్, పాసు పుస్తకాలు తదితర పొరపాట్లను సరిదిద్దుకోవడంతోపాటు ఆధార్ సవరణలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు అర్జీలను స్వీకరించారు. సమావేశంలో వీఆర్వో యలమంద, రైతులు పాల్గొన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

యడ్లపాడు : యడ్లపాడు ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన నిర్వహిస్తున్న బెల్టుషాపుపై ఎక్సైజ్ సీఐ బి.లత ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న షేక్ ఖాసింపీరాను అదుపులోకి తీసుకుని అతని నుంచి 9 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఖాసిపీరాను చిలకలూరిపేటలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు సీఐ తెలిపారు.

కొండూరు, నిండుజర్ల పాఠశాలల్లో నోట్ పుస్తకాల పంపిణీ

అచ్చంపేట : మండలంలోని కొండూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోను, నిండుజర్ల యూపీ పాఠశాలలోను రాజీవ్‌గాంధీ ఎక్స్‌లెన్సీ అవార్డు గ్రహీత గడ్డం ప్రసన్నలక్ష్మీ బుధవారం 305 మంది బాలబాలికలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూర్ణపీపుల్ సొసైటీ అధ్యక్షురాలు గడ్డం ప్రసన్నలక్ష్మీ కొండూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 100 మంది బాలబాలికలకు, నిండుజర్ల యూపీ పాఠశాల లో 205 మంది బాలబాలికలకు పుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టప డి, ఇష్టంగా చదువుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నాగమల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు నిధుల కొరత

సగంలోనే ఆగిన నిర్మాణాలు

పెదకూరపాడు : శుభకార్యాలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఆ కాలనీవాసులకు గత కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం తలపెట్టిన కమ్యూనిటీ భవనాలు నిధులు సరిపోకపోవటంతో భవనాలు అసంపూర్తిగా మిగిలాయి. మండలంలోని బలుసుపాడు, కంభంపాడు గ్రామాల్లో ఒక్కో భవన నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులను వెచ్చించి భవన నిర్మాణాలను చేపట్టారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు సరిపోకపోవటంతో అవి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. సంవత్సరాల తరబడి ఈ భవనాలు నిరుపయోగంగా ఉండటంతో పిచ్చిచెట్లు పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయి. ఈ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పూర్తిచేస్తే ఆయా గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో నిరుపయోగంగా ఉన్న ఈ భవనాలు కాలనీవాసులకు ఉపయోగపడే అవకాశం ఉంది.


బలుసుపాడులో నిధులులేక మధ్యలో ఆగిన కమ్యూనిటీ భవనం


కంభంపాడులో పూర్తికాని కమ్యూనిటీ భవనం

నిధులు మంజూరు చేయాలి

కుంభా తిరుమలరావు: మండలంలోని కంభంపాడులో కమ్యూనిటి భవన నిర్మాణానికి సంబంధిత శాఖాధికారులు నిధులు మంజూరు చేయించాలి. భవన నిర్మాణం పూర్తయితే కాలనీ వాసులకు ఏదైనా సమావేశాలు పెట్టుకోవటానికి అవకాశం ఉంటుంది.

నాలుగేళ్లుగా నిరుపయోగం

కమ్యూనిటీ నిర్మాణం జరిగి నాలుగు సంవత్సరాలు. ఈ సమయంలో నిధులు లేక మధ్యలోనే పనులు ఆగాయి. ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి భవన నిర్మాణాలు పూర్తి చేయించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- నల్లొండ ఇన్నాసియ

నిధులు మంజూరు చేయాలి

ఏళ్ల తరబడి నిర్మాణం జరిగి నిధులు సరిపోక పూర్తికాలేదు. వర్షాకాలం సమయంలో ఏమైనా వంక్షన్లు చేసుకోవాల న్నా కమ్యూనిటీ హాల్ లేకపోవటంతో ఇబ్బం దులు ప డాల్సి వస్తుంది. సమావేశాలు కూ డా నిర్వహించుకోలేకపోతున్నాం. అసంపూర్తిగా ఉన్న భవనానికి నిధులు మంజూరు చేయించాలి.

- తురకా పోశయ్య

ఘనంగా సర్దార్ గౌతులచ్చన్న జయంతి

అచ్చంపేట : సర్దార్ గౌతులచ్చన్న బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం కోనూరులో కుంటా వెంకటేశ్వర్లు ఇంటివద్ద జరిగిన గౌతులచ్చన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ గౌతులచ్చన్న గొప్ప రాజకీయవేత్తే కాకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఈయన అన్ని వర్గాల కోసం వారి హక్కుల కోసం పోరాడారని తెలిపారు.

క్రోసూరులో..

క్రోసూరు : సర్దార్ గౌతులచ్చన్న 109వ జయంతి బుధవారం క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాండ్రు కాశయ్య మాట్లాడుతూ గౌతులచ్చన్న దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా వెనుకబడిన వారి సంక్షేమం కోసం గీత కార్మికుల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు కాగితాల వెంకటేశ్వర్లుగౌడ్, గాలి సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.


కోనూరులో సర్దార్‌గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పైపులైనుకు లీకు, వృథాగా పోతున్న నీరు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని పడమటి బజారులో పైపులైను లీకై మూడు రోజులుగా నీరు వృథాగా పోతున్నాయి. పడమటి బజారులో సకాలానికి నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పైపులైన్ల లీకును తక్షణమే నివారించి వృథాగా పోతున్న నీటిని సమీక్షించాల్సిన అవసరం ఉంది.



రాజుపాలెంలో నేటి కార్యక్రమాలు

రాజుపాలెం: సత్తెనపల్లి మార్కెట్ యార్డులో మధ్యాహ్నం గం.3లకు సత్తెనపల్లి మార్కెట్‌యార్డులో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసినట్లు మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ బాబురావు తెలిపారు. అనుభవం కలిగిన శాస్త్రవేత్తలు హాజరై, సూచనలు ఇస్తారని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటే సహించం


కోనూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట : రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటే ఎలాంటివారినైనా సహించబోమని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం కోనూరులో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరులతో మాట్లాడారు. కృష్ణానదిలో ఇసుకరీచ్‌లలో ఎవరైనా ఓవర్‌లోడ్ తీసుకెళితే అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, లారీలు వచ్చిపోయే క్రమంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రేట్లకు ఇసుకను అందించాలని, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈయన తెలిపారు. రాష్ట్రంలో గొడవలు సృష్టించాలని కొందరు చూస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, క్రోసూరు ఏఎంసీ వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, గ్రామసర్పంచి తాళ్ళూరి లక్ష్మీనారాయణ, బిక్కి సీతయ్య, గోళ్ళమూడి అచ్యుత రామారావు, కుంటా వెంకటేశ్వర్లు, ముప్పా నాగమల్లి, జంగా శివ, వాసిరెడ్డి రవి, చందు పాల్గొనగా గౌతులచ్చన్న 109వ జయంతి వేడుకల్లో తాళ్ళూరి లక్ష్మీనారాయణగౌడ్, గాలి సాంబశివరావు, బత్తుల కోటేశ్వరరావు, సందెపోగు శ్యామ్యేల్, బొల్లయ్య పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన అధికారులు



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ అంజిరెడ్డి, అధికారులు

పెదకూరపాడు : ఇటీవల వర్షాలు పడటంతో ప్రత్తి పొలాల్లో వర్షపు నీరు ఎక్కువ కావటంతో ఆ పొలాలను మండల వ్యవసాయాధికారులు కె.అంజిరెడ్డి పరిశీలించారు. మండలంలోని లింగంగుంట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఈ వర్షం కారణంగా పత్తిచేను కలుపు కూడా ఎక్కువ గా పెరిగిందని పత్తి మొక్కలు కూడా ఎర్రబడ్డాయని ఏవోకు వివరించారు. ఎర్రబారిన మొక్కలు కోలుకునేందుకు ఏవో అంజిరెడ్డి రైతులకు పలు విషయాలను తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

మద్యం తాగి వాహనం నడపరాదు : ఎస్ఐ

రాజుపాలెం : రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఆదేశాల మేరకు మండలంలోని కొండమోడు జంక్షన్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దృశ్యాలతో సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపించడమే కాకుండా, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐ రమేష్ వివరించారు. వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపవద్దని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడినవారి పరిస్థితి ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు.

ఆంధ్రజ్యోతి
పెదకూరపాడు
17
గుంటూరు । గురువారం 17 ఆగస్టు 2017
పెదకూరపాడు । అచ్చంపేట । క్రోసూరు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం


ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు : మండలంలోని గరికపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన నాగకాళి కాంబ దేవస్థానంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహం, ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాల్లో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానాన్ని నిర్వహించారు. అంతకుముందు దేవతామూర్తుల విగ్రహాలకు, కలశాలకు, ధ్వజస్తంభానికి ప్రత్యేక జలాలతోను, పాలతోను పంచామృతాలతోను అభిషేకాలు నిర్వహించారు. పోతులూరి శివరామచార్యస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు, యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి, పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలి

టీడీపీ మండల నాయకులు


పెదకూరపాడులో విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు రామగోపాలరావు, ఆంజనేయులు

పెదకూరపాడు : స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీదర్‌పై వైసీపీ నేతలు నిజానిజాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని పెదకూరపాడు మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు అన్నారు. పెదకూరపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా ఒక విషయాన్ని మాట్లాడేటప్పుడు ఆ విషయంపై పూర్తిగా తెలుసుకొని మాట్లాడితే మంచిదని, అర్ధంపర్ధంలేని అసత్య ఆరోపణలు పదే పదే చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు అన్నారు. నియోజకవర్గంలో ఏమి జరిగినా కొమ్మాలపాటి శ్రీదర్ పేరును ప్రస్థావించటం మానుకోవాలన్నారు. టిడిపిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో పెదకూరపాడు నియోజకవర్గాన్ని మూడు సంవత్సరాల పాలనలో ఎమ్మెల్యే కొమ్మాలపాటి ఎంతో అభివృద్ధి చేశారని, ఈ అభివృద్ధి పనులు మీకు కనిపించవా అంటూ వారు ప్రశ్నించారు. నియోజకవర్గం గురించి ఏ మాత్రం అవగాహన లేని వైసీపీ నేతలు ఇవేమి పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దురదృష్టకరమన్నారు. దశాబ్దాల కాలంగా జరగని అభివృద్ధి మూడేళ్లలోనే జరిగిందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ఎమ్మెల్యే కొమ్మాలపాటి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలు కనబడకపోతే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడాలని అంతేకాని నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదని వారు హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీ షేక్ ముంతాజ్, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు, కోశాధికారి మంచాల రమేష్ తదితరులు ఉన్నారు.

నేడు ప్రారంభంకానున్న మోడల్ స్కూల్ హాస్టల్ భవనం


క్రోసూరులో ప్రారంభం కానున్న మోడల్ స్కూల్ హాస్టల్ భవనం

క్రోసూరు : క్రోసూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు అనుబంధంగా నిర్మించిన హాస్టల్ భవనం గురువారం ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హాస్టల్‌ను ప్రారంభించనున్నారు. 2013లో ప్రారంభించబడిన పాఠశాలకు అనుబంధంగా హాస్టల్‌ను కూడా వెంటనే ప్రారంభిస్తామని అప్పట్లో అధికారులు చెప్పారు. దానికి అనుగుణంగా 15 లక్షల రూపాయల వ్యయంతో హాస్టల్ భవనాన్ని కూడా నిర్మించారు. అయితే హాస్టల్‌కు కావాల్సిన సిబ్బంది నియామకం జరపకపోవటం వల్ల ఇంత కాలం హాస్టల్‌ను ప్రారంభించలేదు. జిల్లాలోని 10 మోడల్ స్కూళ్లలో హాస్టల్స్ నిర్వహణకు సిబ్బంది నియామకాలు పూర్తవటంతో ప్రారంభానికి మార్గం సుగమమైంది. క్రోసూరులోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో 100 మంది విద్యార్థినులకు అన్ని వసతులతో కూడిన అవకాశాన్ని కల్పిస్తామని ప్రిన్సిపాల్ ఝాన్సీవాణి తెలియజేశారు. 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. 9వ తరగతికి చెందిన 42 మందికి, 10వ తరగతికి చెందిన 30 మందికి, ఇంటర్మీడియట్‌కు చెందిన 28 మందికి హాస్టల్‌లో ప్రవేశం కల్పిస్తున్నారు. స్కూల్ ప్రాంతానికి 5 కిలోమీటర్ల దూరం పైబడిన గ్రామాల విద్యార్థినులకు మాత్రమే ప్రవేశ అర్హత ఉంది.

ఎట్టకేలకు తీరిన విద్యార్థినుల నిరీక్షణ

ఇంతకాలం హాస్టల్‌లేక ఇబ్బందులకు గురైన విద్యార్థినుల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించిందని చెప్పవచ్చు. హాస్టల్ వద్ద ప్రతిరోజూ భద్రత కోసం రాత్రి పోలీసు పెట్రోలింగ్ కోసం దరఖాస్తు చేస్తామని ప్రిన్సిపాల్ చెప్పారు. హాస్టల్ నిర్వహణకు ఒక వార్డెన్, ఇద్దరు వంటవాళ్ళు, ఒక మహిళా వాచ్‌మెన్ నియామకాలు జరిగినట్లు చెప్పారు.

కేంద్రియ విద్యాలయంలో మెరుగైన విద్య


కేంద్రీయ విద్యాలయంలో అధ్యాపకులు, సిబ్బందితో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు

సత్తెనపల్లి: కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటంతో పాటు వారిని ఉన్నత స్థానాలకు చేర్చాలా బోధన ఉండాలని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు అన్నారు. బుధవారం విద్యాలయంలో అధ్యాపకులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటంతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా చూడాలన్నారు. విద్యాలయంలోని వసతులను పరిశీలించారు. అధ్యాపకులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయనతో పాటు కేంద్రీయ విద్యాలయం ఇన్‌చార్జి శేషగిరిరావు, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. 30మంది చిన్నారులను పరీక్షించి, మందులు పంపిణీ చేసినట్టు ఆయుర్వేద వైద్యుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీజనల్‌వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ఐదేళ్ల క్రితం వేసిన బోరు- పట్టించుకోని యజమానులు

పొలాలలో 5 సంవత్సరాల క్రితం వేసిన బోరుబావి


అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని పెదపాలెం రోడ్డు సమీపంలో 5 సంవత్సరాల క్రితం బోరుబావి నిర్మించారు. 180 అడుగులకు పైగా దీనిని త్రవ్వించిన రైతులు దాని ఊసే మర్చిపోయారు. బోరుబావికి కనీస రక్షణ ఏర్పాట్లు కూడా లేకుండా వదిలివేశారు. మండలంలో వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అత్యధికంగా బోర్లు నిర్మించారు. అనేకచోట్ల బోర్లు నిర్మించి వృధాగా వదిలివేశారు. సంబంధిత అధికారులు తక్షణమే ఇలాంటి వాటిపై తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

పిచ్చికుక్క స్వైర విహారం.. 8మందికి గాయాలు

బెల్లంకొండ: మండలంలోని మాచాయపాలెం గ్రామంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి, 8మందిని గాయపరిచింది. అందులో గ్రామానికి చెందిన ఏడుగురు, కొత్తపాలెం గ్రామానికి చెందిన ఒకరు ఉన్నారు. రెండు రోజుల నుంచి మాచాయపాలెం ఊరి చివర పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తున్నది. ఉదయాన్నే కొన్ని కుక్కలతో కలసి మాచాయపాలెం గ్రామంలోకి చేరి కనపడిన వారిని కరవడం ప్రారంభించింది. గమనించిన గ్రామస్థులు కుక్కలను ఊరి నుంచి తరిమివేశారు. గాయాలైనవారిని చంద్రాజుపాలెం పీహెచ్‌సీకి తరలించారు. వైద్యుడు ప్రసాద్ వ్యాక్సిన్ వేశారు.

ఆఫీసర్స్ వాయిస్

190 గృహాలు మంజూరు


ఇందూరి ఓబుల్‌రెడ్డి, గృహ నిర్మాణశాఖ ఏఈ

పెదకూరపాడు : 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మండలంలో మొత్తం 190 గృహాలు మంజూరయ్యాయి. 2016-17 సంవత్సరానికి సంబంధించి 281 గృహాలు మంజూరుకాగా 104 పూర్తవటంతో 57 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 217 గృహాలు మంజూరయ్యాయి. 14 గృహాలు పూర్తికాగా 76 గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కొక్క గృహం నిర్మాణానికి ప్రభుత్వం 2 లక్షలు మంజూరు చేసింది.

బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు అరికట్టాలి

మై ఛాయిస్ ఫౌండేషన్ జాతీయ సమన్వయకర్త పీవీఎన్ ఐజెక్


బాలికల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న పీవీఎన్ ఐజెక్

అచ్చంపేట : బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక దురాచారాల నుంచి ప్రతిఒక్కరూ బాలికను రక్షించి వారి అభివృద్ధికి కృషి చేయాలని మై ఛాయిసెస్ ఫౌండేషన్ జాతీయ సమన్వయకర్త పీవీఎన్ ఐజెక్ అన్నారు. బుధవారం మండలంలోని కొండూరు గ్రామంలో మై ఛాయిసెస్ ఫౌండేషన్ సహకారంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ ఏర్పాటు అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీవీఎన్ ఐజెక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 801 సురక్షిత గ్రామాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ మాట్లాడుతూ ఆపరేషన్ రెడ్ అలర్ట్ కార్యక్రమం క్రింద మహిళలు, బాలబాలికల అక్రమ రవాణాలో నిరోధించటానికి సురక్షిత గ్రామాల కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం న్యాయవాది సూరె వీరయ్య మాట్లాడుతూ కుటుంబంలో ఆడబిడ్డకు తల్లిగా పిలుచుకొని గౌరవించే సంస్కృతి ఉందని, అలాంటి ఆడబిడ్డల విద్య, వైద్యం, సామాజిక ఆర్థిక అభివృద్ధికి తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి ఆలా సాయమ్మ, పాఠశాల హెచ్‌ఎం సాగర్, డ్వాక్రా సంఘ అధ్యక్షురాలు వెంకాయమ్మ, ల్యాంప్ సంస్థ రీసోర్స్ పర్సన్ కె.వెంకటేశ్వరరావుతో పాటు పాఠశాల బాలబాలికలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సురక్షిత గ్రామ ఏర్పాటుకు చిహ్నంగా పాఠశాల ఆవరణలో పీవీఎన్ ఐజెక్ మొక్కలు నాటి సురక్షిత గ్రామజ్యోతి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.



సర్దార్ గౌతులచ్చన్న చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి తదితరులు

చిరస్మరణీయుడు సర్దార్ గౌతు లచ్చన్న : మురళి

బాపట్ల : నిరుపేద గీతవృత్తిదారుల కుటుంబంలో జన్మించి, గొప్ప నాయకుడిగా ఎదిగి, పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన సర్దార్ గౌతులచ్చన్న చిరస్మరణీయుడని బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి పేర్కొన్నారు. పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌లో బుధవారం లచ్చన్న జయంతి వేడుకలను జరుపు కున్నారు. ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మురళి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, ఆయన అరెస్టయ్యారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం లచ్చన్నకు సర్దార్ అను బిరుదు ఇచ్చి గౌరవించిందన్నారు. ప్రతి ఒక్కరు లచ్చన్నను ఆదర్శంగా తీసుకొని ముందుకు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు గండికోట రాంబాబు, పట్టణ యూత్ నాయకులు పరిశా వెంకట్, బీసీ నాయకులు చేజర్ల సతీష్, బత్తుల కృష్ణంరాజు, యేమినేని తిరుపతిరావు, కర్పూరపు వాసు, జార్జి, కె.ఎం.చారి, పరిశా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం మేలు : ఏవో

కర్లపాలెం : రైతులు పెట్టుబడి లేని వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి ఎంతో మేలని మండల వ్యవసాయాధికారి జె.వాసంతి అన్నారు. మండలంలోని బుద్దాం, దమ్మనవారిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. బుద్దాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మంతెన దశరథమహరాజు పొలాలను వ్యవసాయ బృందం పరిశీలించారు. వరినాట్లు వేసే యంత్ర ప్రదర్శన నిర్వహించారు. శ్రీవరి సాగుకు సంబంధించి కర్నాటక, ఘని, నారాయణ కామిని, సోనామసూరి అనే రకాలను యంత్రం ద్వారా వేయించారు. సేంద్రియ వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతాన్ని చేయించి దానివలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. దమ్మనవారిపాలెంలోని ఇమాడబత్తిన రఘునాథ ప్రసాద్ వరినారుమడిని సందర్శించి, ఇనుపధాతు లోపాన్ని గుర్తించారు. దాని నివారణకు అన్నభేరి, నిమ్మఉప్పు పిచికారి చేయమని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వై.సృజనకుమారి, ఎంపీఈవోలు ఎ.వి.హైమావతి, జి.ధ్రువకుమార్ రెడ్డి, కె.గోపి తదితర రైతులు పాల్గొన్నారు.



జీవామృతాన్ని తయారీ విధానాన్ని రైతులకు చూపిస్తూ అవగాహన కల్పిస్తున్న ఏవో జె.వాసంతి

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం



మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

బాపట్ల : మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను అవమాన పరిచేలా మాట్లాడడాన్ని నిరసిస్తూ దళిత సంఘాలు బుధవారం సాయంత్రం పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. చెరువుజమ్ములపాలెం ఆర్వోబీ వద్ద ఆయనకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రివర్గం నుంచి మంత్రి ఆదినారాయణను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతులుగా చేసిన నారాయణ, మీరాకుమారిలతోపాటు ప్రస్తుత రాష్ట్రపతిగా ఉన్న రామ్‌నాథ్ కోవింద్‌లను కూడా మంత్రి వ్యాఖ్యలు అవమానపరిచేలా ఉన్నాయన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. మంత్రి స్థానంలో ఉండి దళితులు శుభ్రంగా ఉండరంటూ అవమానపరిచేవిధంగా మాట్లాడడం దారుణమన్నారు. అనంతరం మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమాజం, మాలమహానాడు, దళితగిరిజన, బీసీ సంఘాల ఐక్యవేదికల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుమల్లి కిరణ్‌కుమార్, కాగిత కోటేశ్వరరావు, యెనుముల భాస్కర్‌గౌడ్, ఎస్.రోజన్‌బాబు, చిరంజీవి, చిన్న, మల్లెల ఏసుబాబు, జార్జి, చింతా శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 30, బీర: 15, బెండ: 25, టమోటా: 60, దొండ: 20, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 24, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 35, చేమ: 30, బంగాళ దుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

చేసిన పనులను రిజిస్టర్లలో నమోదు చేయించాలి

● ఏపీడీ రామారావు

కర్లపాలెం : మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగే పనులను ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎప్పటికప్పుడు రిసిస్టర్లలో నమోదు చేయించాలని ఏపీడీ జి.రామారావు అన్నారు. కర్లపాలెంలోని ఉపాధిహామీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో సుబ్బరాజు, సిబ్బంది కమలాకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

21న ఉపాధిహామీ పనుల తనిఖీ

ఆఫీసర్స్ వాయిస్



జయచంద్ర, ఉపాధి హామీ ఏపీవో

మండల పరిధిలో ఈ నెల 21న అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల తనిఖీ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో ఈ పథకానికి సంబంధించి 7 రిజిష్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలి. మండలంలో 7 చెక్‌డ్యామ్‌లలో పిన్నిబోయినవారిపాలెంకి 3, ఆసోదివారిపాలెంకు 2, పాండురంగాపురానికి 2; 8 కల్వర్ట్‌ల్లో ఆసోదివారిపాలెంకి 2, గుడిపూడికి 2, బేతపూడికి 1, చెరువుజమ్ముపాలెంకి 3; చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం, వెదుళ్ళపల్లి పాఠశాలల ఆటస్థలాల అభివృద్ధికి నిధులు ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరయ్యాయి. **(బాపట్ల టౌన్)**

గుంతలమయంగా సంగుపాలెంకోడూరు-చందోలు రోడ్డు

సంగుపాలెం కోడూరు (పిట్టలవానిపాలెం) : సంగుపాలెం కోడూరు నుంచి చందోలు వెళ్ళే రహదారి అధ్వాన స్థితికి చేరింది. సంగుపాలెం కోడూరులో భాగమైన ఈ రహదారి గుంతలుగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు పడి, గులకరాళ్ళు బయటపడ్డాయి. వర్షం కురిసినప్పుడు గుంతలు నీటితో నిండి ఏది గుంతో, ఏది రహదారో తెలియక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

కొండుభొట్లపాలెంలో నూరు శాతం అభివృద్ధి పనులు

ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

బాపట్ల : కొండుభొట్లపాలెం గ్రామంలో నూరుశాతం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీలో సబ్‌ప్లాన్ నిధులు 80లక్షల రూపాయలు వెచ్చించి 1590మీటర్ల పొడువున నిర్మించే సిమెంటు రోడ్లకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో నూరుశాతం రోడ్ల నిర్మాణాలు పూర్తిచేస్తామన్నారు. ఆ దిశగా పనులు జరుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పెద్దఎత్తున తీసుకొచ్చి కాలనీల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. కొండుభొట్లపాలెం ఎస్సీ కాలనీలో చేపట్టే పనులను గ్రామస్థులు గుర్తుంచుకోవాలన్నారు. చేసిన అభివృద్ధిని మరవకుండా అండగా ఉండాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేదప్రజల సంక్షేమం సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ విజయనిర్మల, టీడీపీ నాయకులు జికె.నాయుడు, కూనపరెడ్డి సుబ్బారావు, కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, కాలనీ పెద్దలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు చింతాయపాలెంలో అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

కర్లపాలెం : మండలంలోని చింతాయపాలెం(నడింపాలెం) గ్రామంలో గురువారం ఉదయం అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకుడు సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8.54కి ఆంజనేయస్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నసంతర్పణ ఉంటుందన్నారు. బుధవారం సాయంత్రం ఈ విగ్రహాన్ని కర్లపాలెం పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో చింతాయపాలెం గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సుబ్బారావు బాధ్యతల స్వీకారం



బాపట్ల టౌన్ : మండలంలో ఎంపీడీవోగా దేవిరెడ్డి సుబ్బారావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా జిల్లా కోడూరు మండలం పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై బాపట్ల ఎంపీడీవోగా బదిలీపై వచ్చానన్నారు. 2005లో ఏపీపీఎస్‌ఈ ద్వారా ఉద్యోగం పొంది, 12 సంవత్సరాలు అవనిగడ్డ, నాగాయలంకలో పని చేశానన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటానన్నారు. మౌలికవసతుల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బాపట్ల రూరల్ : కుటుంబ కలహాల కారణంగా ఈ నెల 2వ తేదీ బుధవారం ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన మురాల మోహనబాబు(32) భార్యతో కలహించి పట్టణంలోని పాండురంగస్వామి గుడి సమీపంలో పురుగుమందు తాగి ఆకస్మారక స్థితికి చేరుకున్నాడు. దీనిని గమనించిన స్థానికులు 108కి ఫోన్ చేయగా, వారు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మోహనబాబును పొన్నూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అతని ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేగేశన ఫౌండేషన్ సహకారంతో కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జుబేర్, ఎంపీడీవో కాళీవరప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్నభోజనం కల్పిస్తే వేగేశనఫౌండేషన్ చైర్మన్ నరేంద్ర వర్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఉచిత మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వేగేశన ఫౌండేషన్ ద్వారా నరేంద్రవర్మ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేయడంతోపాటు మొట్టమొదటిసారిగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని ఏర్పాటు చేయడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేగేశన జ్యోతి, ఎంపీపీ బొలగాని వెంకటసులోచన నారాయణ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వేగేశన ఫౌండేషన్ మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ జుబేర్, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కాళీ వరప్రసాద్, ఉపాధ్యాయులు

అగ్నిప్రమాద బాధితులకు చేయూత



బాపట్ల : పట్టణంలోని 22వ వార్డు సంజయ్‌గాంధీకాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మూడు గృహాలు దగ్ధమై రోడ్డున పడిన కుటుంబాలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా చేయూతనందించారు. వారిని ఫౌండేషన్ చైర్మన్ నరేంద్ర వర్మ బుధవారం పరామర్శించారు. చల్లాపల్లి బుజ్జి, తలతోటి దివ్య, గుంజి అంజమ్మలకు ఒక్కొక్కరికి 10వేలు చొప్పున రూ.30వేలు అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిండిమరకృష్ణ, కాలనీవాసులు, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సొమ్ము అందజేస్తున్న వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ

30 వరకు గ్రామసభలు

● తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్

కర్లపాలెం : మండలంలోని 5 రెవెన్యూ గ్రామాలు 20పంచాయతీల్లో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ తెలిపారు. 17న దుండివారిపాలెం, బోలాయిపాలెం; 18న యాజలి, దమ్మనవారిపాలెం; 19న ఏట్రవారిపాలెం పాతనందాయపాలెం; 22న నల్లమోతువారిపాలెం, కొత్తనందాయపాలెం; 23న గణపవరం, పెదగొల్లపాలెం; 24న పెదపులుగువారిపాలెం, నర్రావారిపాలెం; 26న తుమ్మలపల్లి, పేరలిపాడు; 29న సమ్మెటవారిపాలెం, పేరలి; 30న చింతాయపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని, రైతులు భూసమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చునని తహసీల్దార్ తెలిపారు.

మండలంలోని నాగరాజుపాలెం, బుద్దాం పంచాయతీ కార్యాలయాల వద్ద తహసీల్దార్ తమ సిబ్బందితో కలిసి బుధవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ' నిర్వహించారు. పాస్‌పుస్తకాల కోసం రెండు, అడంగల్‌లో మార్పుచేర్పులకు 5, సర్వే కోసం ఒకటి చొప్పున అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో గణాంకాధికారి పోలీసురావు, ఆర్‌ఐ సాంబశివరావు, వీఆర్వోలు కె.ప్రేమరాజు, వి.అబ్రహం, సర్పంచ్‌లు షేక్ వహీదాబి, నర్రా వెంకటస్వామి(మునసలయ్య) రైతులు పాల్గొన్నారు.


మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు అభినందనలు

బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 71వ స్వాతంత్ర్యదిన వేడుకల సందర్భంగా జరిగిన పెరేడ్‌లో స్కౌట్ అండ్ గైడ్స్ కంటింజెంట్‌లో బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని, షీల్డు సాధించారని ప్రధానోపాధ్యాయుడు బి.ఆదిశేషారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి ఎస్‌వీ యూనివర్సిటీలోని తారకరామ స్టేడియంలో జరిగిందన్నారు. కోఫూరి జాషువా, వారది శివరామకృష్ణ, తాడిశెట్టి శివనాగరాజులను ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారిని, శిక్షణ ఇచ్చిన స్కౌట్ మాస్టర్ కాకుమాను లాజర్‌బాబును అభినందించారు. పదేళ్లుగా మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్యదిన, రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొనడం సంతోషదాయకమని బాపట్ల లోకల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.సి.సాయిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.మహేశ్వరరావు, ఐసీహెచ్ డానియేలు, వి.వెంకటేశ్వర్లు, సీహెచ్.సాంబశివరావు, పి.రంగారెడ్డి, సుబ్రహ్మణ్యరెడ్డి, ఎండీ సాదిక్, పి.కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పాముకాటుకు గురైన వ్యవసాయ కూలీ

పిట్టలవానిపాలెం : మండలంలోని అలకాపురం శివారు మండేవారిపాలెంలోని నారుమడిలో కట్టుపల్లి మార్క్ వ్యవసాయ కూలీ నారు పీకుతుండగా పాము కాటు వేసింది. పక్కనే పనిచేస్తున్న కూలీలు ఆయనను పిట్టలవానిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించారు. పాముకాటు వేసిన వెంటనే విషాన్ని నోటితో లాగివేయడం వల్ల విషం వంట్లోకి ప్రవేశించలేదన్నారు. ప్రాణాపాయం లేదనని డాక్టర్లు చెప్పడంతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, కాటువేసిన పాము రక్తపింజేరు అని కూలీలు అంటున్నారు.

'రైతు సేవలో రెవెన్యూ శాఖ' గ్రామసభల షెడ్యూల్



డిప్యూటీ తహసీల్దార్ శంకర్

పిట్టలవానిపాలెం: రైతు సేవలో రెవెన్యూ శాఖ ద్వారా గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శంకర్ బుధవారం తెలిపారు. పిట్టలవానిపాలెం మండలంలోని 14గ్రామ పంచాయతీల్లో ఈ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సంగుపాలెం, 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కోడూరు; 18వ తారీఖు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు చందోలు; 19 ఉదయం 9 నుంచి 11 గంటల వరకు పిట్టలవానిపాలెం, 11 నుంచి 2 గంటల వరకు పిట్టువారిపాలెం; 22న కొత్తపాలెం, మంతెనవారిపాలెం; 23న ఖాజీపాలెం, భవనవారిపాలెం; 24న అల్లూరు, అలకాపురం; 26వ తేదీ ఉదయం 9 నుంచి 2 గంటల వరకు గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగే సభల్లో అడంగళ్, పట్టదారుపాస్‌పుస్తకాల్లో మార్పులు, చేర్పులు చేయించుకోవచ్చునన్నారు.

జిల్లా ఉత్తమ ఈవోపీఆర్డీ అవార్డు గ్రహీతకు సన్మానం

కర్లపాలెం : మండలంలో ఈవోపీఆర్డీగా, ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పులి శరత్‌బాబుకు జిల్లా ఉత్తమ ఈవోపీఆర్డీ అవార్డును కలెక్టర్ ప్రదానం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శరత్‌బాబును దుశ్శాలువా, పూలమాలలతో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రజనీ, కార్యదర్శులు పద్మావతి, మాణిక్యమ్మ, సువర్చలా, విజయసారధి, ప్రదీప్, సాంబశివరావు, ఎంపీపీ తనయుడు మాడా శ్రీనివాసరావు, రాంబాబు, సుబ్బా రావు, సీనియర్ అసిస్టెంట్ లవకుమార్, జూనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పులి శరత్‌బాబును సన్మానిస్తున్న మండలంలోని కార్యదర్శులు

నరసరావుపేటలో క్రీడల శిక్షణ కేంద్రం

- నేడు అకాడమీని ప్రారంభించనున్న డాక్టర్ కోడెల, కొల్లు రవీంద్ర
- తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో శిక్షణ
- 40 మందికి ప్రవేశం

నరసరావుపేట: నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడాప్రాంగణం క్రీడలకు శిక్షణ కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది. ఈ ప్రాంగణంలో స్పోర్ట్స్ అకాడమీని శాప్ ఏర్పాటుచేస్తున్నది. ఈ శిక్షణ కేంద్రాన్ని గురువారం శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, క్రీడలశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి శాప్ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాపోటీల నిర్వహణకు ఇప్పటికే ఈ స్టేడియం వేదికగా నిలిచింది. క్రీడా శిక్షణ కేంద్రాన్ని కూడా శాప్ ఏర్పాటు చేస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉత్తమ క్రీడాకారులు తయారవ్వటానికి స్టేడియం దోహద పడనుంది. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విశేష కృషితో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటవుతోంది.



స్టేడియంలోని ఇండోర్ తైక్వాండో కోర్టు

స్టేడియంలో ప్రారంభం కానున్న స్పోర్ట్స్ అకాడమీలో రెండు క్రీడలకు శిక్షణ ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆరు స్పోర్ట్స్ అకాడమీలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. దీనిలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రాన్ని శాప్ రెండు క్రీడలను కేటాయించింది. తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో స్టేడియంలో శిక్షణఇస్తారు. ఒక్కొక్క విభాగంలో 20మంది క్రీడాకారులకు ప్రవేశం కల్పిస్తారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఆయా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపికచేసి ఈ అకాడమీలో శిక్షణ ఇస్తారు. అకాడమీకి ఎంపికయ్యే క్రీడాకారులకు భోజనం, వసతి కల్పిస్తారు. 15 నుంచి 18 ఏళ్ళ లోపు బాలురను శిక్షణ కేంద్రానికి ఎంపిక చేస్తారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్‌లో అకాడమీకి క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

అకాడమీలో సదరు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానాన్ని అమలుచేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఏజెన్సీకి అకాడమీల్లో క్రీడాకారుల శిక్షణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగిస్తున్నది. ఈ ఏజెన్సీ ఒక్కొక్క క్రీడకు సంబంధించి ఇద్దరు కోచ్‌లను నియమిస్తుంది. ప్రతి రోజూ శిక్షణ ఇస్తారు. సదరు విద్యార్థులకు స్థానిక స్కూల్స్, కళాశాలల్లో విద్యనభ్యసించే అవకాశాన్ని కూడా ఏజెన్సీ కల్పిస్తుంది. ఇక్కడ శిక్షణపొందే క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. స్టేడియంలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభమవుతుండటంతో క్రీడాభిమానులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నరసరావుపేట క్రీడలకు కూడా కేంద్రంగా నిలువనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, శాప్ ఎండీ బంగార్రాజు, క్రీడల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం హాజరవుతున్నట్టు స్టేడియం కమిటీ కన్వీనర్ మందాడి రవికుమార్ తెలిపారు. క్రీడాభిమానులు, క్రీడాకారులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

‘జీవోనెంబర్ 16ను తక్షణమే అమలు చేయాలి’



దీక్షలో పాల్గొన్నవిద్యార్థినులు

బాపట్ల టౌన్ : జీవో నెంబర్ 16ను కోర్టు ఆదేశాల మేరకు తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. బుధవారం వ్యవసాయ కళాశాల ఎదుట తొమ్మిదో రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోనెంబర్ 64ను ప్రభుత్వం రద్దుచేయాలన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ కళాశాలల విద్యార్థులు నిరసనను తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాలలోకి ప్రొఫెసర్లను, సిబ్బందిని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. వ్యవసాయ కళాశాల డీన్ పి.ఆర్.కె.ప్రసాద్‌ను వివరణ కోరగా వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జీవో నెంబర్ 64 వలన ఉద్యోగావకాశాలలో నష్టం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలే గాని ఈవిధంగా తరగతులను బహిష్కరించటం సరైన విధానం కాదని అన్నారు.

పాఠ్యాంశాల నోట్‌ను తయారు చేసుకోవాలి

ఆర్జేడీ శ్రీనివాసులరెడ్డి ● పొందుగుల, గామాలపాడు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో తెలుగు పాఠాలను చదివిస్తున్న ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి

దాచేపల్లి: విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరక్టర్ ఫర్ స్కూల్స్ శ్రీనివాసులురెడ్డి బుధవారం దాచేపల్లి మండలంలోని పొందుగుల, గామాలపాడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పొందుగుల గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు చేరుకొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. గామాలపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులచే పాఠ్య పుస్తకాలలోని తెలుగును చదివించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మరుసటి రోజు తరగతి గదులలో విద్యార్థులకు బోధించాల్సిన పాఠాలపై ఒక నోట్‌ను తయారు చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల శ్రద్ధ చూపాలని, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పొందుగుల పాఠశాలలోని తరగతి గదిని పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవడం వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని ఆర్జేడీకి వివరించారు. అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చెయ్యాలని, విద్యార్థుల సంఖ్య పెరగడంతో చాలీచాలని తరగతి గదులతో ఇబ్బందిగా ఉందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్‌జేడీ తెలిపారు.

స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ అప్పలరాజు

తెనాలి క్రైం : స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని రైల్వే ఉద్యోగులు, సిబ్బంది అం దిపు చ్చుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ య వాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎస్. అప్పలరాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రై ల్వే ఇనిస్టిట్యూట్‌లో స్వచ్ఛ భా రత్ అవగాహన సదస్సు జరిగింది. ఆగస్టు నెల 16 నుంచి 31 వరకు వివిధ రూపాల్లో రైల్వే స్టేషన్, పరిసర ప్రాం తాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ పేర్కొన్నారు. స్టేషన్ పరిశుభ్రత, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, రైళ్ల క్లీనింగ్, ప్లాస్టిక్ వస్తువుల వాడక నిరోధంపై అవగాహన, రైల్వే కాలనీలు, ఇనిస్టిట్యూట్, హాస్పటల్ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ తదితర ప్రచార కార్య క్రమాలపై షెడ్యూల్‌లో తెలిపిన విధంగా ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో ఆచరిద్దామన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ తెనాలి రైల్వే స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దుదామన్నారు. మాసాంతంలో జరిపిన పనులపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామ న్నారు. సదస్సులో రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఎం.వివేకవర్ధిని, బాపట్ల ఏడీఎం ప్రకాష్, స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హక్, ఎం.సత్యరాజు, నరేష్‌మీనా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన రోజే అపశృతి

స్వచ్ఛ భారత్‌పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన తొలిరోజే సదస్సు ప్రాంగణంలో వాటర్ కుళాయిల వద్ద మద్యంతో కూడిన గ్లాసు దర్శనమిచ్చింది. అక్కడ ఉన్న రైల్వే ఉన్నతాధికారులకు గాని, సిబ్బందికి గాని ఇది కనిపించకపోవడం శోచనీయం.

‘ఉన్నతంగా ఎదిగేందుకు విద్య దోహదం’

యడ్లపాడు : జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్య దోహదపడుతుందని ఎన్‌ఆర్‌ఐ జన్మభూమి కో-ఆర్డినేటర్ ఆలోకం శ్రీరామ్ పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు సంపాదించి ఇవ్వనవసరం లేదని, అత్యుత్తమ విద్యను అందిస్తే చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి కోమటి జయరామ్ స్ఫూర్తితో పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శ్మశానవాటికల అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు హజరయ్య, శ్రీనివాసరావు, వీరాస్వామి, శివపార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలకు దేచవరం మోడల్ స్కూల్ ఆదర్శం కావాలి



సభలో మాట్లాడుతున్న సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నకరికల్లు: దేచవరం మోడల్ స్కూల్ అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శం కావాలని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆకాంక్షించారు. బుధవారం ఆయన మండలంలోని దేచవరం మోడల్ స్కూల్ అనుబంధ బాలికల హాస్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వందమంది బాలికలు ఇక్కడ ఉండి చదువుకునే అవకాశం ఓ వరమని డాక్టర్ కోడెల పేర్కొన్నారు. దేచవరం మోడల్ స్కూల్, హాస్టల్ నిర్మాణానికి రూ.5 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. పాఠశాలలో కోటి రూపాయల నిధులతో నీతిఆయోగ్ ద్వారా టింకరింగ్ ప్రయోగశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాలికల హాస్టల్ కోసం రూ.1.43కోట్లు ఖర్చు చేశారన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డాక్టర్ కోడెల కోరారు. తాను సత్తెనపల్లికి కేంద్రీయ విద్యాలయం రావటానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులు నేర్పించడం మంచి పరిణామమని అన్నారు. పాఠశాలలో కళావేదిక నిర్మించేందుకు సహకరిస్తానని చెప్పిన గ్రామానికి చెందిన గంగవరపు కోటేశ్వరరావును కోడెల అభినందించారు. మోడల్ స్కూల్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ దొండేటి రేవతిని ఈ సందర్భంగా కోడెల అభినందించారు.

గ్రామాభివృద్ధికి కృషి

గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి డాక్టర్ కోడెల అనుమతి మంజూరు చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద మరో రూ.10 లక్షలను రోడ్ల నిర్మాణానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలలో మెరక సరి చేసేందుకు ఉపాధి నిధులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆర్వోఆర్ వాటర్ ప్లాంట్, అంగన్‌వాడీ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు.

మహిళల అభివృద్ధికి ప్రోత్సాహం

స్వయంసహాయక సంఘాల ద్వారా పొందిన రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోడెల కోరారు. స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్, డిప్యూటీ డీఈవో ఆర్‌ఎంఎస్‌ఏ ఎంసీ అంతయ్య, ఎంఈవో మన్నెం రామారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఈడబ్ల్యుఐడీసీ డీఈఈ చక్రపాణిరావు, పెమ్మసాని వెంకట్రావు, కంకణంపాటి వీర య్య, కందుల చిన వేమారెడ్డి, ముప్పాళ్ల కామేశ్వరరావు, గంగవరపు లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు శిక్షణ

నరసరావుపేట టౌన్ : ఎస్సీ కార్పొరేషన్‌లో లబ్ధిదారులుగా ఎంపికైన వారికి శిక్షణా కార్యక్రమం జరుగుతోందని కమిషనర్ ఏ భాను ప్రతాప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో గురువారం ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతోందని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో లబ్ధిదారులకు రుణం చెల్లించటానికి, మంజూరైన రుణం సద్వినియోగం చేసుకోవటానికి శిక్షణ ఉంటోందని పేర్కొన్నారు. లబ్ధి దారులు ఈ కార్యక్రమానికి తప్పకసరిగా హాజరు కావలసిందిగా కోరారు.

శ్రీల ప్రభుపాదుల వ్యాస పూజ



ప్రత్యేక అలంకరణలో రాధాగోవిందులు

నరసరావుపేట టౌన్ : స్థానిక బరంపేట ఇస్కాన్ మందిరంలో బుధవారం శ్రీల ప్రభుపాదుల వ్యాస పూజా మహోత్సవం జరిగింది. ఉదయం శుభదర్శన హారతి, మహాశంఖాభిషేకం నిర్వహించారు. శ్రీల ప్రభుపాద లీలామృతం ప్రత్యేక ప్రవచనం కార్యక్రమం జరిగింది. అనంతరం మహారాజ భోగ నివేదన హారతి, అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం తులసీ హారతి, గౌర హారతి, శ్రీల ప్రభుపాదుల పల్లకి సేవ జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసు వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, జ్ఞాపికలను అందజేశారు. ఆయన వెంట పడాల చక్రారెడ్డి, ఏరువ రవీంద్రారెడ్డి, కాంగ్రెస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి అట్లూరి విజయ కుమార్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌కు సత్కారం

నరసరావుపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీ మోహన్ శేషు ప్రసాద్ ఉత్తమ మెడికల్ అధికారిగా అవార్డు అందుకోగా బుధవారం ఆయనను ఆస్పత్రిలో ఎన్‌జీవో అసోసియేషన్ వారు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎస్‌కే గౌసియా, కన్నారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



డాక్టర్ మోహన్ శేషు ప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎన్‌జీవో అసోసియేషన్ సభ్యులు

వైభవంగా చాముండేశ్వరి ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట టౌన్ : స్థానిక పాతూరులోని విజయ చాముండేశ్వరి ఆలయ నాల్గో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూర్మ సహిత శ్రీచక్ర స్థాపన, నందీశ్వర ప్రతిష్ఠ గావించారు. లోక కల్యాణార్థం శాంతి కళ్యాణాన్ని, పూర్ణాహుతిని నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు బెల్లంకొండ సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రోళ్ళ నర్సిరెడ్డి, పూజల చౌడయ్య, స్వర్ణ పాండు రంగారెడ్డి, భోజనపల్లి మల్లేశ్వరరావు, ఆవుల పుల్లయ్య, భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అలంకరణలో చాముండేశ్వరి అమ్మవారు

జ్వరంతో ఆస్పత్రికి చేరిన విద్యార్థిని

నరసరావుపేట టౌన్ : ఓ విద్యార్థిని తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. స్థానిక రెండు ఆస్పత్రుల చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. ఆ వివరాలు.. పట్టణంలోని బ్యాంక్ కాలనీ వెంకటరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న అబ్బూరి మోహన శ్రయ ప్రజ్ఞ ఓ ప్రయివేటు స్కూల్లో ఆరో తరగతి చదువుతోంది. ఆరు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ ఒకరోజు వైద్యం అందించారు. మరలా పట్టణంలోని ఇంకో ఆస్పత్రిలో చేర్పించి, వైద్యం చేయించారు. మరలా అక్కడి నుంచీ మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ రెయిన్‌బో ఆస్పత్రికి తరలించినట్టు సమీప బంధువులు బుధవారం తెలిపారు.

చుక్కల భూములకు 299 దరఖాస్తులు

ఫిరంగిపురం : మండలంలోని చుక్కల భూములకు 299 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జే పార్థసారథి తెలిపారు. బుధవారం అమీనాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. రైతు సేవలో ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ అంశాల పరిశీలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అడంగల్ కాపీలను తీసుకోవడం, రెవెన్యూ పరంగా వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించయడం చేస్తున్నామని అన్నారు. ఒక్క అమీనాబాద్‌లోనే ఏడు అర్జీలు వచ్చాయని చెప్పారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, మరికొన్నింటినీ విచారణ జరిపి, పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌వో శౌలురాజు, వీఆర్‌వో చిన బ్రహ్మయ్య, కార్యదర్శి విష్ణు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల విరాళాలు

రొంపిచర్ల : మండలంలోని విప్పర్లపల్లి ఎంపీయూపీ పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దాతలు విరాళాలు ప్రకటించారని హెచ్‌ఎం రామిరెడ్డి బుధవారం తెలిపారు. సుమారు రూ50వేలు నగదును విరాళంగా దాతలు ప్రకటించారని పేర్కొన్నారు. వీటిని పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసరావు బాధ్యతలు

నకరికల్లు: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా ఏ శ్రీనివాసరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. బెల్లంకొండ ఈవోపీఆర్‌ఆర్డీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి ఎంపీడీవోగా విచ్చేశారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా ఉన్న జీ శివప్రసాద్ నరసరావుపేటకు బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన శ్రీనివాసరావును ఈవోపీఆర్‌ఆర్డీ కేవీఆర్ విజయ్‌కుమార్, పీఆర్ ఏఈ వై ధనుంజయరావు, పంచాయితీ కార్యదర్శులు ఎం శైలేంద్రకుమార్, అల్లాభక్షు, టి వెంకటేశ్వరరెడ్డి, ఎంసీవో పుల్లారావు, గుండ్లపల్లి పంచాయతీ గుమస్తా జానీ, కార్యాలయ ఉద్యోగులు, ఉపాధి ఉద్యోగులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, ఉద్యోగులు, ప్రజలు సహకరించాలన్నారు.

భూముల వివరాలు ఆన్‌లైన్లో నమోదుకే ..

నకరికల్లు: మండలంలోని గ్రామాల్లో రైతుల భూముల వివరాలను వెబ్‌లాండ్‌లో నమోదు కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామసభలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

ఇదీ షెడ్యూల్...

17న త్రిపురాపురం, 18న గుండ్లపల్లి, 19న నకరికల్లు, 21న కండ్లగుంట, 22న చల్లగుండ్ల, 23న చీమలమర్రి, 24న చాగల్లు, 28న దేచవరం, 29న రూపెనగుంట్ల, 30న కుంకలగుంట, 31న చేజర్లలో గ్రామసభలు నిర్వహస్తున్నట్లు తహసీల్దార్ సంజీవ కుమారి తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి అన్నారు. బుధవారం మండలంలోని నరసింగపాడు గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. చుక్కల భూములకు సంబంధించి మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. సమావేశంలో ఆర్ఐ షేక్ జానీబాషా, సర్వేయర్ ఏ పవన్, వీఆర్వో సైదావలి, రైతులు పాల్గొన్నారు.

చిన తురకపాలెంలో క్షీణించిన పారిశుధ్యం



నరసరావుపేట రూరల్ : మండలంలోని చిన తురకపాలెంలో పారిశుధ్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపించారు. ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు పై శ్మశానవాటిక సమీపాన చౌరస్తా వద్ద నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తోంది. ఈ మార్గం నుంచి చింతలపాలెం, గోనెపూడి గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామస్తులు తెలిపారు. దోమల ఉధృతి పెరిగి సీజన్‌ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాథం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:55, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:25, దొండ:20, క్యాబేజి:30, కాకర:30, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8

ఆంధ్రజ్యోతి
4
నరసరావుపేట
గుంటూరు | గురువారం 17 ఆగస్టు 2017
| నరసరావుపేట | నకరికల్లు | రొంపిచర్ల | ఫిరంగిపురం

నేడు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు శిక్షణ

నరసరావుపేట టౌన్ : ఎస్సీ కార్పొరేషన్‌లో లబ్ధిదారులుగా ఎంపికైన వారికి శిక్షణా కార్యక్రమం జరుగుతోందని కమిషనర్ ఏ భాను ప్రతాప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో గురువారం ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతోందని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో లబ్ధిదారులకు రుణం చెల్లించటానికి, మంజూరైన రుణం సద్వినియోగం చేసుకోవటానికి శిక్షణ ఉంటోందని పేర్కొన్నారు. లబ్ధి దారులు ఈ కార్యక్రమానికి తప్పకసరిగా హాజరు కావలసిందిగా కోరారు.

శ్రీల ప్రభుపాదుల వ్యాస పూజ



ప్రత్యేక అలంకరణలో రాధాగోవిందులు

నరసరావుపేట టౌన్ : స్థానిక బరంపేట ఇస్కాన్ మందిరంలో బుధవారం శ్రీల ప్రభుపాదుల వ్యాస పూజా మహోత్సవం జరిగింది. ఉదయం శుభదర్శన హారతి, మహాశంఖాభిషేకం నిర్వహించారు. శ్రీల ప్రభుపాద లీలామృతం ప్రత్యేక ప్రవచనం కార్యక్రమం జరిగింది. అనంతరం మహారాజ భోగ నివేదన హారతి, అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం తులసీ హారతి, గౌర హారతి, శ్రీల ప్రభుపాదుల పల్లకి సేవ జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసు వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, జ్ఞాపికలను అందజేశారు. ఆయన వెంట పడాల చక్రారెడ్డి, ఏరువ రవీంద్రారెడ్డి, కాంగ్రెస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి అట్లూరి విజయ కుమార్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌కు సత్కారం

నరసరావుపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీ మోహన్ శేషు ప్రసాద్ ఉత్తమ మెడికల్ అధికారిగా అవార్డు అందుకోగా బుధవారం ఆయనను ఆస్పత్రిలో ఎన్‌జీవో అసోసియేషన్ వారు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎస్‌కే గౌసియా, కన్నారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా చాముండేశ్వరి ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట టౌన్ : స్థానిక పాతూరులోని విజయ చాముండేశ్వరి ఆలయ నాల్గో వార్షికోత్సవం బుధవా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూర్మ సహిత శ్రీచక్ర స్థాపన, నందీశ్వర ప్రతిష్ఠ గావించారు. లోక కల్యాణార్థం శాంతి కళ్యాణాన్ని, పూర్ణాహుతిని నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు బెల్లంకొండ సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రొక్క నర్సిరెడ్డి, పూజల చౌదయ్య, స్వర్ణ పాండు రంగారెడ్డి, భోజనపల్లి మల్లేశ్వర రావు, ఆవుల పుల్లయ్య, భక్తులు పాల్గొన్నారు.

జ్వరం బారిన విద్యార్థిని - పరిస్థితి విషమం!

నరసరావుపేట టౌన్ : ఓ విద్యార్థిని తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. స్థానిక రెండు ఆస్పత్రుల చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. ఆ వివరాలు.. పట్టణంలోని బ్యాంక్ కాలనీ వెంకటరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న అబ్బూరి మోహన శ్రయ ప్రజ్ఞ, ఓ ప్రయివేటు స్కూల్లో ఆరో తరగతి చదువుతోంది. ఆరు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ ఒకరోజు వైద్యం అందించారు. మరలా పట్టణంలోని ఇంకో ఆస్పత్రిలో చేర్పించి, వైద్యం చేయించారు. మరలా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ రెయిన్‌బో ఆస్పత్రికి తరలించినట్లు సమీప బంధువులు బుధవారం తెలిపారు.

చుక్కల భూములకు 299 దరఖాస్తులు

ఫిరంగిపురం : మండలంలోని చుక్కల భూములకు 299 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జే పార్థసారథి తెలిపారు. బుధవారం అమీనాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. రైతు సేవలో ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ అంశాల పరిశీలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అడంగల్ కాపీలను తీసుకోవడం, రెవెన్యూ పరంగా వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించయడం చేస్తున్నామని అన్నారు. ఒక్క అమీనాబాద్‌లోనే ఏడు అర్జీలు వచ్చాయని చెప్పారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, మరికొన్నింటిని విచారణ జరిపి, పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌వో శౌలురాజు, వీఆర్‌వో చిన బ్రహ్మయ్య, కార్యదర్శి విష్ణు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల విరాళాలు

రొంపిచర్ల : మండలంలోని విప్పర్లపల్లి ఎంపీయూపీ పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దాతలు విరాళాలు ప్రకటించారని హెచ్ఎం రామిరెడ్డి బుధవారం తెలిపారు. సుమారు రూ.50వేలు నగదును విరాళంగా దాతలు ప్రకటించారని పేర్కొన్నారు. వీటిని పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసరావు బాధ్యతలు

నకరికల్లు: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా ఏ శ్రీనివాసరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. బెల్లంకొండ ఈవోపీఆర్‌ఆర్డీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి ఎంపీడీవోగా విచ్చేశారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా ఉన్న జీ శివప్రసాద్ నరసరావుపేటకు బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన శ్రీనివాసరావును ఈవోపీఆర్‌ఆర్డీ కేవీఆర్ విజయ్‌కుమార్, పీఆర్ ఏఈ వై ధనుంజయరావు, పంచాయితీ కార్యదర్శులు ఎం శైలేంద్రకుమార్, అల్లాభక్షు, టి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంసీవో పుల్లారావు, గుండ్లపల్లి పంచాయతీ గుమస్తా జానీ, కార్యాలయ ఉద్యోగులు, ఉపాధి ఉద్యోగులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, ఉద్యోగులు, ప్రజలు సహకరించాలన్నారు.

భూముల వివరాలు ఆన్‌లైన్లో నమోదుకే..

నకరికల్లు: మండలంలోని గ్రామాల్లో రైతుల భూముల వివరాలను వెబ్‌లాండ్‌లో నమోదు కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామసభలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

ఇదీ షెడ్యూల్...

17న త్రిపురాపురం, 18న గుండ్లపల్లి, 19న నకరికల్లు, 21న కండ్లగుంట, 22న చల్లగుండ్ల, 23న చీమలమర్రి, 24న చాగల్లు, 28న దేచవరం, 29న రూపెనగుంట్ల, 30న కుంకలగుంట, 31న చేజర్లలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సంజీవ కుమారి తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి అన్నారు. బుధవారం మండలంలోని నరసింగపాడు గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. చుక్కల భూములకు సంబంధించి మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. సమావేశంలో ఆర్‌ఐ షేక్ జానీబాషా, సర్వేయర్ ఏ పవన్, వీఆర్వో సైదావలి, రైతులు పాల్గొన్నారు.

చిన తురకపాలెంలో క్షీణించిన పారిశుధ్యం



నరసరావుపేట రూరల్ : మండలంలోని చిన తురకపాలెంలో పారిశుధ్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపించారు. ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు పై శ్మశానవాటిక సమీపాన చౌరస్తా వద్ద నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తోంది. ఈ మార్గం నుంచి చింతలపాలెం, గోనెపూడి గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామస్తులు తెలిపారు. దోమల ఉధృతి పెరిగి సీజన్‌ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య సెల్ నెంబర్: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాథం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:55, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:25, దొండ:20, క్యాబేజీ:30, కాకర:30, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8

ఆంధ్రజ్యోతి
నరసరావుపేట
5
గుంటూరు । గురువారం 17 ఆగస్టు 2017
। నరసరావుపేట । నకరికల్లు । రొంపిచర్ల । ఫిరంగిపురం

మంత్రి ఆదినారాయణ రెడ్డి పై కేసు పెట్టాలి

నకరికల్లు: మంత్రి ఆదినారాయణరెడ్డి దళితుల గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలను మాల మహానాడు మండల అధ్యక్షుడు గోదా బాలరాజు బుధవారం ఖండించారు. దళితులకు మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

నేడు డయల్ యువర్ మునిసిపల్ ఛైర్మన్

నరసరావుపేట : పట్టణంలోని ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు మునిసిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ ఛైర్మన్ కార్యక్రమం ఉందని ఛైర్మన్ సుబ్బరాయగుప్తా బుధవారం తెలిపారు. ఈ 08647 - 222388 నంబర్‌కు కాల్ చేసి సమస్యను తెలియజేయాలని తెలిపారు.



మహిళకు ఆర్థిక సాయం

నరసరావుపేట టౌన్ : పట్టణంలోని రజక వాడలో నరాల బలహీనతతో కొన్నేళ్లుగా బాధ పడుతున్న పేద మహిళ సైదాబీకి వైద్య ఖర్చులకు బుధవారం ఆంధ్రా ముస్లిం దూదేకుల సంఘం, దూదేకుల వెల్ఫేర్ సొసైటీ రూ 40వేలు ఆర్థిక సాయం అందజేసింది. దూదేకుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు డీ పెద మస్తాన్, షేక్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు హన్నూ బాయి, ప్రధాన కార్యదర్శి కమాల్ బాషా, ఆదం షఫీ, రజియా బేగం, జిలానీ, సిద్దు, ఎస్‌పీ సాహెబ్ పాల్గొన్నారు.

దేచవరం పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

● సీసీ కెమోరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
● జిల్లా విద్యాశాఖాధికారి రఘుకుమార్

నకరికల్లు: దేచవరం ఆదర్శ పాఠశాలను అన్నిరంగాల్లోనూ ముందంజలో ఉంచేందుకు ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో సీసీ కెమోరాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ దొండేటి రేవతిని ఆదేశించారు. రాబోయే మూడేళ్లలో అటల్ టింకరింగ్ ప్రయోగశాలకు రూ.కోటి నిధులు రాబోతున్నట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాలల సమావేశాల నిర్వహణ ఇక్కడే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఫలితాలు నూరు శాతానికి మరింత అంకితభావంతో పని చేయాలన్నారు. డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు రూ.45వేలు ఇచ్చే దాతలను చూస్తే ప్రభుత్వం మూడు లక్షల మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వనుందని అన్నారు. ప్రతి తరగతి గదినీ డిజిటల్ తరగతి గదిగా మార్చేందుకు ఎన్ఆర్ఐల ద్వారా నిధుల సేకరణ ప్రయత్నం చేయాలని సూచించారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు వృత్తి విద్యా కోర్సుల నిర్వహణను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించే అంశాలకు, క్రీడలకు తగు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వెంటనే ఆటలకు అవసరమైన ఏర్పాట్లను ఆటస్థలంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో మన్నెం రామారావు, ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేచవరం మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్

బోర్లను బాధ్యతగా మూసివేయాలి

వినుకొండరూరల్: రైతులు పొలాల్లో వేసిన బోర్లు నీరురాని పక్షంలో వెంటనే మూసివేయాలని ఆర్డీవో జి.రవీంద్ర కోరారు.స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పొలాల్లో వేసే బోరుబావులకు సంబంధించి వాల్టా చట్టం 2002 ప్రకారం కచ్చితంగా రెవెన్యూ కార్యాలయంలో లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకొని రిజిస్టర్ చేసుకోవాలన్నారు. బోరు తీయించుకునేటప్పుడు నీరు పడని పక్షంలో రైతులు బాధ్యతాయుతంగా మూయించివేయాలన్నారు. అదేవిధంగా భూగర్భశాస్త్రవేత్తల సూచనల ప్రకారం ఎక్కడైతే నీరు సమృద్ధిగా ఉంటుందో అక్కడ మాత్రమే బోర్లను వేయించుకోవాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి అనధికార బోర్లను మూసివేయించాలని ఆదేశాలు అందాయని, దీనిలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అనధికార బోర్లను గురించి మూసివేయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో చిన్నారి బోరుబావిలో పడిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని రైతులు స్వచ్ఛందంగా బోరు బావులను మూసివేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

బోరుబావులను వెంటనే మూయించండి

● జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యుల వినతి

వినుకొండ రూరల్: నియోజకవర్గంలో తెరిచి ఉంచిన బోరుబావులను వెంటనే మూసివేయించాలని జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యులు అధికారులను కోరారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో పడిన చిన్నారిని జిల్లా అధికార యంత్రాంగం 11గంటల పాటు నిరంతరం శ్రమించి బాలుడిని రక్షించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ నీరుపడని బోరుబావులను వెంటనే మూసివేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికార యంత్రాంగానికి సహాయపడ్డ సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మందా వెంకట్రావు, ఎ.వీరవసంతరావు, ఎస్ . దేవసహాయం పాల్గొన్నారు.



బరంపేటలో అవయవదానం

● ముందుకొచ్చిన మృతుడు వెంకటేశ్వరరావు కుటుంబం
● కళ్లు సేకరించిన వైద్యులు ● పలువురి అభినందనలు

నరసరావుపేట : ఓ వ్యక్తి మరణించాడు. అతను చనిపోయి నా.. వేరే వ్యక్తికి వెలుగు ఇవ్వాలని ఆ కుటుంబం తలచింది. అతని నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఆ వివరాలు.. పట్టణంలోని బరంపేటకు చెందిన కోలా వెంక టేశ్వర్లు మంగళవారం మరణించా డు. ఆయన కుటుంబ సభ్యులు, మృతుడి నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. అతని కుమారుడు ఆనంద్ స్వరూ ప్ ఇచ్చిన సమాచారం మేరకు అవయవదాన ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మందాడి రవి కుమార్ శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు తెలియజేశారు. డాక్టర్ కోడెల వెను వెంటనే స్పందించి జీవన్‌దాన్ ట్రస్ట్ సమాచారం ఇచ్చారు. శంకర్ నేత్రాలయ వైద్యురాలు డాక్టర్ తేజశ్వరి రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు మృత దేహం నుంచి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, డాక్టర్ కోడెల శివరామ్ అభినందించారు. వివరాలకు 9010255455ను సంప్రదించాలని మందాడి రవి కుమార్ తెలిపారు.



కోలా వెంకటేశ్వర్లు మృతదేహం నుంచి నేత్రాలు సేకరిస్తున్న డాక్టర్ తేజశ్వని



ఆందోళన చేస్తున్న మాల మహానాడు నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు ఖండన

నరసరావుపేట టౌన్ : మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ తెలిపారు. ఆయన దళితుల పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దళిత బహుజన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దిష్టి బొమ్మను బుధవారం దహనం చేశారు. ఆపై విగ్రహానికి పాలభిషేకం చేశారు. దిష్టి బొమ్మ దహనం సమయంలో పోలీసులకు, డీబీహెచ్‌పీఎస్ కార్యకర్తలను మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో దిష్టబొమ్మ దహనాన్నిపోలీసులు అడ్డుకున్నారు.

ఈ కార్యక్రమంలో గోదా వెంకట రమణ, పిడతల రమాదేవి, గుంటి ప్రశాంత్, రాజేష్, వెంకట్, కోటేశ్వరరావు, విజయ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

●మాల మహానాడు ఆధ్వర్యంలో ..మంత్రి ఆది నారాయ ణ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు నాయకులు, ఎమ్మార్పీఎస్, దళిత, గిరిజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. సుమోటోగా కేసు నమోదు చేయాలని టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జీ జాన్‌పాల్ ఫిర్యాదు చేశారు.

మర్రిచెట్టుపాలెం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం

రొంపిచర్ల : మండలంలోని మర్రిచెట్టుపాలెం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో శ్యామలాదేవి, వైద్యాధికారిణి గీతాంజలి, అభివృద్ధి కమిటీ సభ్యులు చిన్నయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. పీహెచ్‌సీలో తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు.



నలగార్లపాడులో రెవెన్యూ గ్రామ సభ

రొంపిచర్ల : మండలంలోని నలగార్లపాడులో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ కోమటినేని నాసరయ్య మాట్లాడారు. గ్రామ స్థాయిలో సమస్యలను అధికారులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశం అన్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. పొలాలకు సంబంధించిన దరఖాస్తులను అందజేయ వచ్చన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్‌వో పాల్గొన్నారు.



నలగార్లపాడులో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ నాసరయ్య

వినుకొండ సీఐకు ఉత్తమ సేవా పురస్కారం

వినుకొండ : పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని వినుకొండ పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా గుంటూరు పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఆయన మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి పురస్కారాన్ని అందుకున్నారు.

వేపచెట్టుపై పిడుగు-తప్పిన ప్రమాదం

ఊడిజర్ల(ఈపూరు): మండలంలోని ఊడిజర్ల గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షంలో మహాలక్ష్మమ్మ చెట్టుగా పిలువపడే వేపచెట్టుపై పిడుగు పడింది. చెట్టు కొమ్మలు విరిగి నేలపై పడ్డాయి. అర్థరాత్రి కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడం వల్ల ప్రమాదం తప్పిందని గ్రామస్థులు అంటున్నారు. చెట్టుకు అరుగు వేసి గ్రామస్థులు అక్కడ ఖాళీ సమయాల్లో సేదతీరుతూ ఉంటారు.

నేడు డయల్ యువర్ మునిసిపల్ చైర్మన్

నరసరావుపేట : పట్టణంలోని ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు మునిసిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమం ఉందని చైర్మన్ సుబ్బరాయగుప్తా బుధవారం తెలిపారు. ఈ 08647 - 222388 నంబర్‌కు కాల్ చేసి సమస్యను తెలియజేయాలని తెలిపారు.



మహిళకు ఆర్థిక సాయం

నరసరావుపేట టౌన్ : పట్టణంలోని రజక వాడలో నరాల బలహీనతతో కొన్నేళ్లుగా బాధ పడుతున్న పేద మహిళ సైదాబీకి వైద్య ఖర్చులకు బుధవారం ఆంధ్రా ముస్లిం దూదేకుల సంఘం, దూదేకుల వెల్ఫేర్ సొసైటీ రూ 40వేలు ఆర్థిక సాయం అందజేసింది. దూదేకుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు డీ పెద మస్తాన్, షేక్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు హుస్సు బాయి, ప్రధాన కార్యదర్శి కమాల్ బాషా, ఆదం షఫీ, రజియా బేగం, జిలానీ, సిద్దు, ఎస్‌పీ సాహెబ్ పాల్గొన్నారు.

దేచవరం పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

● సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

● జిల్లా విద్యాశాఖాధికారి రఘుకుమార్

నకరికల్లు: దేచవరం ఆదర్శ పాఠశాలను అన్నిరంగాల్లోనూ ముందంజలో ఉంచేందుకు ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తిని కొన సాగించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ దొండేటి రేవతిని ఆదేశించారు. రాబోయే మూడేళ్లలో అటల్ టింకరింగ్ ప్రయోగశాలకు రూ.కోటి నిధులు రాబోతు న్నట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాలల సమావేశాల నిర్వహణ ఇక్కడే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఫలి తాలు నూరు శాతానికి మరింత అంకితభావంతో పని చేయాల న్నారు. డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు రూ.45వేలు ఇచ్చే దాతలను చూస్తే ప్రభుత్వం మూడు లక్షల మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వనుందని అన్నారు. ప్రతి తరగతి గదినీ డిజిటల్ తరగతి గదిగా మార్చేందుకు ఎన్ఆర్ఐల ద్వారా నిధుల సేకరణ ప్రయత్నం చేయాలని సూచించారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు వృత్తి విద్యా కోర్సుల నిర్వహణను ప్రజల్లోకి తీసు కెళ్లాలని కోరారు. విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించే అం శాలకు, క్రీడలకు తగు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వెంటనే ఆటలకు అవసరమైన ఏర్పాట్లను ఆటస్థలంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్య క్రమంలో ఎంఈవో మన్నెం రామారావు, ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేచవరం మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రఘుకుమార్

బరంపేటలో అవయవదానం

● ముందుకొచ్చిన మృతుడు వెంకటేశ్వరరావు కుటుంబం

● కళ్లు సేకరించిన వైద్యులు ● పలువురి అభినందనలు

నరసరావుపేట : ఓ వ్యక్తి మరణించాడు. అతను చనిపోయినా.. వేరే వ్యక్తికి వెలుగు ఇవ్వాలని ఆ కుటుంబం తలచింది. అతని నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఆ వివరాలు.. పట్టణంలోని బరంపేటకు చెందిన కోలా వెంకటేశ్వర్లు మంగళవారం మరణించాడు. ఆయన కుటుంబ సభ్యులు, మృతుడి నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. అతని కుమారుడు ఆనంద్ స్వరూప్ ఇచ్చిన సమాచారం మేరకు అవయవదాన ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మందాడి రవి కుమార్ శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు తెలియజేశారు. డాక్టర్ కోడెల వెను వెంటనే స్పందించి జీవన్‌దాన్ ట్రస్ట్ సమాచారం ఇచ్చారు. శంకర్ నేత్రాలయ వైద్యురాలు డాక్టర్ తేజశ్వరి రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు మృత దేహం నుంచి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, డాక్టర్ కోడెల శివరామ్ అభినందించారు. వివరాలకు 9010255455ను సంప్రదించాలని మందాడి రవి కుమార్ తెలిపారు.



కోలా వెంకటేశ్వర్లు మృతదేహం నుంచి నేత్రాలు సేకరిస్తున్న డాక్టర్ తేజశ్విని



ఆందోళన చేస్తున్న మాల మహానాడు నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు ఖండన

నరసరావుపేట టౌన్ : మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ తెలిపారు. ఆయన దళితుల పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దళిత బహుజన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దిష్టి బొమ్మను బుధవారం దహనం చేశారు. ఆపై విగ్రహానికి పాలభిషేకం చేశారు. దిష్టి బొమ్మ దహనం సమయంలో పోలీసులకు, డీబీహెచ్‌పీఎస్ కార్యకర్తలను మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో దిష్టిబొమ్మ దహనాన్నిపోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో గోదా వెంకట రమణ, పిడతల రమాదేవి, గుంటి ప్రశాంత్, రాజేష్, వెంకట్, కోటేశ్వరరావు, విజయ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

● మాలమహానాడు ఆధ్వర్యంలో.. మంత్రి ఆదినారాయణరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు నాయకులు, ఎమ్మార్పీఎస్, దళిత, గిరిజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. సుమోటోగా కేసు నమోదు చేయాలని టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జీ జాన్‌పాల్ ఫిర్యాదు చేశారు.

నలగార్లపాడులో రెవెన్యూ గ్రామ సభ

రొంపిచర్ల : మండలంలోని నలగార్లపాడులో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ కోమటినేని నాసరయ్య మాట్లాడారు. గ్రామ స్థాయిలో సమస్యలను అధికారులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశం అన్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. పొలాలకు సంబంధించిన దరఖాస్తులను అందజేయ వచ్చన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వో పాల్గొన్నారు.

సాగునీటికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం

పొన్నూరు: కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రణాళికాబద్ధంగా సాగు, తాగునీరు అందించేందుకు ఈ ఏడాది సాగునీటి రంగానికి రూ.7.325 కోట్లు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యుడు పూల సుబ్రహ్మణ్యం తెలిపారు. పొన్నూరులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తోటపల్లి, పట్టిసీమ ప్రాజెక్ట్‌లకు కేంద్రం రూ.1000 కోట్లు, రాష్ట్రం రూ.350 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే 7 లక్షల 20 వేల ఎకరాకు నీరు అందుతుందన్నారు. వ్యవసాయానికి పోలవలం నుంచి 80 టీఎంసీల నీరు తరలించాల్సిన అవసరం ఉందన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి చైర్మన్ పెద్దపీట : బొర్రు


పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేస్తున్న సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు

పొన్నూరు: సంగం డెయిరీని లాభాల బాటలో నడిపించటంతో పాటు పాల ఉత్పత్తిదారులు, రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విశేష కృషి చేస్తున్నారని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు ప్రశంసించారు. మండల పరిధిలోని ములుకుదురు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో బుధవారం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సభకు సంగం డెయిరీ మేనేజర్ పాతూరి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. బొర్రు రామారావు మాట్లాడుతూ గతేడాది సంగం డెయిరీ రూ.30 కోట్లు లాభాలు గడించిందన్నారు. వాటిలో రూ. 17.50 కోట్లను పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సు కోసం బోనస్‌గా పంపిణీ చేయటం జరిగిందన్నారు. గత సంవత్సరం ములుకుదురు పాలకేంద్రంలో 123 మంది పాల ఉత్పత్తిదారులు 1,28,232 లీటర్లు పాలు కేంద్రంకు సరఫరా చేశారన్నారు. వీటిలో సంగండెయిరీకి 95,415 లీటర్లు పంపించటం జరిగిందన్నారు. స్థానికంగా వినియోగదారులకు 32,817 లీటర్లు విక్రయించటం జరిగిందన్నారు. బోనస్ కింద సంగం డెయిరీ లీటరు రూ.3.50 చొప్పున బోనస్ కింద రూ.3,33,952 అందించిందన్నారు. ములుకుదురు పాల కేంద్రం ద్వారా రూ.1,78,976లు అందించటం జరిగిందన్నారు. మొత్తం రూ.5,12,928లు బోనస్‌గా పంపిణీ చేశామన్నారు. మల్లంపాటి ఉమాదేవి అత్యధికంగా పాలు పోసినందుకు బోనస్ కింద రూ.16,750, మోర్ల అనూరాధ రూ. 11,590, పీటా శ్రీదేవికి రూ.9,790 అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ములుకుదురు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యదర్శి లుక్కా ఏసుబాబు, సూపర్‌వైజర్ ఎం.డి.ఉస్మాయిల్, ములుకుదురు, పాలకేంద్రం డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి : ఎంపీపీ


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ బొర్రు సీతమ్మ, రామారావు

పొన్నూరు: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు నడిపిస్తున్నారని ఎంపీపీ బొర్రు సీతమ్మ అన్నారు. మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను ప్రారంభించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ రైతుల భూములకు తగిన ఆధారాలతో ఈపాస్ బుక్‌లు, అడంగల్‌లో రైతుల పేర్లు నమోదుతో పాటు ఇతరుల భూములను గుర్తించి రికార్డుల్లో నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సహకారంతో మండలంలో రూ.18 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సభకు అధ్యక్షత వహించిన తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన 135 జీవోను అనుసరించి నివేశన స్థలాలు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీల్లో వంద గజాల స్థలంలో ఇళ్ళు నిర్మించుకున్నవారందరికీ ఆన్‌లైన్‌లో మీసేవ ద్వారా పట్టాలు మంజూరు చేస్తారన్నారు. 22ఎ ప్రభుత్వ నిషేదిత భూముల జాబితాలో పొరపాటుగా నమోదు కాబడిన పట్టా భూముల వారికి కూడా తమ అర్జీలను గ్రామ సభల్లో అందచేయవచ్చన్నారు. ఈ గ్రామసభలో 8 ఈపాస్ బుక్‌లు, 25 కౌలు గుర్తింపుకార్డులు అందచేయగా, అయిదు మంది భూముల సమస్యలపై అర్జీలు దాఖలు చేశారు. ఇతరుల కింద 145 ఎకరాలు భూమి ఉందని గుర్తించారు. ఈ సభలో మాజీ మామిళ్ళపల్లి మాజీ సర్పంచి లంకపోతు పిచ్చిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు మొవ్వా వెంకట కృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎంకే రిజ్వాన్, మండల సర్వేయర్ వీరాంజనేయులు, వీఆర్వో కె.సుబ్బారావు పాల్గొన్నారు.

వెల్లలూరులో...

రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన సభలో అయిదు మంది రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు, పది మందికి కౌలు గుర్తింపు కార్డులను వెల్లలూరు సర్పంచి చింతల సతీష్, తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ రైతులకు అందచేశారు. రెవెన్యూ సమస్యలపై నలుగురు రైతులు అర్జీలు తహసీల్దార్‌కు అందచేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ మాట్లాడుతూ వెల్లలూరు గ్రామంలో 125 ఎకరాల భూమి ఇతరుల కింద రికార్డుల్లో ఉందన్నారు. దీనిని క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. సర్పంచి చింతల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనారు. వెల్లలూరు వీఆర్వో డి.కోటేశ్వరరావు, ఆర్ఐ ఎస్ఎంకె.రిజ్వాన్, మండల సర్వేయర్ వీరాంజనేయులు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఎన్.లక్ష్మణరావు, రైతులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో కిలో రూ.22లకే ఉల్లిపాయలు


ఉల్లిపాయల విక్రయ కేంద్రంను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు

పొన్నూరు: మార్కెట్‌లో రిటైల్ ధర ఉల్లిపాయలు కిలో రూ. 35లకు విక్రయిస్తున్నారని, వినియోగదారులకు ప్రభుత్వం ద్వారా అందించిన ఉల్లిపాయలు రైతు బజార్లో కిలో రూ.22కు విక్రయించటం జరుగుతుందని స్థానిక ఏఎంసీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక రైతు బజార్‌లో ఏర్పాటుచేసిన ఉల్లిపాయల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వినియోగదారులకు తక్కువ ధరలకు విక్రయించటానికి ప్రభుత్వం రైతు బజార్‌కు 15 క్వింటాళ్ళ స్టాకు సరఫరా చేసిందన్నారు. ఒక్కొక్కరికి 3 కిలోలు మించకుండా ఉల్లిపాయలు అందచేయటం జరుగుతుందన్నారు. సంచార రైతు బజార్ వాహనం ద్వారా వివిధ ఎనిమిది రకాల కూరగాయలను వినియోగదారుల వద్దకు తీసుకువెళ్ళి విక్రయించటం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన రైతు బజార్‌లో ఉల్లిపాయలు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి వినియోగదారులకు ఉల్లిపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
పీవీఎస్	లై
శ్రీనివాస	జయ జానకీ నాయక
సుబ్బరాయ	నక్షత్రం

మంత్రిని భర్తరఫ్ చేయాలి

పొన్నూరు: దళితులపై అనుచిత, విద్వేష వ్యాఖ్యలు చేసిన మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలని నవ్యాంధ్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కత్తి పద్మారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని నవ్యాంధ్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను కించపరిచిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. మూడు సంవత్సరాల్లో మైనార్టీలు, దళితులు, హేతువాదులపై హింసాత్మక దాడులు జరుగుతున్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని నవ్యాంధ్ర పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

పొన్నూరు: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న 109 జయంతి మండల పరిధిలోని ములుకుదురు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా గీత కార్మికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు బొర్రు రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బొర్రు రామారావు మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడుగా, ఆచార్య ఎన్‌జిరంగా సన్నిహితునిగా ఉంటూ అనేక రైతు ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొని తుది శ్వాస వరకు విశేష సేవలందించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించటంతో పాటు పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటుపడ్డారన్నారు. సర్ధార్ గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన వారిలో గౌడ సంఘం నాయకులు వీరంకి సంగమేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు దాసరి భవానీశంకర్, గౌడ సంఘం యువత, నాయకులు పాల్గొన్నారు.


గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బొర్రు రామారావు

గణపతి విగ్రహ ప్రతిష్ఠలో 'రావి'

పొన్నూరు: కసుకర్రు గ్రామ సర్పంచి జక్కా నాగశ్రీనివాసవర ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ గణపతి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ హోమం, పూజాదికాలు, అర్చనలు నిర్వహించారు. రావి వెంకటరమణ మాట్లాడుతూ కసుకర్రు గ్రామస్థులు ఐక్యతతో ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేవిధంగా దేవాలయాలను నిర్మించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి శేషగిరిరావు, వడ్రాణం ప్రసాదరావు, బొనిగల వేణుప్రసాద్, బోయిన శివనాగరాజు, అమిరినేని సాంబశివరావు, వై.రామకృష్ణ, వజ్రాల నాగిరెడ్డి, బొద్దులూరి రంగారావు, యామిని శ్రీహరి, చిగురుపాటి సుబ్బారావు, షేక్ షఫాయితుల్లా తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ

ప్రత్తిపాడు వార్తలు

దివ్యదర్శిని యాత్ర ప్రారంభం


యాత్రకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు

ప్రత్తిపాడు : స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానం వద్ద బుధవారం దివ్యదర్శిని యాత్రకు భక్తులు బయలుదేరి వెళ్లారు. ఈ యాత్రను శాసన సభ్యుడు రావెల కిషోర్‌బాబు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు వేణుగోపాల స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఈ యాత్రకు పరిసర ప్రాంతాల నుంచి నాలుగు బస్సుల్లో 150 మంది బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఏఈలు నాగార్జునబాబు, విజయలక్ష్మి, రెడ్డి, ఎంపీపీ చెన్నబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ భాగ్యారావు, ఇన్‌చార్జి సర్పంచ్ వెదురుపాటి సుశీల, ఆలయ కమిటీ ఛైర్మన్ గంధం వెంకటరావు పాల్గొన్నారు.

జానం చుండూరులో కృష్ణాష్టమి వేడుకలు


స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

ప్రత్తిపాడు : పత్తిపాడు గ్రూప్ టెంపుల్స్ జానం చుండూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవ అర్చకులు రామశేషాచార్యులు, శ్రీధర్‌కుమార్, ధీరేంద్ర వేణుగోపాలస్వామికి 50 లీటర్ల ఆవుపాలతో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామి వారికి అలంకరణ చేశారు. గ్రామస్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

కూలీలకు నగదు చెల్లింపులు జరగాలి : పీడీ


సిబ్బందితో మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాసులు

పెదనందిపాడు: ఉపాధి పని చేసే కూలీలకు నగదు చెల్లింపులు జరగాలని జిల్లా డ్వామా పీడీ పి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఉపాధి హామీ పథక కార్యాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా సెవన్ రిజిస్టర్లు తప్పక ఉండాలన్నారు. రూ. 1.26 లక్షలు పనులు చేసిన వారికి బ్యాంక్ అకౌంట్, ఆధార్‌ను పరిశీలించి చెల్లింపులు జరపాలన్నారు. డేటా సక్రమంగా లేనివారిని బ్యాంక్ అకౌంట్‌లో ఆధార్‌ను సరిచేసి నగదు చెల్లింపులు చేయాలని ఆయన తెలిపారు. సిబ్బంది పలు సూచనలు, సలహాలను తెలియచేశారు.

గ్రామ రికార్డులు సుద్దీకరణ : తహసీల్దార్


శేకూరు గ్రామసభలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ శివరామప్రసాద్

చేబ్రోలు: రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న గ్రామ సభల్లో గ్రామాల్లో ఉన్న రెవెన్యూ రికార్డులను సుద్దీకరణ చేస్తామని తహశీల్దార్ కె.శివరామప్రసాద్ అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా బుధవారం శేకూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివరామప్రసాద్ మాట్లాడుతూ గ్రామసభలో వచ్చిన అర్జీలు ఆన్‌లైన్ చేయటం జరుగుతుందని, మీకోసం మీ భూమి అర్జీలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 30 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కృష్ణకాంత్, గ్రామ సర్పంచి సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, రైతులు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల వివరాలు

17వ తేదీ శలపాడు, 18న వీరనాయకునిపాలెం, 19న వడ్లమూడి, 22 వేజండ్ల, 23న గొడవర్రు, 24న గుండవరం, 26న నారాకోడూరు, 29న సుద్దపల్లి, 30న మంచాల, 31న శ్రీరంగపురం, సెప్టెంబర్ 1న చేబ్రోలు, 2న పాతరెడ్డిపాలెం, 4న తోట్లపాలెం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందని తహసీల్దార్ శివరామప్రసాద్ వివరించారు.

పెదనందిపాడులో...

పెదనందిపాడు: మండల పరిధిలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నేటి నుంచి 31వ తేదీ వరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.మోహన్‌రావు బుధవారం తెలిపారు. రైతులను ప్రధానంగా వేధిస్తున్న ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 17న కొప్పర్రు, 18న అన్నపర్రు, 19న ఉప్పలపాడు, 21న అన్నవరం, 22న రాజుపాలెం, 23న పాలపర్రు, 24న రావిపాడు, గోగులమూడి, 26న జిజిపాలెం, ఎబిపాలెం, 28న కట్రపాడు, నాగులపాడు, 29న పుసులూరు, పమిడివారిపాలెం, 30న వరగాని, 31న పెదనందిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

పదవికి వన్నెతెచ్చిన లక్ష్మీనరసింహారెడ్డి

పొన్నూరు: ప్రజలకు తమచేతనైనంత సేవలందించిన మామిళ్లపల్లి మాజీ సర్పంచి చిర్రా లక్ష్మీనరసింహారెడ్డి తమ పదవికి వన్నె తెచ్చారని స్థానిక ఎంపీపీ బొర్రు సీతమ్మ కొనియాడారు. మామిళ్లపల్లి మాజీ సర్పంచి లక్ష్మీనరసింహారెడ్డి సంతాపసభ ఆయన నివాస గృహంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు మాట్లాడుతూ సర్పంచిగా ఆయన దశాబ్దకాలంగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు మొవ్వా వెంకట కృష్ణ, మామిళ్ళపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు కూరాకుల సత్యనారాయణ, చిలంకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలలో సిబ్బందిని నియమించాలి

వట్టిచెరుకూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందిని నియమించాలని మాజీ ఎమ్మెల్యే మన్నె చిన్ననాగయ్య అన్నారు. బుధవారం మన్నె చిననాగయ్య అధ్యక్షతన వట్టిచెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ వట్టిచెరుకూరు పీహెచ్‌సీకి వచ్చే ప్రజల సంక్షేమార్థం పలు అంశాలపై చర్చించి తగు తీర్మానాలను ఆమోదించారు. ఖాళీగా ఉన్న పోస్టులను తాత్కాలికంగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని, మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది కొత్తపల్లి విజయసారధి, కొత్తపల్లి సౌభాగ్యలక్ష్మి, ఆకుల సుధాకర్, మాచర్ల సుహాసినిపాల్గొన్నారు.

ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకే బోనస్ పంపిణీ


బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ మేనేజర్ వీవీ రమణానాయుడు

కట్రపాడు(పెదనందిపాడు): ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకే బోనస్ పంపిణీ చేస్తున్నట్లు సంగం డెయిరీ మేనేజర్ వి.వి.రమణానాయుడు తెలిపారు. మండల పరిధిలోని కట్రపాడు పాల కేంద్రం వద్ద బుధవారం రైతులకు బోనస్ పంపిణీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ 60 మంది రైతులకు రూ.75 వేలు నగదును అందచేశారు. రూ.వందకు రూ.7 చొప్పున బోనస్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆంజనేయులు, డైరెక్టర్లు మాదినేని బాపూజీరావు, దేవిశెట్టి వెంకటసుబ్బయ్య, అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని నరసయ్య, మాదినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

కొమ్మూరులో...

కాకుమాను: భవిష్యత్‌లో పాల రైతులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సంగం డెయిరీ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య అన్నారు. మండల పరిధి కొమ్మూరులో బుధవారం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాడి రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న ఘనత సంగం డెయిరీకే దక్కుతుందన్నారు. సంగండెయిరీ ఛైర్మన్ నరేంద్రకుమార్ నాయకత్వంలో డెయిరీ వ్యాపార పరిధిని విస్తరించి, నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తుందన్నారు. బీఎంసీ మేనేజర్ వి.వెంకటరమణనాయుడు మాట్లాడుతూ లీటరు రూ.3.50 చొప్పున 77 మంది రైతులకు రూ.1,38,465లు బోనస్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాపూజీ, రూట్ సూపర్‌వైజర్ ఆంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు సుభానీ, నవీన్, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

బీకేపాలెంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ


బీకేపాలెంలో ప్రతిష్ఠిస్తున్న ధ్వజస్తంభం

కాకుమాను: మండల పరిధి బీకే పాలెం రామాలయంలో బుధవారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. ఉదయం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచన, గర్తన్యాసం, రత్నన్యాసం, భీజన్యాసం, ధాతున్యాసం, యాత్రస్థాపన, జీవధ్వజస్థాపనలను అర్చకులు నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవం అనంతరం గ్రామస్థులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టూ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరినాట్లు వేసి పొలాల్లో కలుపు నివారణ చేసుకోవాలి : ఏడీఏ

పొన్నూరు: వ్యవసాయ క్షేత్రాల్లో వరినాట్లు వేసిన పొలాల్లో కలుపు నివారణ చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ సిహెచ్ తిరుమలాదేవి రైతులకు తెలిపారు. మండల పరిధిలోని కొండమూది, ఆలూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగన సభల్లో ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ వరి నాటిన మూడు రోజుల నుంచి పది రోజుల లోపు మూడు నుంచి 5 సెంటీమీటర్ల నీరు నిల్వ పెట్టి ఎకరానికి 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ (టాప్‌స్టార్) 80 శాతం పొడిని, 20 కిలోల ఇసుకతో కలుపుకుని ఒక ఎకరం పొలంలో సమానంగా చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మండల వ్యవసాయ అధికారిణి శిరీష, ఆలూరి సర్పంచి వేంపాటి విజయకుమారి, ఎంపీఈవో డివి.సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

శలపాడు, వీరనాయకునిపాలెం గ్రామాల్లో...

చేబ్రోలు: రైతులు వెద వరిసాగు ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి సాధించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీనివాస్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం శలపాడు, వీరనాయకునిపాలెం గ్రామాల్లో నిర్వహించారు. నాగశ్రీనివాస్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో అధిక శాతం వెద సాగు చేయటం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో పంట భూములను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సునీత, ఎంపీఈవోలు వెంకటరెడ్డి, అల్లాభక్షు, సాల్మన్, మాణిక్యారావు, రమ్య, భావన, రైతులు పాల్గొన్నారు.

అన్నవరంలో...

అన్నవరం(పెదనందిపాడు): మెట్ట పైరుల్లో ఇనుప దాతులోపం కనిపిస్తుందని, దాని నివారణకు చర్యలు చేపట్టాలని ఏవో గౌతమ్‌ప్రసన్న అన్నారు. మండల పరిధిలోని అన్నవరంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పైరులో కాండం తొలచే పురుగు ఉధృతంగా కనిపిస్తుందని, దాని నివారణకు రీమాన్ 200 ఎంఎల్ ఒక ఎకరానికి, కార్బోఫ్యూరాన్ గుళికలు త్రీజీ మొక్క సుడిలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు మల్లికార్జున, నరేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి నగదు అందజేత

వట్టిచెరుకూరు : మండల పరిధిలోని లేమల్లెపాడు ఎంపీపీ స్కూల్ అభివృద్ధి నిమిత్తం నెలకుదిటి మురహరిరావు మనుమడు నవీన్ కుమార్ రూ.10 వేలను హెచ్‌ఎం రమాదేవికి బుధవారం అందజేశారు. గతంలో పరుచూరి రోశమ్మ స్కూల్ అభివృద్ధి కోసం రెండు ఎకరాల ఐదు సెంట్ల భూమిని అందించారు. దానికి ఇరువురు ట్రస్టీలుగా ఏర్పాటు చేయగా వారు మృతి చెందడంతో ఆ పొలం మరుగునపడిపోయింది. ట్రస్టీలో మురహరిరావు ఒకరు. ఆయన మనవడు నవీన్ ఈ పొలాన్ని గుర్తించగా ఆ పొలం పాతరెడ్డిపాలెంలో ఒక ఎకరం 25 సెంట్లు ఉంది. దానిని నవీన్ కౌలుకు ఇచ్చి ఆ వచ్చిన నగదు స్కూల్ హెచ్‌ఎంకు అందించారు. మరో 80 సెంట్లు లేమల్లెపాడు పరిధిలో ఉంది. ఇది స్వాధీనం కాకపోవడంతో కోర్టుకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి
రేపల్లె
17
గుంటూరు। గురువారం 17 ఆగస్టు 2017
రేపల్లె । భట్టిప్రోలు । నగరం । చెరుకుపల్లి। నిజాంపట్నం

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

చెరుకుపల్లి: శ్రీహనుమత్ సీతా లక్ష్మణ, సమేత కోదండ రామస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. పొన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి ఆలయంలో ప్రతిష్ఠించబోతున్న విగ్రహాలను చెరుకుపల్లి వీరరాఘవపేటలోని శ్రీ షిర్డిసాయి మందిరం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అగ్నిహోత్రం వెంకట శేషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం విగ్రహ ప్రతిష్ఠ జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి


గొడుగులు ధరించిన ఎమ్మెల్యే అనగాని తదితరులు

చెరుకుపల్లి: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు టీడీపీ జిల్లా కార్యదర్శి చింతమనేని సుధీర్ సహకారంతో బుధవారం గొడుగుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతోందన్నారు. మెరుగైన విద్యా ప్రమాణాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిందన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం, బాలికలకు సైకిళ్ళు అందిస్తోందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వర్షంతో తడకూడదనే ఉద్దేశంతో చింతమనేని సుధీర్ 600 మందికి గొడుగులు అందించారన్నారు. అనంతరం సుధీర్‌ను శాలువాలతోనూ, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎంఈవో ఆంజనేయులు, హెచ్ఎం శైలజ, ఎంఆర్‌కే మూర్తి, దివి.రాంబాబు, జి.వీరరాఘవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గడ్డిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆప్తమిత్ర సభ్యులు

'విద్యార్థులకు సాయం చేస్తున్నాం'

రేపల్లె: తాము పుట్టి పెరిగిన ఊరికి ఏదో ఒక సాయం చేయాలన్న ఉద్దేశంతో ఆప్తమిత్ర సంస్థను స్థాపించి, పేద విద్యార్థు లకు ఆర్థిక సాయం చేయటం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నామ ని సంస్థ అధ్యక్షుడు అల్లంశెట్టి సతీష్‌బాబు అన్నారు. బుధవారం ఆప్తమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఉప్పూడి పంచా యతీలోని ఊలుపాలెం, దాసరి పాలెం, పల్లెపాలెం గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లోని 150 మంది విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్‌బాబు, సేవాసమితి సభ్యులు రవికుమార్, అనీల్, నరేష్‌బాబు, గోపీనాథ్, సాయికుమార్, గోపీకృష్ణ, వినోద్, రమణ, కర్రా బాబూరావు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణ రెడ్డిపై కేసు నమోదు చేయాలి


డీటీ మోహన్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న వైసీపీ నాయకులు

రేపల్లె: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ పట్టణ కన్వీనర్ గడ్డం కృష్ణ అన్నారు. బుధవారం ఆదినారాయణ వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి, పట్టణంలో ర్యాలీ చేశారు. అంబేద్కర్ విగ్ర హం వద్దకు చేరుకొని పాలాభిషేకం చేశారు. అనంతరం డిప్యూటీ తహ సీల్దార్ మోహన్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు కేవీబీ స్వామి, గుజ్జర్లమూడి ప్రశాంత్, శ్రీవాణి, కరేటి రామ్మోహన్‌రావు, చిమటా బాలాజీ, ఓబేదు పాల్గొన్నారు.

ఓ సమావేశంలో దళిత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెబ్బా జాన్‌డానియేల్ మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్యక్రమంలో బెజ్జం కిషోర్, కె.భక్తవత్సలం, పి.రమేష్, మార్కు, కవిరాజు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు


నిజంపట్నం: రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ శివకుమారి, తహసీల్దార్ వహిద్

నిజాంపట్నం: రైతు సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అబ్దుల్ వహిద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కూచినపూడి గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించినట్లు తెలిపారు. రైతుల వద్ద నుంచి 16 అర్జీలను తీసుకున్నట్లు చెప్పారు. మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్ర మం లో సర్పంచ్ శివకుమారి, వీఆర్వో సర్వర్ పాల్గొన్నారు.

రేపల్లె మండలం... కారుమూరులోనూ రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తహసీల్దార్ రమణకుమారి తెలిపారు. రైతుల నుంచి పది అర్జీలు అందినట్లు తెలిపారు. సర్పంచ్ విచారపు సాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవరం(నగరం): రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తహసీల్దార్ కె.సుజాత అన్నారు. బుధవారం సివంగులపాలెం, పెద్దవరం గ్రామాల్లో "రైతు సేవలో రెవెన్యూశాఖ" కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అడంగల్ సవరణ, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ సర్వే నంబర్ల స్థిరీకరణ వంటి వివిధ రకాలైన రెవెన్యూ సమస్యలపై రైతులు తమ అభ్యర్థనలను అందజేయా లన్నారు. సరిహద్దు వివాదాల పరిష్కారానికి తమ పొలాల ను సర్వే చేయించుకోవచ్చని తెలిపారు. సమస్యల పరిష్కా రం కోసం రైతులు నీటి తీరువా చెల్లించి ఉండాలని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బండి రాజకు మార్, సర్వేయర్ శ్రీరామమూర్తి, వీఆర్వో రామస్వామి పాల్గొన్నారు.

గ్రామాల్లో గ్రామసభలు జరిగేదిలా..

ఈనెల 17న తోటపల్లి, 18న ధూళిపూడి, 19న పమిడిమర్రు, 22న అల్లపర్రు, 23న ఈదుపల్లి, 24న పెదమట్లపూడి, 26న పెదపల్లి, 29న సిరిపూడి, పూడివాడ, 30న నగరం, 31న యేలేటిపాలెం క్లస్టరు కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు.

పోరాట యోధుడు గౌతులచ్చన్న



రేపల్లె: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి గౌతులచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న 109వ జయంతిని పురస్కరించుకొని మంగళగిరిలోని ఆయన విగ్రహానికి మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్, గంజి చిరంజీవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రేపల్లె : బడుగు బలహీన వర్గాల, వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు పోరాటం చేసిన యోధుడు గౌతు లచ్చన్న గౌడసంఘం పట్టణ అధ్యక్షుడు చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు. బుధవారం కేఎస్ఆర్ రెసిడెన్సీలో గౌతులచ్చన్న జయంతిని నిర్వహించారు. రైతు సంక్షేమం కోసం 1600 కి.మీలు పాదయాత్ర చేసిన పోరాట యోధుడన్నారు. కార్యక్రమం లో గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటూరి శివ నాగబా బు, దాసరి అమర్‌నాథ్, జొన్నా వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వరరావు, కేసన నరసి ంహా, వాకా వెంకటేశ్వరారవు, వాకా మాధవరావు, ఎస్.సోములు, వాసు పాల్గొన్నారు.

నిజాంపట్నం: బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేసిన సర్దార్ గౌతులచ్చన్న పేరును శ్రీకాకుళం జిల్లాకు ఖ రారు చేయాలని స్థానిక బీసీ సంక్షేమ సమితి మండల అధ్యక్షుడు కొపనాతి నాగబాబు అన్నారు. బుధవారం కూచినపూడి మంలంలోని గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పాల వెంకటేశ్వరరావు, సోమయ్య, సోమేషు, మట్టా ఆంజనేయులు, పులిగడ్డ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: సర్దార్ గౌతులచ్చన్న 109వ జయంతి సందర్భంగా మండలంలోని గౌడ సంఘం వారు నివాళులు అర్పించారు. బుధవారం గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం వారు చెరుకుపల్లి నుంచి గూడవల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి, గుళ్ళపల్లి, కస్తూరిపేట, మెట్టగౌడపాలెం, నడింపల్లి, గూడవల్లి, యేమినేనివారిపాలెం, జొన్నలగడ్డవారిపాలెం గౌడ యువత పాల్గొన్నారు.


చెరుకుపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న చిత్రం


నిజాంపట్నంలో..

వెదసాగులో మెలకువలు పాటించాలి

రేపల్లె: వెదసాగు చేస్తే తగిన మెలకువలు పాటించాలని ఏవో అంజిరెడ్డి అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుడ్డికాయలంక, బేతపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల దిగుబడి పెరుగుతుందని, భూసారమూ పెరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ సాగులో సకాలంలో వ్యవసాయాధికారుల సలహాలు తీసుకోవడం ద్వారా పంటలను సస్యరక్షణలో సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వనితా కార్డును సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఎస్ ఆర్టీసీ ప్రవేశపెట్టిన ఇంటింటికీ వనితాకార్డు స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీఎం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు వనితాకార్డును పొందవచ్చన్నారు. రూ.100తో రెండు సంవత్సరాల కాలపరిమితితో ఈ కార్డు పొందవచ్చన్నారు. కార్డు పొందిన ప్రతి కుటుంబ సభ్యునికి లక్ష రూపాయల ప్రమాదబీమా సౌకర్యం ఉందన్నారు.

గురుకుల బాలికల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజాంపట్నం: గురుకుల బాలికల పాఠశాలల ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.సుబ్బయ్య బుధవారం తెలిపారు. మత్స్యకారుల, వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, అనాథ బాలికలు 5, 6వ తరగతుల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 2017-18లో 5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 40 సీట్లతో నూతన బాలికల గురుకుల పాఠశాలను నిజాంపట్నంలో ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ, ప్రవేశపరీక్ష ఈనెల 21న పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సినిమాగైడ్

శ్రీకృషా	గౌతమ్‌నంద
బసవేశ్వర	జయ జానకి నాయకా

నేడు రైతులకు అవగాహన సదస్సు

సత్తెనపల్లి: పట్టణంలోని మార్కెట్ యార్డులో ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆధ్వర్యంలో లాంఫాం శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని స్పీకర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రైతులు అంతా సదస్సులో పాల్గొనాలని కోరారు.

గృహ నిర్మాణాల పరిశీలన

ముప్పాళ్ళ: మండలంలోని దమ్మాలపాడు, బొల్లవరం గ్రామాల్లోని ఎన్‌టిఆర్ గృహ నిర్మాణాలను హౌసింగ్ ఏఈ రాజశేఖరరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. రెండవ విడత గృహాలు కూడా మంజూరయ్యాయన్నారు.

వాహన చోదకులకు కళ్లెం

తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు


వాహనాలను తనిఖీ చేస్తున్న పట్టణ సీఐ సాంబశివరావు

సత్తెనపల్లి: వాహనచోదకులపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. సత్తెనపల్లి పట్టణ, రూరల్, ముప్పాళ్ళ, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు పోలీసుస్టేషన్ల పరిధిలోని ఎస్‌ఐలు, సిఐలు ప్రతిరోజూ తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవటంలో వెనకడుగు వేయటం లేదు. తనిఖీలను సత్తెనపల్లి డీఎస్పీ మధుసూధనరావు కూడా పర్యవేక్షిస్తున్నారు. వాహనదారులు డ్రైవింగ్ సమయంలో నిబంధనలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని రూరల్ సీఐ కోటేశ్వరరావు, పట్టణ సీఐ సాంబశివరావులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన చర్యలలో భాగంగా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులపై, ఆటోలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడికక్కడే వాహనాలను నిలిపివేసి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇవ్వటంతో పాటు జరిమానా విధిస్తున్నారు. ఎక్కువగా మరణాలు రోడ్డు ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని, అవి కూడా ద్విచక్రవాహనాల కారణంగానే సంభవిస్తున్నాయని నివేదికలు చెబుతున్నందున నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కూడా కేసులు నమోదుచేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. హెల్మెట్ కూడా వాడాలని పోలీసులు సూచిస్తున్నారు. వాహనదారులకు నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించండి, క్షేమంగా గమ్యం చేరండి అనే నినాదంతో పోలీసులు ప్రచారం చేస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో రోడ్లపై నిబంధనలు అతిక్రమిస్తే జరిగే పరిణామాలను వివరిస్తున్నారు. కోర్టులో జరిమానాలు విధించటం, పోలీసులు జరిమానాలు విధించటం వల్ల వాహనదారులు పలువురు రోడ్లపై వచ్చేటప్పుడు జాగ్రత్తలతో వ్యవహరిస్తున్నారు.

బాధపడిన బాగుండాలనే మా ఆలోచన



మేము తీసుకుంటున్న చర్యలకు కొందరు బాధపడవచ్చు. రోజు ఏమిటీ ఈ తనిఖీలు అనుకోవచ్చు. కానీ ఎవరు బాధపడిన అందరూ బాగుండాలనేదే మా ఆలోచన. కొంతకాలం ఈ విధంగా తనిఖీలు కొనసాగితే తప్పనిసరిగా వాహనాలు నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. నిబంధనలు పాటించటం ద్వారా వాహనదారులు పోలీసుశాఖకు సహకరించి క్షేమంగా ఇంటికి చేరతారు.

- పట్టణ సీఐ సాంబశివరావు.

మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదు



మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఇవ్వరాదు. లైసెన్స్‌లు కలిగి ఉన్న యువతీ, యువకులే ద్విచక్రవాహనాలను నడపాలి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి.

- రూరల్ సీఐ కోటేశ్వరరావు.

సివిల్ సప్లై గోదామును తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్


గోదామును తనిఖీ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పుండ్‌కర్, తహసీల్దార్ సుజాత

సత్తెనపల్లి: ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పుండ్‌కర్ బుధవారం సాయంత్రం మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోదామును తనిఖీ చేశారు. గోదాములో ఉన్న బియ్యం బస్తాలను, రికార్డులను పరిశీలించారు. పూర్తి వివరాలను గోడౌన్ ఇన్‌చార్జి కరుణకుమార్ ఆయనకు వివరించారు. మధ్యాహ్న భోజన పథకానికి, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపే బియ్యం బస్తాలపై ముద్ర వేయాలని గౌడౌన్ ఇన్‌చార్జికి సూచించారు. బియ్యం వృధా కాకుండా చూడాలన్నారు. మొత్తం 3 బస్తాల బియ్యం తేడా ఉన్నట్లు ఆయన గుర్తించారు. మూడు బస్తాల తేడా గురించి కూడా గోడౌన్ ఇన్‌ఛార్జ్ ఆయనకు వివరించారు. ముప్పాళ్ళ మండలంలోని అన్ని రేషన్ షాపులను కూడా పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ముప్పాళ్ళ తహసీల్దార్ సుజాతకు సూచించారు.

ఆఫీసర్స్ వాయిస్

25 శాతం పైగా పూర్తయిన ప్రిస్ సర్వే

ఈవోపీఆర్డీ వెంగళరావు



సత్తెనపల్లిరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయితీ రాజ్ ఇన్‌ఫర్‌మాటిక్ సిస్టం (ప్రిస్) సర్వే జరుగుతుంది. ఇప్పటికే 25 శాతంపైగా సర్వే పూర్తయింది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గృహాల పొడవు, వెడల్పులను, ఇంటి ఆవరణలో ఉన్న ఖాళీ ప్రదేశం పొడవు, వెడల్పులను కొలిచి ప్రిస్ యాప్‌లో ఎంటర్ చేస్తారు. అంతేకాక ఇంటిలో సర్వ సౌకర్యాలు ఉన్నాయా, మీడియంగా ఉన్నాయా, సాధారణంగా ఉన్నాయా అన్న వివరాలను కూడా యాప్‌లో నమోదు చేస్తారు. దీనిద్వారా ఇంటి విస్తీర్ణాన్ని బట్టి పన్ను వస్తుందన్నారు. సర్వేకు వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు ప్రజలు సహకరించాలి.

నియోజకవర్గ అభివృద్ధికి కోడెల కృషి : డాక్టర్ విజయలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పూనాటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని సేఫ్ మందుల కంపెనీ ఎండీ, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కుమార్తె డాక్టర్ పూనాటి విజయలక్ష్మి అన్నారు. పట్టణ తెలుగు మహిళా సమావేశం బుధవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో జరిగింది. సమావేశంలో పాల్గొన్న విజయలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో డీఆర్‌డీఏ, వెలుగు, మెప్మా ద్వారా డ్వాక్రా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. అర్హులైన వారికి రుణాలు అందిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేస్తుందన్నారు. స్పీకర్ నాయకత్వంలో దళితవాడల అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలుగు మహిళలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు కందిమళ్ళ రజని, తోట అంబికా, గుజ్జర్లపూడి వినోదిని, ఆర్.సీతామహాలక్ష్మి, జె. సంధ్యా పాల్గొన్నారు.

మంత్రి నారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసన

సత్తెనపల్లి: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం తాలూకా సెంటర్‌లో ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కోడిరెక్క దేవదాసు, చల్లంచర్ల సాంబశివరావు, పేరిపోగు సుగుణమ్మ, అచ్యుత శివప్రసాద్, గార్లపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే గ్రామసభ : తహసీల్దార్


రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శంకరబాబు

పెదమక్కెన(సత్తెనపల్లిరూరల్): భూ సంబంధ సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహిస్తుందని తహసీల్దార్ శంకరబాబు అన్నారు. మండలంలోని పెదమక్కెనలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అడంగల్‌లో తప్పులు, పేరు నమోదు చేయటంతో పాటు భూమికి సంబం .దించి ఎటువంటి సమస్యలు ఉన్నా గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుల సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించటం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు. అడంగుల్‌లో తప్పుల సవరణకు, పేరు నమోదుకు 21 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వో సుబ్బారావు, మండల ల్యాండ్ సర్వేయర్ రఘుపతి, ఏఎస్ఓ శివబాబు, కంప్యూటర్ ఆపరేటర్ షబ్బీర్, సర్పంచ్ గోపిదేశి సుజాత, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మందడపు సాంబశివరావు, గోపిదేశి రామారావు పాల్గొన్నారు.

రసంపీల్చే పురుగు వల్ల ఆకులు పసుపుపచ్చగా మారతాయి : ఏఈవో


మాదలలో పత్తి పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో సుజాత, తహసీల్దార్ జి.సుజాత

కంకణాలపల్లి(సత్తెనపల్లి రూరల్): రసం పీల్చే పురుగు పత్తి పంటను ఆశిస్తే పత్తి ఆకులు పసుపచ్చగా మారతాయని ఏఈవో అహ్మద్ అన్నారు. మండలంలోని కంకణాలపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించిన ఏఈవో మాట్లాడుతూ రసం పీల్చే పురుగు ఆశిస్తే ఆకులు పూర్తిగా ఎర్రబడి ముడుచుకుంటాయన్నారు. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు, డైమిథోయేట్ 2 మిల్లీలీటర్లలో ఏదో ఒక దానిని లీటర్ నీటిలో కలిపి ఆకుల అడుగుభాగం తడిచేలా పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు చంద్రకళ, పద్మజ, పీపీ నాగమణి, కొబ్బరి అశోక్, అభ్యుదయ రైతులు, రైతులు పాల్గొన్నారు.

మాదలలో...

ముప్పాళ్ళ: పత్తిలో రసం పీల్చు పురుగుల వలన ఆకులు చివరిలో పసుపు పచ్చగా మారి, ఆకులు ఎర్రబడి ముడుచుకుంటాయని వీటిని నివారించాలని ఏవో సుజాత అన్నారు. మాదలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం పత్తి పొలాలను పరిశీలించారు. ఏవో వెంట తహసీల్దార్ జి.సుజాత, ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు కూడా ఉన్నారు. ఏవో సుజాత మాట్లాడుతూ కౌలు రైతులందరూ వ్యవసాయ శాఖ జారీ చేసే సాగు ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది భార్గవి, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



మాదల గ్రామసభలో రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పుండ్‌కర్

ముప్పాళ్ళ: మండలంలోని మాదలలో జరుగుతున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పుండ్‌కర్ బుధవారం పరిశీలించారు. రైతులు కార్యక్రమాన్ని ఉపయోగించుకొని భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ముందుగా మాదల హైస్కూల్‌లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యం లావుగా ఉండటంతో విద్యార్థులు భోజనం చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని గమనించి సివిల్ సప్లై ఉన్నతాధికారులతో మాట్లాడారు. పాఠశాల రికార్డుల నిర్వహణను హెచ్‌ఎం జె.లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, ఆర్‌ఐలు సత్యం, శ్రీనివాసరావు, వీఆర్వోలు రస్కిన్, వెంకయ్య, నారాయణ, దిలీప్ ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో వైద్య విద్యార్థులు

కంటెపూడి, కట్టావారిపాలెం(సత్తెనపల్లిరూరల్): వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని విద్యార్థులకు వైద్య విద్యార్థులు సూచించారు. మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంటెపూడి, కట్టావారిపాలెం గ్రామాలలో బుధవారం స్వాస్థ్య విద్యావాహిని కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను వైద్య విద్యార్థులు సంజీవకుమార్, పునీత్‌చౌదరి, శ్రీనివాసరావు సందర్శించారు. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు తెలియజేశారు. గర్భవతులు, బాలింతలను కలిసి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నటరాజ్, చిన్న కోటమ్మ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు



విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రామకృష్ణాపురం(సత్తెనపల్లిరూరల్): తగు జాగ్రత్తలు తీసుకుంటే అగ్నిప్రమాదాలను నివారించవచ్చని స్థానిక అగ్నిమాపక అధికారి రామకృష్ణారావు అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, వాటి నివారణ గురించి బుధవారం అవగాహన కల్పించారు. గృహాలలో విద్యుత్, గ్యాస్ వల్ల ఎలా ప్రమాదాలు జరుగుతాయి, మంటలను ఆర్పే పద్ధతులను ప్రయోగాత్మకంగా విద్యార్థులకు చూపించారు. ప్రయోగాలలో వారిని భాగస్వాములను చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కేఎస్‌వీ స్వర్ణకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంఈవో



ముప్పాళ్ళ: మండలంలోని లంకెలకూరపాడులో ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో ఒంగోలు రాజు బుధవారం పరిశీలించారు. ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

లంకెలకూరపాడులోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో ఒంగోలు రాజు

అమ్మకాలకు సిద్ధంగా గణనాథులు

● ఉత్సవాలకు ఇప్పటినుంచే సన్నాహాలు ● పెరిగిన విగ్రహాల ధరలు



నరసరావుపేట రోడ్డులో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

సత్తెనపల్లి: వినాయకచవితి ఉత్సవాలకు సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో సన్నాహాలు ప్రారంభమయ్యాయి. వినాయ కచవితి ఇంకా 10 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు పట్టణంలోని వివిధ వార్డుల ప్రజలతో పాటు సత్తెనపల్లి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. హిందువుల పండుగల్లో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో వినాయకచవితి ఒకటి. ఈ ఉత్సవాలను గ్రామాల్లో, పట్టణంలో ఐదు రోజుల నుంచి 11 రోజుల వరకు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఇప్పటికే పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో రకరకాల విగ్రహాలు అమ్మకాలకు సిద్ధమయ్యాయి. వినాయక చవితి ఉత్సవాలు ప్రధానంగా వార్డుల్లో, గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీలు చేస్తాయి. ఉత్సవాల ఖర్చు కోసం చందాలు వసూలు చేయటం, కొందరు స్వతహాగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో ఉన్న విగ్రహాలు రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలుకుతున్నాయి. పండుగ ముందుగానే కొనుగోలు చేస్తే తక్కువ ధరలు ఉంటాయని కొంతమంది యువజన సంఘాల వారు ముందుగానే విగ్రహాలకు అడ్వాన్సులు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఈసారి వినాయక విగ్రహాలకు ఉపయోగించే ముడిసరుకుతో పాటు కలర్స్ ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, దీంతో గత ఏడాదికంటే ఈ సారి విగ్రహాల ధరలు కూడా ఎక్కువగా ఉంటాయని వ్యాపారస్థులు చెబుతున్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

ధూళిపాళ్ళ, భాగ్యనగర్‌కాలనీ (సత్తెనపల్లిరూరల్): మండలంలోని ధూళిపాళ్ళ ఆంధ్రాబ్యాంక్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని, భాగ్యనగర్‌కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసుల పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం 120 మంది విద్యార్థులకు సహకార సంఘం ద్వారా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ ఎండీ ఆర్.సురేష్‌కుమార్, ఎకౌంటెంట్ చల్లా రత్తయ్య, డైరెక్టర్ కొత్త శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎంలు అచ్చయ్య, భైరాగి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాస్‌లు పంపిణీ చేస్తున్న సంఘ అధ్యక్షుడు గురవయ్య

రోటరీక్లబ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో...

అబ్బూరు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని అబ్బూరు మండల పరిషత్ ప్రాథమి క పాఠశాలలో రోటరీక్లబ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యురాలు, దాత రాతంశె ట్టి మహాలక్ష్మీ అందించిన నోట్‌బుక్స్, పలకల ను క్లబ్ అధ్యక్షుడు కోనంకి మారుతి బుధవా రం విద్యార్థులకు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున కంటెపూడిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.60 వేల విలువైన 20 ఇనుప బెంచీలను కూడా క్లబ్ ద్వారా బహూకరించినట్లు మారు తి చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా ర మేష్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పెద్ధిం టి వెంకటేశ్వర్లు, ఎల్.రవి, పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, క్లబ్ సభ్యులు గన్నమనేని శ్రీనివాసరావు, ఊట్ల విశ్వనాథం, రాతంశెట్టి మహాలక్ష్మీ, శివన్నారాయణ, మల్లిఖార్జునరావు, విక్టర్, వంగర సుబ్బారావు, ఉపాధ్యాయులు వసంతకుమారి, శ్రీదేవి పాల్గొన్నారు.

మాదలలో...

ముప్పాళ్ళ: మండలంలోని మాదల ఉర్దూ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు దాతల సహాయంతో ఉపాధ్యాయులు పి.సయ్యద్ మస్తాన్‌వలి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నేరువ లక్ష్మారెడ్డి రూ.5 వేలను అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె జిలాని, అంజాత్‌ఖాన్, గ్రామస్థులు ఎం.సుభాని, శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే సైదా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



పట్టణంలో బుధవారం ఉదయం వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులుపడ్డారు. - సత్తెనపల్లి

సత్తెనపల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

టమాటా	- 50
వంకాయ	- 24
బెండకాయ	- 23
బీరకాయ	- 20
కాకర	- 24, 30
మిర్చి	- 24
క్యాబేజి	- 20
దొండకాయ	- 12, 25
దోసకాయ	- 16
గోరుచిక్కుడు	- 22
పొట్లకాయ	- 20
క్యారెట్	- 62
క్యాలిఫ్లవర్	- 30
బీట్‌రూట్	- 27
కీరదోస	- 23
క్యాప్సికం	- 52
బీన్స్	- 62
చిక్కుడుకాయలు	- 36
బంగాళదుంప	- 16
అరటికాయ	- 5, 6
మునగకాయ	- 6, 7
ఆకుకూరలు కట్ట	- 5

మురుగునీటి శుద్ధి ప్లాంట్లకు శ్రీకారం

- రూ.18.5 కోట్లతో 10 ఎంఎల్‌డి ఎస్టీపీ ప్లాంటు
- రాష్ట్రంలోనే తొలిసారిగా మొక్కల ద్వారా నీటి శుద్ధి ప్లాంటు
- కలిసొస్తున్న అమృత్ నిధులు


చంద్రబాబునాయుడు కాలనీలో పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకట్రావు


జ్యోతిబా పూలే కాలనీ వద్ద ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రాంతం


చంద్రబాబునాయుడు కాలనీలో ప్లాంటు ఏర్పాటు చేసే ప్రాంతం

తెనాలి రూరల్ : పట్టణంలో పంట కాల్వలలో మురుగు నీరు కలుస్తూ వాతావరణం కలుషితంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరకనుంది. కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండి వచ్చే దుర్వాసనకు పరిష్కారం త్వరలో రానుంది. స్వచ్ఛతలో తెనాలి పురపాలక సంఘం మరో ముందడుగు వేస్తే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొక్కల ద్వారా నీటిని శుద్ధి 2ఎంఎల్‌డి అంతర్జాతీయ స్థాయి మురుగు నీటి శుద్ధి ప్లాంటుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా మూడు డెల్టా రైతులకు ప్రకాశం జిల్లా వరకు నీరందించే పంట కాల్వలు పట్టణం నడిబొడ్డున పారుతూ ఉంటాయి. వాటితో పాటు ఇంకా అనేక చిన్న చిన్న చానల్స్ ఉన్నాయి. గృహాల నుండి వాడుక నీరు, వర్షపు నీరు వగైరా పట్టణ శివారు ప్రాంతాల వరకు మురుగు కాల్వల ద్వారా వెళ్లి అక్కడ పంట కాల్వలలో కలుస్తుండటంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. పంట కాల్వలలో మురుగు నీరు, చెత్తా చెదారం కలవడంతో మురుగు మయంగా మారుతుండటంతో రైతుల నుండి ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అందు కోసం ప్రత్యామ్నాయంగా మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుకు పురపాలక సంఘం దృష్టి సారించింది. పట్టణంలోని జ్యోతిబా పూలే కాలనీ ప్రాంతంలో పాత డ్రైనేజీ ప్లాంటు ఏరియాలో ఒకటి, 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీ శివారులో ఒకటి ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్లాంటు ద్వారా నీటిని శుభ్రపరిచి వ్యవసాయదారులకు సాగు నీరుగా అందించవచ్చని, ఈ నీరు పంటలకు బాగా ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు. శుద్ధి తర్వాత వచ్చే వ్యర్థాలు ఎరువుగా ఉపయోగపడుతుందని, దీనిని అమ్మడం ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం కూడా వస్తుందని అంటున్నారు. 4 వార్డులకు కలిపి ఒక చోట పెద్ద ట్యాంకు ఏర్పాటు చేస్తారు. ఆయా ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీరు కాల్వల ద్వారా అక్కడకు చేరుతుంది. ఇక్కడ నుండి ఎస్‌టిపి ప్లాంటు నీటిని పంపింగ్ చేస్తారు. మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌లో ఉన్న ఫిల్టర్ బెడ్, ప్యూరిఫైర్ల ద్వారా నీరు శుద్ధి అయి బయటకు వస్తుంది. శుద్ధి చేయబడిన నీరు ఒక పక్కకు, మురుగు నీటితో నుండి వ్యర్థాలు మరో పక్కకు చేరతాయి. అమృత్ పథకంలో భాగంగా తొలి విడతలో తెనాలి, చిలకలూరిపేట, పొన్నూరు, గుంటూరు, బాపట్ల తదితర ప్రాంతాలలో ఒకేసారి టెండర్లు పిలిచే అవకాశం ఉంది. తెనాలిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే 2ఎంఎల్‌డి మోడల్ ఎస్‌టిపి ప్లాంటుకు మినహా మిగిలినవన్ని టెండర్ దశకు రానున్నాయి. అమృత్ పథకం ద్వారా వస్తున్న నిధులతో పట్టణంలో రూ.60 లక్షల వ్యయంతో ఉడా కాలనీలో పార్కు ఏర్పాటుతో పాటు ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్న లక్ష్యంతో రూ.8.5 కోట్ల వ్యయంతో కుళాయి కనెక్షన్లు కూడా తెనాలిలో ఇస్తున్నట్లు ఎంఈ సత్యనారాయణ తెలిపారు. ఎస్‌టిపి ప్లాంట్‌లను ఏడాదిన్నర లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు పురపాలక సంఘ అధికారులు చెబుతున్నారు. పట్టణాన్ని మురుగు రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఎస్‌టిపి ప్లాంట్‌లు దోహదం చేస్తాయని చెబుతున్నారు. విజయవాడ సింగ్‌నగర్, రామలింగేశ్వరనగర్, ఆటోనగర్ తదితర ప్రాంతాలలో ఎస్‌టిపి ప్లాంటు విజయవంతంగా నడుస్తున్నాయని తెనాలిలో కూడా మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద నగరాలకు దీటుగా పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని అంటున్నారు. పట్టణంలో భవిష్యత్‌లో ఎస్‌టిపి ప్లాంటులు ఉపయోగపడతాయని అంటున్నారు. సల్లెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాట్ల ద్వారా కొంత మేర భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడవచ్చని అధికారులు చెబుతున్నారు. వీలైనంత త్వరలో ఎస్‌టిపి ప్లాంట్లు ఏర్పాటు చేస్తే పంట కాల్వలలో మురుగు నీరు కాల్వ కుండా చూడవచ్చని, తద్వారా ఇబ్బందులు నుండి బయట పడవచ్చని రైతులు, పలువురు ప్రజలు అంటున్నారు.

బహుళ ప్రయోజనాలు



సల్లెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుతో బహుళ ప్రయోజనాలున్నాయి. మురుగునీరు పంట కాల్వలలో కలవకుండా చూడవచ్చు. నీటిని శుద్ధి చేసి బయటకు పంపడం ద్వారా శివారు ప్రాంతాలు మురుగుమయం కాకుండా ఉంటాయి. కాల్వలలోకి చెత్తాచెదారం చేరి అపరిశుభ్రం కాదు. రైతుల సమస్యల పరిష్కారం అవడంతో పాటు శుద్ధి చేసిన నీటితో పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. పట్టణంలో దుర్వాసన వెదజల్లడాన్ని అరికట్టవచ్చు. శుద్ధి చేసిన అనంతరం వచ్చే వ్యర్థాలు ఎరువుగా ఉపయోగపడతాయి. తద్వారా పురపాలక సంఘానికి ఆదాయం వస్తుంది.

- సత్యనారాయణ, ఎంఈ

ఆటోను ఢీకొట్టిన కారు

తెనాలి క్రైం : మండలంలోని జగ్గడిగుంటపాలెం సమీపంలో తెనాలి-పెదరావూరు ప్రధాన రహదారిపై బుధవారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. తాలుకా పోలీసుల కథనం మేరకు తెనాలి నుంచి కొల్లూరు వెళుతున్న ఆటోను జగ్గడిగుంటపాలెం వంతెన సమీపాన వెనక వస్తున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఆటో పల్టీ కొట్టి ముందున్న బైకిస్టుపై పడింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐనాబత్తుని గణపతి అనే వ్యక్తి తలకు గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్‌తో సహా మిగిలిన నలుగురు ప్రయాణికులు, బైకిస్టు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆటోను ఢీకొన్న కారును ప్రయాణికులు గాని, ఆ ప్రాంతంలోని వారు గాని గుర్తించలేదు. బాధితులను తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నేతలు

తెనాలి క్రైం : దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని రాష్ట్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అన్నవరపు కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రకాశంరోడ్డులోని రజక చెరువు సెంటర్ వద్ద ఆదినారాయణ దిష్టిబొమ్మను మాల మహానాడు నేతలు దహనం చేశారు. దళితుల మనోభావాలను కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ మాలమహానాడు అధ్యక్షుడు కనపర్తి అనీల్‌కుమార్, నాయకులు జ్యోతుల బాబి, ఉన్నవ సాల్మన్, మంచాల సందీప్, జాన్సన్, డి.రాఘవ, గుమ్మడి సంపత్, అక్కిదాసు కిరణ్‌కుమార్, పిల్లి ప్రభాకర్, ఎం.పీటర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుంటే కఠినచర్యలు

విద్యుత్ ఏడీఈ విశ్వేశ్వరప్రసాద్



తెనాలి రూరల్ : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతి తీసుకుని, అందుకు సంబంధించిన రుసుం మొత్తాన్ని చెల్లించి విద్యుత్ వినియోగించుకోవాలని విద్యుత్ ఏడీఈ విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మండపాలకు 9 రోజుల వరకు విద్యుత్ వినియోగించేందుకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. కిలోవాట్ రూ.2350, రెండు కిలోవాట్స్ రూ.3850 చొప్పున అక్కడ అవసరాన్ని బట్టి విద్యుత్ అధికారులు సూచించిన మేరకు ఫీజు చెల్లించాలని అన్నారు. విద్యుత్ శాఖ బిల్లు చెల్లించిన రశీదు ఉంటేనే పోలీసు శాఖ అనుమతిస్తారని అన్నారు. అనుమతి లేకుండా విద్యుత్ వాడితే క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు మూడింతల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మండపాలతో పాటు విద్యుత్ వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం చేసే ముందు రోజు తమకు సమాచారం ఇస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

తెనాలి రైతు బజారులో

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-48, వంకాయ-28, బెండ-14, మిర్చి- 30, కాకర-14, బీర-14, క్యాబేజి-20, క్యారెట్-54, దొండ-16, బంగాళదుంప-20, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-22, దోస-10, సొర-07, పొట్ల-5, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 26, కీర-26, బీన్స్-64, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- నేనే రాజు నేనే మంత్రి, **స్వరాజ్-** జయ జానకి నాయక , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ -** దువ్వాడ జగన్నాథం, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ -**లై, **అలంకార్ -**సుబ్బు, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి -** జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** గౌతమ్‌నంద

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

రైతు ప్రయోజనాలకు పెద్ద పీట

జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి

తెనాలి క్రైం : రైతు ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యవసాయాన్ని పండగ చేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో కచేరీ వద్ద రెవెన్యూ గ్రామసభ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జయలక్ష్మి మాట్లాడుతూ ఈ కోవలోనే రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన కుండా తమ భూమి వివరాలు ప్రక్రియను ఆన్‌లైన్ చేసి రెవెన్యూ సేవలకు సరళతరం చేసినట్లు వివరించారు. రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. రైతులు గ్రామ సభల ద్వారా తమ భూమికి సంబంధించిన తప్పులను సరి చేసుకోవచ్చన్నారు. పాసు పుస్తకాలు, అడంగళ్, ఎల్ఈసీ కార్డులు, అడంగళ్‌లో ఆధార్ నమోదు, ప్రభుత్వ భూముల పట్టికలో అభ్యంతరాలు తదితర సమస్యలకు పరిష్కార వేదికగా గ్రామసభలో నిలవనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ వారివారి గ్రామాలలో జరిగే సభలలో భూ సమస్యలను అర్జీదాఖలు చేసి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ పి.బాలాజీసింగ్, సర్పంచ్ కె.సామ్రాజ్యం, ఆర్ఐ రమేష్‌మెహర్, పంచాయతీ కార్యదర్శి ఎం.కిషోర్, వీఆర్వో డి.నాగజ్యోతి, సర్వేయర్ గోపాలరావు, ఎఎస్‌వో వాసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





పాసు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి., అత్తోటలో దరఖాస్తు అందజేస్తున్నరైతు

రైతు సమస్యలు పరిష్కంచడమే ధ్యేయం..

అత్తోట (కొల్లిపర): భూ సంబంధమైన సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణమూర్తి తెలిపారు. బుధవారం మండలం లోని అత్తోటలో రెవెన్యూ అధికారులు రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభ నిర్వహించారు. రెవెన్యూ అధికారులు రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. భూ సంబంధిత సమస్యలపై రైతులు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే 1-బీ ఖాతా నమూనాలలో చిన్నచిన్న తప్పులను సరిచేసి రైతులకు గ్రామసభల్లో తిరిగి ఇస్తున్నట్లు తెలియజేశారు. పెండింగ్ భూవివాదాలను పరిష్కరించేందుకే గ్రామ సభ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఆర్ఐ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎరువులకు ఆధార్ ఉపసంహరించాలి

తెనాలి అర్బన్ : రైతులకు ఎరువులు పంపిణీ చేసే అంశంలో ఆధార్ అనుసంధానాన్ని ఉపసంహరించాలని పలువురు రైతులు కోరారు. ఈ విధానం అమలుతో పడుతున్న ఇబ్బందులను సంగం జాగర్లమూడికి చెందిన కొత్త రమేష్‌బాబు, పాలడుగు శ్రీను, సాయికృష్ణ, యోబు తదితరులు బుధవారం 'ఆంధ్రజ్యోతి' దృష్టికి తెచ్చారు. ఆధార్ అనుసంధానంలో ఈ పోస్ మిషన్లు ఏర్పాటు చేశారని, రైతుల వేలిముద్రలు తీసుకోకపోవడంతో సకాలంలో ఎరువులు అందక పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

తెనాలి అర్బన్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన కమిటీ వెంటనే అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. పలు రకాల యూనియన్లు దుష్ప్రచారం చేస్తున్నాయని, ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ డివిజన్ కార్యదర్శి మేడా ఏసు బుధవారం చెప్పారు. జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలని, పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమ్మె చేపట్టామన్నారు. డివిజన్‌లోని పలు మండలాల్లో బ్రాంచ్ పోస్టాఫీసులు, సబ్ పోస్టాఫీసుల్లో సిబ్బంది విధులను బహిష్కరించినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కిరణ్‌కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు క్వింటాళ్ల రేషన్ పట్టివేత

తెనాలి క్రైం : దుగ్గిరాల, చిలుమూరులో సేకరించిన రేషన్ బియ్యాన్ని తెనాలి అక్రమంగా తరలిస్తుండగా తాలూకా పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. తాలూకా ఎస్ఐ టి.అనీల్‌కుమార్ వివరాల ప్రకారం.. సంగంజాగర్లమూడికి చెందిన భాగ్యరాజు అనే వ్యక్తి ఆటోలో ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసింది. విషయం తెలుసుకుని దాడి చేయగా గుడివాడ గ్రామంలో మంగళవారం రాత్రి పట్టుబడినట్లు చెప్పారు. ఆటోను అదుపులోకి తీసుకుని రెవెన్యూ అధికారు లకు అప్పగించినట్లు వివరించారు.

కృష్ణ మందిరానికి శంకుస్థాపన

తెనాలి కల్చరల్ : స్థానిక ఐతానగర్‌లోని యాదవ పాలెంలో శ్రీకృష్ణ మందిరానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. గ్రామస్తుల విరాళంతో మందిరాన్ని నిర్మిస్తున్నట్లు శ్రీకృష్ణ యూత్ సభ్యులు చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, టీడీపీ నాయకులు ఈదర అంకినీడు, ఈదర పూర్ణచంద్, గుమ్మడి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ గడవర్తి సుబ్బయ్య, కన్నెగంటి మురళీకృష్ణ, పట్టణ బీసీ అధ్యక్షుడు మేడిబోయిన గంగా యాదవ్, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు. పినపాడులోని శ్రీకృష్ణ మందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎం.వెంకట్, ఎ.శివయ్య, నాగరాజు, గోపి, సిద్దూ, అంకమరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ సెంటర్ శ్రీకృష్ణ మందిరం వద్ద అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆవుల మురళీకృష్ణ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు.



మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిట్ర కనకదుర్గ, బి.శ్రీనివాసరావు, గంగాదేవి, పాములు, రైల్వే స్టేషన్ సెంటర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కుంభవృష్టితో జలమయమైన రోడ్లు

కొల్లిపర : మండలంలో బుధవారం సాయంత్రం ఆరు నుంచి 8 గంటల వరకు కుంభవృష్టి కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. మురుగు కాల్వలు స్తంభించాయి. వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం, గుదిబండివారిపాలెం, తూములూరు, చక్రాయపాలెం, అత్తోట తదితర గ్రామాల్లో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. గాలితో కూడిన వర్షం పడటంతో అధికారులు విద్యుత్ నిలిపివేశారు. విద్యుత్ రాత్రి 8.45 గంటల వరకు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.



కొల్లిపరలో జలమయమైన రోడ్డు

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కొల్లూరు : పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ డైరెక్టర్ గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద భగవాన్ బోనస్‌ను పంపిణీ చేశారు. మండల పరిధిలోని దోనేపూడి పాల కేంద్రంలో 154 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.3,69 లక్షలు అందజేశారు. 2016-17 సంవత్సరంలో సంగం డెయిరీకి 68544 లీటర్ల పాలను సేకరించి సరఫరా చేశారు. పంపిణీలో సంగం డెయిరీ మేనేజర్ పరుచూరి కృష్ణరాయలు, సూపర్‌వైజర్ నవీన్, కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్, మేనేజర్

పట్టాభిరామ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట



తెనాలి కల్చరల్ : స్థానిక రామస్వామిపేటలోని శ్రీపట్టాభిరామస్వామి దేవస్థానంలో నూతన విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. నాగేంద్రస్వామి, గణపతి, సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు దుర్గావరప్రసాద్, అర్చకుడు సుందరాచార్యులు పర్యవేక్షించారు. శ్రీధర్, విజయభాస్కర్, శివకుమార్ దంపతులు శాంతి కళ్యాణం నిర్వహించారు.

దాతల సహకారం సద్వినియోగించుకోవాలి

సర్పంచ్ కనపాల సుశీల



వల్లభాపురం(కొల్లిపర): దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని సర్పంచ్ కనపాల సుశీల అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం శివారు అరుంధతి నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు శిఖాపల్లి రమేష్ అందజేసిన నోట్‌పుస్తకాలు, క్రీడా సామగ్రిని ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. సమావేశంలో సుశీల మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అనేక మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. దాతలు పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావటం ముదావహం అన్నారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి కొత్తపల్లి కామేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎ.సుందరరావు, కోశాధికారి కె.కుమార్‌రాజా, బొక్కినాల ఇస్సాక్, వల్లభాపురం విద్యాసాగర్, డి.అరుణరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నదుల రక్షణకు చేయిచేయి కలపాలి



తెనాలి అర్బన్ : దేశంలో నదులను రక్షించేందుకు చేయిచేయి కలపాల్సిన అవసరం ఉందని భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.బ్రహ్మానందం పేర్కొన్నారు. నదుల రక్షణకు ఇషా ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమానికి మద్దతు ఇస్తూ వారితో కలిసి పని చేసేందుకు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నదుల రక్షణ, భారత సంరక్షణ అనే నినాదంతో ప్రజలను జాగృతం చేసేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. పాఠశాల నుంచి శివాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశంలోని అన్ని ప్రాంతాలు సాగు సమస్య గట్టెక్కి పంట దిగుబడి పెరుగుతాయమన్నారు. ఫౌండేషన్ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. స్వప్న, సీతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ముఖ్య ఉద్దేశం

వేమూరు : రైతుల భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి తెలియజేశారు. బుధవారం మండలంలోని చదలవాడ గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూమి నమోదులు తప్పులు సరి చేయడంతో పాటు అడంగల్ లోపాలను సరిచేయడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ద్వారా ఐదు అర్జీలు రాగా వాటిని వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. సభలో ఆర్ఐ లక్ష్మణరావు, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

దుగ్గిరాల : మండలంలోని పెదకొండూరులో బుధవారం అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఈమని సురేష్ అనే రైతుకు చెందిన ఇంటికి నిప్పు అంటుకుంది. రూ.50 వేలు, రెండు సవర్ల బంగారం మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. రెవెన్యూ అధికారులు విచారించారు. తక్షణ సాయంగా గురువారం రూ.5 వేలు అందిస్తామని తహసీల్దార్ ఎం.స్వర్ణ తెలిపారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి

భట్టిప్రోలు: ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు ఎంపీపీ వాకా సుధా తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో బుధవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు జరిగేలా సిబ్బంది మహిళలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా వుంచేందుకు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. వైద్యశాల పరిధిలోని ఉపకేంద్రాల్లో వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బండారు కుమారి, ఎంపీటీసీ తుపాకుల సమత, డాక్టర్ సీతాకుమారి, వైద్య సిబ్బంది సిరాజుద్దీన్, సుబ్బారావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు షెడ్డు పరిశీలన

కూచిపూడి(అమృతలూరు): డంపింగ్ యార్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో నరశింహులు సూచించారు. బుధవారం కూచిపూడిలో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డు షెడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, సర్పంచ్ బ్రహ్మానందం తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి వినతి

భట్టిప్రోలు: దివ్యాంగులకు స్థానిక సంస్థలు, చట్టసభలు, నామినేటెడ్ పదవులలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సీఎం నారా చంద్రబాబునాయుడును క్యాంప్ కార్యాలయంలో కలసినట్లు ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు జోజిబాబు బుధవారం తెలిపారు. కార్యక్రమంలో జి.ఆదిశేషు, పి.బాలకృష్ణ పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

దుగ్గిరాల : మండలంలోని ఈమని, చుక్కపల్లివారిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో సయ్యద్ అక్తర్ హుస్సేన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి వరినాట్లు వేసిన పొలాల్లో కలుపు నివారణ చర్యలు వివరించారు. వెద పెట్టిన, నాటు వేసిన 15 నుండి 20 రోజుల లోపు కలుపు నివారణకు మందులు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్, సౌజన్య, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు

రెవెన్యూ గ్రామసభ

గొడవర్రు : రెవెన్యూ గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ స్వర్ణలత తెలిపారు. గ్రామంలో రెవెన్యూ గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఏడు అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. అడంగల్ కాపీలకు సంబంధించి మూడు, పట్టాదారు పాసుపుస్తకాలకు రెండు, ఆధార్ నమోదుకు రెండు అర్జీలు అందినట్లు చెప్పారు. గ్రామ సభలోనే రైతులకు అడంగల్ కాపీలు అందజేశారు. ఆర్ఐ ఫణికుమార్, సర్పంచ్ సీహెచ్ నల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో రెవెన్యూ సమస్యల పరిష్కారం




మాట్లాడుతున్న పీసీ చైర్మన్ మురళీకృష్ణ, పత్రం అందజేస్తున్న ఆర్డీవో నరశింహులు, ఎంపీపీ నాగమల్లేశ్వరి

కొల్లూరు : రెవెన్యూ గ్రామసభల్లో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనంతవరం పంచాయతీ కార్యాలయంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. పీసీ చైర్మన్, జడ్పీటీసీ కోసూరి అప్పయ్య మాట్లాడారు. రైతులు రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో 20 అర్జీలు రాగా, వాటిలో 16 అడంగల్‌కు, 4 సర్వేకి వచ్చాయని తహసీల్దార్ ఎ.శేషగిరిరావు తెలిపారు. నూతన విధానంతో పాటు పుస్తకాలు పంపిణీని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడా శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగపరుచుకోవాలి..

అమృతలూరు : రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలను సద్వినియోగపరుచుకోవాలని ఆర్డీవో నరశింహులు పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడిలో బుధవారం రెవెన్యూ గ్రామ సభలను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి ప్రారంభించారు. కార్యక్రమానికి ఆర్డీవో నరశింహులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామ సభల్లో రైతులు తమ సంబంధించిన భూమి వివరాలు పరిశీలించుకోవాలని సూచించారు. తప్పులు ఏవైనా ఉంటే వెంటనే సరి చేయించుకోవాలని కోరారు. ఆరు అర్జీలు అందినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యురాలు మేకా విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ గౌతులచ్చన్నకు ఘన నివాళి



భట్టిప్రోలులో నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా కోశాధికారి సాయిబాబా

భట్టిప్రోలు: బీసీ వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పోరాడిన మహనీయుడు సర్దార్ గౌతులచ్చన్న ఆదర్శ ప్రాయుడని టీడీపీ జిల్లా కోశాధికారి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. గౌతు లచ్చన్న 109వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రం భట్టిప్రోలులో బుధవారం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు యువత నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వై.కరుణ శ్రీనివాసరావు, సంఘ అధ్యక్షుడు సుబ్బారావు, పి.నాగబాబు, శొంఠి శివాజీ, టి.సాయిబాబు, ఎ.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, వై.పాండు, వై.నాగరాజు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న జయంతి వేడుకలు..

అమృతలూరు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 107వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అమృతలూరులో బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గొట్టిపాటి గంగాధర్, మైనేని రత్నప్రసాద్, చిలువోల్లంక చంద్రం, కైతేపల్లి రాంబాబు, రంజానీ, నాగిడి శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రదర్శన



జంపని రహదారిపై ప్రదర్శన నిర్వహించిన పోలీసులు

వేమూరు: రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు తెనాలి-వేమూరు రహదారిలో జంపని షుగర్ ఫ్యాక్టరీ వద్ద బుధవారం ప్రదర్శన నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ వాడకపోతే కలిగే నష్టాలను తెనాలి తాలూకా ఎస్ఐ అనీల్ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నియంత్రణతో ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అంటూ ప్రజలతో నినాదాలు చేయించారు. ప్రదర్శనలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన దృశ్య రూపకాలు పలువురిని ఆలోచింపజేశాయి. ఈ మార్గంలో ప్రయాణికులు ఆగి మరీ ఈ ప్రదర్శన తిలకించారు.

వైష్ణవ సంప్రదాయంలో కృష్ణాష్టమి

వేమూరు : మండలంలోని జంపని చెన్నకేశవాలయంలో, వేమూరులోని వేణుగోపాల, పెరవలిలోని కేశవ మాధవ స్వామి ఆలయంలో బుధ వారం వైష్ణవ సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణాష్టమి వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. విష్ణు సహస్రనామ పూజలు చేశారు. ఆలయ, గ్రామ ఉత్సవాలతో మోదీ కారంపై సాదాన్ని భక్తులకు వినియోగించారు. జంపనిలో శ్రీచెన్నకేశవ స్వామిని పుష్పమాలిక లతో సుందరంగా అలంకరించారు. ఆవు నేతి దీపాల కాంతులలో భక్తులకు స్వామి దర్శనం ఏర్పాటు చేశారు.

వరికి జీవన ఎరువులు మేలు

చుండూరు : వరినాట్లు పూర్తి కాగానే పైరు వేరు వ్యవస్థ బలపడటానికి ద్రవ రూప జీవన ఎరువులు ఉపయోగించాలని ఏవో ఆదిలక్ష్మి తెలిపారు. బుధవారం చినపరిమి, దుండిపాలెంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులతో మాట్లాడారు. వరి నాట్లు వేసిన వారం లోపు సేంద్రియ ఎరువులతో కలిపి ద్రవ రూప జీవన ఎరువులు వాడాలని రూ.300 విలువ చేసే దానిని రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని వివరించారు. దీనిని రసాయన ఎరువులతో కలిపి వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీలా శకుంతల, ఏఈవో శ్రీకాంత్, శ్రీనివాసరావు, దేవిలాల్, గ్రామ కార్యదర్శి రహమాన్ పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభ

చుండూరు : గ్రామాలలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎడ్వర్డ్ తెలిపారు. యడ్లపల్లి, దుండిపాలెంలో సభలు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి 11 అర్జీలు అందగా వాటిలో భూ సర్వే, ఆధార్ అనుసంధానం, అడంగల్, ఎల్ఈసీ కార్డులు ఉన్నాయని వీటిలో ఐదు సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీవరి సాగుతో అధిక దిగుబడి

కొల్లూరు : శ్రీవరి సాగు పద్ధతితో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయధికారి జి.ప్రేమ్‌సాగర్ బుధవారం మండల పరిధిలోని దోనేపూడి, చినపులివర్రు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ శ్రీ పద్ధతిలో వరి సాగును తక్కువ నీటితో పండించవచ్చన్నారు. సాధారణ పద్ధతిలో 20 కిలోల విత్తనాలు అవసరమైతే శ్రీ పద్ధతి సాగుకు రెండు కిలోల వరి విత్తనాలు సరిపోతాయని వివరించారు. రసాయనిక ఎరు వులు, పురుగు మందులు వాడకం బాగా తగ్గుతోందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీ ఈవోలు, రైతులు పాల్గొన్నారు.

నిమ్మతోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి

దుగ్గిరాల : మండలంలోని చిలువూరు, తుమ్మపూడి గ్రామాల్లోని నిమ్మతోటలను ఉద్యానవనశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. నిమ్మతోటల్లోని తెగుళ్ల సోకకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ఉద్యానవనశాఖ అధికారి ఎం బేబి రైతులకు వివరించారు. సకాలంలో నీరు అందే విధంగా చూసుకోవాలని, దిగుబడి పెంచేందుకు అధికారుల సూచనలు పాటించాలని కోరారు. స్థానిక రైతులు ఉద్యానవనశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విషజ్వరంతో వ్యక్తి మృతి

దుగ్గిరాల : మండలంలోని పేరుకలపూడికి చెందిన తాడిబోయిన రామారావు (40) ఢిల్లీలో విషం జ్వరంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. సైనికులకు ప్రవేటుగా దుస్తులు కుట్టే రామారావు నాలుగు రోజుల పాటు జ్వరంతో బాధపడ్డాడు. స్థానిక వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా కుటుంబసభ్యులు ఎవరూ అందుబాటులో లేని కారణంగా పోలీసు అధికారులు కేసు నమోదు చేయలేమని తెలిపినట్లు తెలిసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయనిదే మృతదేహం పేరకలపూడికి పంపేందుకు అనుమతి ఇవ్వమని వైద్యాధికారులు చెప్పడంతో మృతుడి భార్య జ్యోతి ఆందోళనకు గురైంది. రామారావు మృతదేహం గ్రామానికి తీసుకువచ్చేందుకు బుధవారం బంధువులు ఢిల్లీ వెళ్లారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం


అమృతలూరు : ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను బుధవారం గ్రామంలో దహనం చేశారు. స్థానిక శ్రీప్రసన్నాంజనేయస్వామి గుడి సెంటర్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. దళితులను కించపరిచే వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయా దళిత సంఘాలు హెచ్చరించారు. కార్యక్రమంలో కొండమూరి భాస్కర్, మద్దాల వీరస్వామి, అశోక్‌కుమార్, కర్రా బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

వేపచెట్టుపై పిడుగు: తప్పిన ప్రమాదం

ఊడిజర్ల(ఈపూరు): మండలంలోని ఊడిజర్ల గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షంలో మహాలక్ష్మమ్మ చెట్టుగా పిలువపడే వేపచెట్టుపై పిడుగు పడింది. చెట్టు కొమ్మలు విరిగి నేలపై పడ్డాయి. అర్ధ రాత్రి కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడం వల్ల ప్రమాదం తప్పిందని గ్రామస్థులు అంటున్నారు. చెట్టుకు అరుగు వేసి గ్రామస్థులు అక్కడ ఖాళీ సమయాల్లో సేదతీరుతూ ఉంటారు.


వినుకొండ రైల్వేస్టేషన్


తాళాలు పడ్డ మరుగుదొడ్లు


నిరుపయోగంగా రక్షిత మంచినీటి పథకం

అరకొర వసతులతో వినుకొండ రైల్వేస్టేషన్

వినుకొండ: వినుకొండ రైల్వేస్టేషన్‌లో సమస్యలు తిష్టవేశాయి. సరైన వసతుల్లేక ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. కొన్ని సౌకర్యాలు ఉన్నా వినియోగంలోకి తీసుకురావడం లేదు. తాగునీటి వసతి కల్పించలేకపోయారు. గతంలో రూ.60లక్షలతో గుండ్లకమ్మ నది వద్ద విద్యుత్ మోటారు ఏర్పాటు చేసి రైల్వే స్టేషన్ వరకు పైపులైన్‌నిర్మించారు. స్టేషన్‌లో ఓవర్ హెడ్‌ట్యాంకు కూడా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది గుండ్లకమ్మ అడుగంటడంతో నీటి సరఫరా కావటం లేదు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు రోజుకు ఒక ట్యాంకర్ చొప్పున సరఫరా చేస్తున్నారు. ఆ నీరు చాలడం లేదు. నీటి సమస్య వల్ల మరుగుదొడ్లు వినియోగంలో లేకుండా పోయాయి. తాళాలు వేసేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. టికెట్ కౌంటర్లు రెండు ఉన్నా, ఒక్కరే బుకింగ్ క్లర్క్ పనిచేస్తుండటంతో టికెట్లు ఇవ్వటంలో జాప్యం జరుగుతుంది. రైలు వచ్చే ముందుగానే టికెట్ కౌంటర్ తెరుస్తుండటంతో ప్లాట్‌ఫాంపై రైలు వచ్చాక కూడా టికెట్ కోసం క్యూలో వేచి ఉండాల్సి వస్తుంది. రిజర్వేషన్ చేయించుకునే వారికి సరైన సమాచారం ఇచ్చేవారే కరువయ్యారు. ఫ్లాట్‌పాంపై పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. ఇప్పటికైనా రైల్వేస్టేషన్‌లో వసతులను మెరుగుపరచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నీరుపడని బోర్లను
బాధ్యతగా మూసివేయాలి

ఆర్డీవో రవీంద్ర



వినుకొండరూరల్: రైతులు పొలాల్లో వేసిన బోర్లు నీరురాని పక్షంలో వెంటనే మూసివేయాలని ఆర్డీవో జి.రవీంద్ర కోరారు.స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పొలాల్లో వేసే బోరుబావులకు సంబంధించి వాల్టా చట్టం 2002 ప్రకారం కచ్చితంగా రెవెన్యూ కార్యాలయంలో లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకొని రిజిస్టర్ చేసుకోవాలన్నారు. బోరు తీయించుకునేటప్పుడు నీరు పడని పక్షంలో రైతులు బాధ్యతాయుతంగా మూయించివేయాలన్నారు. అదేవిధంగా భూగర్భశాస్త్రవేత్తల సూచనల ప్రకారం ఎక్కడైతే నీరు సమృద్ధిగా ఉంటుందో అక్కడ మాత్రమే బోర్లను వేయించుకోవాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి అనధికార బోర్లను మూసివేయించాలని ఆదేశాలు అందాయని, దీనిలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అనధికార బోర్లను గురించి మూసివేయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో చిన్నారి బోరుబావిలో పడిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని రైతులు స్వచ్ఛందంగా బోరు బావులను మూసివేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

బోరుబావులను వెంటనే మూయించండి

- జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యుల వినతి


సహాయక చర్యల్లో పాల్గొన్న వారిని అభినందిస్తున్న సొసైటీ సభ్యులు

వినుకొండ రూరల్: నియోజకవర్గంలో తెరిచి ఉంచిన బోరుబావులను వెంటనే మూసివేయించాలని జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యులు అధికారులను కోరారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో పడిన చిన్నారిని జిల్లా అధికార యంత్రాంగం 11గంటల పాటు నిరంతరం శ్రమించి బాలుడిని రక్షించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ నీరుపడని బోరుబావులను వెంటనే మూసివేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికార యంత్రాంగానికి సహాయపడ్డ సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మందా వెంకట్రావు, ఎ.వీరవసంతరావు, ఎస్ . దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

వేదాల్లో సాయిరామ్‌శాస్త్రి అత్యుత్తమ ప్రతిభ


తల్లిదండ్రులతో పాపరాజు సాయిరామ్‌శాస్త్రి

వినుకొండ రూరల్: వినుకొండ ప్రాంతానికి చెందిన పాపరాజు సాయిరామ్ శాస్త్రి చిన్న వయసులోనే వేదంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి గోల్డ్‌మెడల్ సాధించినట్టు రాష్ట్ర బ్రాహ్మణసంఘం కార్యవర్గ సభ్యుడు గాలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటీవల కృష్ణాష్టమి సందర్భంగా రాజమండ్రిలోని వేదశాస్త్రపరిషత్ వారు వేదంలో క్రమాం తం, ఘనాలు చదివిన పలు రాష్ట్రాలకు చెందిన 70 మంది వేదపండితులను పరీక్షించగా పాపరాజు సాయిరామ్‌శాస్త్రి అక్షరదోషాలు లేకుండా ప్రతిభ కనపరిచి గోల్డ్‌మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకోవడం వినుకొండ ప్రాంతానికే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులు సాయిరామ్‌శాస్త్రిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు రఘు, పి.వి.సురేష్‌బాబు, యడవల్లి శ్రీనివాసశర్మ, అందుగులపాటి శివ, శ్రీకృష్ణయ్య, జీవీ రమణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభ

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి గ్రామంలో బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ పుల్లారావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో రైతులు సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలని కోరారు. ఈ నెలాఖరు వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడెపూడి అంజలీప్రసాద్, ఆర్‌ఐ శంకరరావు, సర్వేయర్ చండీరాణి, వీఆర్వో నబి, బోడెపూడి శేషయ్య పాల్గొన్నారు.

రైతులు పత్తిలో తేమను నివారించుకోవాలి : ఏవో

వినుకొండరూరల్: రైతులు పత్తి పంటలో తేమను నివారించుకోవాలని ఏవో జి.వరలక్ష్మి తెలిపారు. మండలంలోని ఉప్పరపాలెం, చాట్రగడ్డపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం పత్తి పంట బెట్టకురావడం వల్ల రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, పచ్చదోమ, తామర పురుగుల ఉధృతి ఎక్కువై పంట నాశనం అవుతుందని అన్నారు. దీని నివారణకు ఎకరాకు 10 జిగురు పూసిన పసుపురంగు అట్టలు పెట్టాలని, వాటి ఉధృతిని బట్టి ఎకరాకి ఎస్పేట్ 300గ్రాములు లేదా మోనోక్రోటోపాస్ 300ఎం.ఎల్. ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. రైతుల పత్తి పొలాలు పైనుంచి ఎండుకుంటూ రావ డం గమనించడం జరిగిందని దీని కొరకు ఫోరోజోన్ 60 నుంచి 80 గ్రాములు, సేమ్ 40 నుంచి 50 గ్రాములు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రామస్వామి, కృష్ణవేణి, పీపీపీ భార్గవి, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ


పుస్తకాలు అందజేస్తున్న అడవిపేరంటాలమ్మ సేవాసమితి సభ్యులు

బొందిలిపాలెం(శావల్యాపురం): మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం అడవిపేరంటాలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం తరపున, గ్రామస్థుల తరపున అన్నిసహాయకసహకారాలు అందుతున్నాయని, మంచి లక్ష్యాలను ఏర్పచుకొని జీవితంలో అభివృద్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతా రంగారావు, వెంకట్రావు, ముంద్రు రామారావు, పసుమర్తి శ్రీనివాసరావు, దూళ్లిపాళ్ల వేణు, పాపసాని ప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ సీఐకు ఉత్తమ సేవా పురస్కారం

వినుకొండ : పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని వినుకొండ పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా గుంటూరు పెరెడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఆయన మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి పురస్కారాన్ని అందుకున్నారు.


మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి పురస్కారం అందుకుంటున్న పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు

చిన్నారి చందూని పరామర్శించిన నన్నపనేని

గుంటూరు, ఆంధ్రజ్యోతి: బోరుబావిలో పడి ప్రాణాలతో బయటపడిన చందూని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పరామర్శించారు. బుధవారం మధ్యాహ్నం జీజీహెచ్‌కు వచ్చిన ఆమె బాలుడి కుటుంబ సభ్యులతో సంభాషించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. పూర్తిగా కోలుకొన్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలన్నారు.


చంద్రశేఖర్‌ని పరామర్శిస్తోన్న మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని

చంద్రశేఖర్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

గుంటూరు (మెడికల్): వినుకొండ సమీపంలోని ఉమ్మడివరంలో ప్రమాదవశాత్తు బోరుబావిలో పడి సురక్షితంగా బయకు వచ్చిన రెండేళ్ల చిన్నారి చంద్రశేఖర్‌కు బుధవారం గుంటూరు నగర ఫిజియోథెరపీ వైద్యులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. బుధవారం తెల్లవారుఝామున చిన్నారిని బోరు బావి నుంచి బయటకు తీయగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాస్పత్రి శిశు వైద్య విభాగానికి తరలించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు ద్వారా ఫిజియోథెరపీ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున ఆ సంస్థ అధ్యక్షుడు నాగసతీష్, కార్యదర్శి సుభాని, ఉపాధ్యక్షుడు హరికృష్ణ తదితరులు రూ.10 వేల చెక్కును బాలుడి తండ్రి మల్లికార్జున్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాగసతీష్, హరికృష్ణ, తదితరులు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పది గంటలకుపైగా కష్టపడి సహాయక చర్యలు చేపట్టి చిన్నారిని రక్షించడం అభినందనీయమన్నారు. ప్రమాదకరంగా మారుతున్న ఖాళీ బోరుబావులను మూసివేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బాలుడికి మెరుగైన వైద్యం అందిస్తున్న జీజీహెచ్ వైద్య నిపుణకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కన్వీనర్ రోషన్, సభ్యులు సీహెచ్ ఏడుకొండలు, దయాకర్, విశాలి, ఈశ్వరి, నాగరాజు, శిశు వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎంఎస్ రాజు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పీ యశోధర తదితరులు పాల్గొన్నారు.


చంద్రశేఖర్ కుటుంబానికి డాక్టర్ రాజునాయుడు ద్వారా చెక్ అందజేస్తున్న ఫిజియోథెరపిస్టులు నాగసతీష్, హరికృష్ణ

మక్కా యాత్రికులకు ఎమ్మెల్యే జీవీ ఆర్థికసాయం

వినుకొండరూరల్: మక్కా వెళ్లే యాత్రలకు శివశక్తి ఫౌండేషన్ తరపున ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆర్థికసాయాన్ని అందజేశారు. మండలంలోని విఠంరాజుపల్లి సమీపంలో గల అతిథిగృహంలో మహమ్మద్ ప్రవక్త పుట్టిన స్థలమైన మక్కా, మదీనా యాత్రకు వెళ్లే 10మంది యాత్రీకులకు ఒక్కొక్కరికి రూ.25వేలు చొప్పున రూ.2.50 క్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రీకులు సంతోషంగా యాత్రను పూర్తి చేసుకొని స్వగ్రామానికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షమీమ్‌ఖాన్, సౌదాగర్ జానీబాషా, కరిముల్లా, పఠాన్‌పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు

కాలిన గాయాలతో వివాహిత మృతి

దాచేపల్లి: కాలినగాయాలతో చికిత్స పొందుతు వివా హిత మృతి చెందిన సంఘటన బుధవారం తంగెడ గ్రా మంలో జరిగింది. పోతుల అరుణకుమారి(32) ఇంటి వద్ద చెత్త తగలబెడుతుండగా, చీరెకు నిప్పంటుకుని గాయాలపాలైంది. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందినట్టు భర్త ఆంజనేయులు తెలిపాడు.

వైభవంగా రామలయం ప్రతిష్ఠ మహోత్సవం

నూజెండ్ల: మండలంలోని రెడ్డికొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామలయ ప్రతిష్ఠమహోత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హోమాలు, కల్యాణోత్సవం తదితర కార్యక్రమాలు వేదపండితుల ఆధ్వర్యంలో జరిగాయి. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు, వైసీపీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, కొమిరిశెట్టి రామారావు, మూలె వెంకటేశ్వరరెడ్డి, చీరపురెడ్డి కోటిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పారా వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


దేవాలయం వద్ద పూజా కార్యక్రమాల్లో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బహ్మనాయుడు

ఉపాధ్యాయులకు సన్మానం

నూజెండ్ల : మండలంలోని ప్రకాశ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కేవీ దేవరాయలు, నాగేశ్వరరావులు పాఠశాలకు టీవీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూపాటి రాజారావు, హెచ్ఎం కె.విజేయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అరుణా	నక్షత్రం
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	లై

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ ఛైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

రైతు సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు

తహసీల్దార్ నాగేశ్వరరావు

ఈపూరు: రైతుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.నాగేశ్వరరావు అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముప్పాళ్ల పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసమస్యలను సత్వరమే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామసభలో రెండు భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు, 24 ఆధార్‌మార్పిడి దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజారావు, సర్వేయర్ అబ్బూరి శ్రీనివాసరావు, వీఆర్వో ఖాశీం, రైతులు పాల్గొన్నారు.

నూజెండ్లలో..

నూజెండ్ల: మండలంలోని మృత్యుంజయపురం, తంగిరాల గ్రామాల్లో బుధవారం రెవెన్యూ అధికారులు రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను వివరించి దరఖాస్తులను డిప్యూటీ తహసీల్దార్ పి.నాసరయ్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో భుజంగరావు తదితరులున్నారు.

గోకనకొండలో..

వినుకొండరూరల్: మండలంలోని రైతులు పొలాలకు సంబంధించిన రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి తెలిపారు. మండలంలోని గోకనకొండ గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ నరసింహారావు, ఆర్ఐ సీహెచ్.మురళీధరరావు, సర్వేయర్ రవికుమార్, సీఎస్‌డీటీ జాన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.





ఈపూరు: ముప్పాళ్ల గ్రామసభలో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు, నూజండ్ల: మృత్యుంజయపురంలో రెవెన్యూ గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ నాసరయ్య